20-02Pg1exHMNWJQE.qxd:20-02Pg1exHMNWJQE.qxd 1/1/02 5:36 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 19 పేజీలు: 14 వెల: 6.50

అధ్యక్ష ఎన్నికల సర్వేలో జెలెన్‌స్కీకి 57% రేటింగ్ 5లో

'సంగమం' నీరు తాగేందుకు సరైనదే: యుపి సిఎం

# ప్రకృతి సేద్యంతో మరింత వృద్ధి

● అమెరికా సంస్థల సహకారం తీసుకుంటున్నాం ● రైతు సాధికార సంస్థతో త్వరలో ఒప్పందం ● 28-29 నాటికి 50 లక్షల ఎకరాల్లో అమలు ● రైతుల సహకారంతో సేద్యంలో కొత్త పుంతలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఫిబ్రవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వ్యవసాయరంగం కీలక ఆర్థిక వనరని రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ రంగంలో విస్తారమైన ఉత్పత్తులు, గణనీయ లాభాలను తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలితాలను సాధించుకోవాలనుకుంటున్నామన్నారు. తమ లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడుల సహకారాన్ని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29 నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి.. తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకుంది. ఈ గమ్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం వివిధ దిశల్లో ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది. మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఎపితో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు.

ఈక్రమంలో చంద్రబాబుతో దావోస్‌లో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఎపికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సిఇఒ కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశం అయ్యారు. దావోస్ సమావేశానికి కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్‌టుఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడనున్నాయి.

పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ >>2



# ఢిల్లీ సిఎం రేఖా గుప్తా

బిజెపి ఎల్పి సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక

డిప్యూటీ సిఎంగా పర్వేష్ సింగ్ వర్మ, అసెంబ్లీ స్పీకర్‌గా విజేంద్ర గుప్తా, మంత్రులుగా ఆరుగురు ఎంపిక

నేడు రామ్‌లీలా మైదాన్‌లో ప్రమాణం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** దేశరాజధాని కేంద్రపాలితప్రాంతర ఢిల్లీ ముఖ్యమంత్రిగా బిజెపి మహిళానేతనే ఎంపికచేసింది. విద్యార్థిదశనుంచే బిజెపి రాజకీయాల్లో కొనసాగిన రేఖాగుప్తాను ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిజెపి శాసనసభా పక్ష సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దాదాపు రెండున్నరదశాబ్దాల తర్వాత ఢిల్లీ మళ్లీ బిజెపి పాలనలోకి వచ్చింది బిజెపి పరంగా రెండోమహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా కాగా ఢిల్లీని పాలించిన మహిళా ముఖ్యమంత్రుల్లో నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా నిలిచారు. 15ఏళ్లపాటు కాంగ్రెస్ నాయకురాలు షీలాదీక్షిత్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆ తర్వాత సుష్మస్వరాజ్ బిజెపినుంచి సిఎంగా పాలనచేస్తే ఆతర్వాత అదికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీపార్టీ చివరి రోజుల్లో ముఖ్యమంత్రిగా అతిశిమర్లేనా కొనసాగారు. ఇపుడు నాలుగోమహిళా సిఎంగా రేఖాగుప్తా ఎన్నికయ్యారు. షాలిమార్‌బాగ్‌నుంచి ఎన్నికల్లో గెలిచి మొదటిసారిగా ఎమ్మెల్యే అయ్యారు. రేఖాగుప్తా ఢిల్లీ బిజెపి ప్రధాన కార్యదర్శిగా, బిజెపి మహిళామోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగాకూడా ఉన్నారు. >>2

## డబ్బున్న దేశానికి 21 మిలియన్ డాలర్లు ఎందుకివ్వాలి?

భారత్‌పై ట్రంప్ వ్యాఖ్య

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో వృధా వ్యయం కట్టడికోసం రూపొందించిన డోజ్ విభాగం నిర్ణయాలు వివాదాస్పదం అవుతున్నాయి. భారత్‌లోజరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్ల ఫండ్‌ను ఇటీవల ఈ విభాగం రద్దు చేసింది. ఈ నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమర్థించారు. అమెరికా పన్నుచెల్లింపుదారుల సొమ్ము ఎందుకు ఇవ్వాలంటూ ప్రశ్నించారు. ఫ్లోరిడాలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ భారత్‌కు మేం ఎందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలి వారి వద్ద చాలాడబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలుచేస్తున్న దేశాల్లో అది ఒకటి. ఆవిషయంలో అమెరికా ఎప్పుడూ భారత్‌ను చేరుకోలేదు. నాకు ఆదేశంపట్ల చాలా గౌరవం ఉంది కానీ వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా మనదేశంలో ఓటర్ల పరిస్థితి ఎలాఉంది అని ట్రంప్ ఎదురు ప్రశ్నలు వేసారు. ఇతరదేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విదిస్తూ ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ నేతృత్వంలోని డోజ్ ఈనెల 16న జాబితా ప్రకటించింది. అందులో భారత్‌కు ఉద్దేశించిన నిధులను కూడారద్దుచేసినట్లుప్రకటించింది. బంగ్లాదేశ్,నేపాల్‌లకు కేటాయించిన ఫండ్స్ కూడా రద్దుచేసింది.

# ఆధ్యాత్మిక పర్యాటకంలో ఎపి టాప్



బుధవారం తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ ఆలయాల కన్వెన్షన్, ఎక్స్‌పో 2025 ముగింపుసదస్సులో మంత్రి లోకేష్

రాష్ట్రంలో 27,105 ఆలయాలున్నాయి..

సంస్కృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత

ఐటి సిఎక్స్ ముగింపు సదస్సులో మంత్రి లోకేష్

**తిరుమల, ఫిబ్రవరి 19ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశంలో హిందూ సంస్కృతిలో ఆలయాలు, పండుగలు,పూజలు కీలకమైన భాగమని, ఇది మనజీవన విధానమని రాష్ట్రమంత్రి నారాలోకేశ్ తెలిపారు. దీన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎంత సాంకేతికత, కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడేనని భక్తి తత్వం తెలియజేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా వారి ప్రయోగం విజయవంతం కావాలని చెంగాలమ్మ ఆలయంలోనో, తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందురోజు పూజలు చేస్తారని ఆయన గుర్తుచేశారు. నమ్మకం మాత్రమేగాక ఇదొక విజయమన్నారు. అందుకే ప్రజల్లో భక్తిభావాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషి చేయాలని సూచించారు. తిరుపతిలో జరుగుతున్న అంతర్జాతీయ ఆలయాల కన్వెన్షన్, ఎక్స్ పో(ఐటిసిఎక్స్)2025 ముగింపుసదస్సు బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా రాష్ట్రమంత్రి నారాలోకేశ్ హాజరై ఆధ్యాత్మికత, భక్తిభావం, ఆలయాల ప్రాశస్త్యం గురించి చక్కగా వివరించారు. వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుకుంటూ, ఆలయాల పాలనావ్యవస్థను ఆధునీకరించడంలో రాష్ట్రప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సానుకూల నాయకత్వం, పరివర్తనాత్మక మార్పును తీసుకురాగలదనడానికి ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు నిదర్శనమన్నారు.

వేంకటేశ్వర నిత్యఅన్నదాన పథకాన్ని తిరుమలలో 1985లో ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. ఈ పథకాన్ని రామారావు కోటి కార్పస్ ఫండ్‌తో ప్రతిరోజూ 2వేలమంది యాత్రికులకు అన్నదానంతో ప్రారంభించారన్నారు. 2001లో చంద్రబాబు ప్రాణదానం ట్రస్ట్ ఏర్పాటుచేసి, ఔట్‌ఫేషెంట్, ఇన్‌ఫేషెంట్ చికిత్సలు, శస్త్రచికిత్సలు, మందులు, భోజనం వంటి సదుపాయాలను ఈ ట్రస్ట్ అందిస్తోందన్నారు. ప్రస్తుతం 440 కోట్లతో ఈ ట్రస్ట్ విస్తృతమైన సేవలందిస్తోందన్నారు.

**ఆధ్యాత్మిక పర్యాటకరంగంలో అగ్రగామి:**

గ్లోబల్ ఆలయాల నిర్వహణ వ్యవస్థ,విధాన రూపకర్తలు, నిఫుణులను ఒకేచోట చేర్చడంలో ఈ కార్యక్రమం మైలురాయిగా నిలుస్తుందని మంత్రి లోకేశ్ తెలిపారు. మొన్న ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద జరిగిన పవిత్ర మహాకుంభమేళాకు హాజరైనందుకు నేను ఎంతో ఆనందించానన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మికంగానేగాక ఆధునిక సాంకేతికతను సమర్ధవంతంగా అందిపుచ్చుకోవడంలో ముందున్నాయనడానికి ఐటిసిఎక్స్ >>2

## మిర్చి రైతులను ఆదుకోండి


కేంద్రమంత్రి చౌహాన్‌కు సిఎం చంద్రబాబు లేఖ

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మిర్చి రైతులను ఆదుకునేలా చర్యలుమిర్చి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని సిఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు. సాగు వ్యయానికి, విక్రయధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు కోరారు రాష్ట్రంలోని మిర్చి రైతులకు సాధ్యమైనంత మేర సహకరించాలని, ప్రస్తుతం ఉన్న కేంద్రం మద్దతు ధరను కూడా పెద్ద ఎత్తున పెంచాలని కేంద్రాన్ని కోరారు.. ఈ విషయంలో కేంద్రానికి ఇప్పటి వరకూ నాలుగు లేఖలు రాయడం జరిగిందన్నారు. అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600/ లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు.

కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీ >>2

## గగన్‌యాన్ జి1 కోసం సి32 దశ మోటార్ ఇంజిన్ సిద్ధం

2లో




బుధవారం సివిల్ సప్లై జిల్లా అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

# ఇక మెరుగైన పౌరసరఫరాలు

ఇప్పటిదాకా 32 లక్షల మె.ట. ధాన్యం కొనుగోలు

రూ. 7,522 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం: మంత్రి నాదెండ్ల

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు అందిస్తున్న సేవల్లో లోపాలను గుర్తిస్తూ మరింత మెరుగైన సేవలందించేందుకు డీఎస్వోలు, డీఎంలు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయవాడ కానూరులోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి అధ్యక్షతన బుధవారం ఉదయం సివిల్ సప్లై జిల్లా అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అధికారులందరూ కలిసి టీం స్పిరిట్‌తో పని చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజలకు జవాబుదారీతనం పెంచే విధంగా పనిచేయాలని, ఇక్కడ సివిల్ సప్లై కార్పొరేషన్ సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ రెండు >>2

# రాష్ట్రంలో బతకలేని రైతు

కర్షకుల కష్టాలను పట్టించుకోని సిఎం చంద్రబాబు

అక్రమ కేసులకు మూల్యం తప్పదు..

గుంటూరు మిర్చియార్డులో రైతుల కష్టాలను పరిశీలించిన మాజీ సిఎం జగన్

'కోడ్' ఉల్లంఘించారని జగన్ సహా పలువురిపై కేసులు నమోదు



బుధవారం గుంటూరు మిర్చియార్డులో రైతులతో మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్

**గుంటూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ప్రతినిధి, :** వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి గుంటూరులోని మిర్చి యార్డులో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్న రైతులతో మాట్లాడేందుకు అదే విధంగా వారి సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం గుంటూరు మిర్చి యార్డుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వైసిపి శ్రేణులు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్ వారికి అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. జగన్ మిర్చి యార్డ్ లోకి వెళ్లి అక్కడి రైతులకు కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నాడు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు పండించిన మిర్చి పంటకు కనీసం రూ.10 నుంచి రూ.11 వేల గిట్టుబాటు ధర కూడా రావడం లేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.21 నుంచి రూ.27వేల వరకు గిట్టుబాటు ధర కల్పించామని గుర్తుచేశారు. గిట్టుబాటు ధర లభించక మిర్చి రైతులు విలవిల్లాడిపోతున్నారని కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అన్ని విధాల విఫలమైందని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లభించక అయిన కాడికి అమ్ముకొని నష్టాల పాలవుతున్నారని కనీసం ఈ జిల్లాలో యార్డుకు కూతవేటి దూరంలోని ఉన్నా సిఎం చంద్రబాబు నాయుడుకు మిర్చి ధరల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అధికారం చేపట్టి ఎనిమిది నెలలైనా రైతులకు భరోసా ఇవ్వలేకాపోయింది అని అన్నారు. తన ప్రభుత్వం భయంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులను అన్ని విధాల ఆదుకోవడంతో పాటు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, దిగుబడి >>2

## ఆరోగ్య మంత్రి ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ.ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ జీజీహెచ్‌లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఓపీ కౌంటర్లు పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. ఔషధాలు అందుబాటులో ఉన్నాయా ? లేవా ? అని ఆరా తీశారు. స్ట్రెచర్లు, వీల్ ఛైర్లపై రోగులను తీసుకెళ్లే సిబ్బంది కొరత ఉందని, త్వరలోనే నియామకాలు చేపడతామన్నారు. సమాచారం ఇవ్వకుండా సెలవుపై వెళ్లిన ఆసుపత్రి సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. పేదలకు వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు చర్యలు చేపడుతున్నామంటున్న మంత్రి సత్యకుమార్ రోగులతో ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నాను.ఆస్పత్రిలో శుభ్రత చాలా బాగుంది. సిబ్బంది ఓపికగా పని చేస్తున్నారు. మంచి ఆహారం అందిస్తున్నారు.

కొంత సిబ్బంది కొరతఉంది. దానికోసం నియామకాలు చేపడుతున్నాం. వాస్తవానికి గతం కంటే పరిస్థితులు మెరుగయ్యాయి. మరిన్ని సదుపాయాల కోసం కృషిచేస్తాం. డాక్టర్లు అందరూ పేషెంట్లతో ఎలా వ్యవహరిస్తున్నారని వాళ్లను అడిగి తెలుసుకు న్నాను. సిబ్బంది తమను చాలాబాగా చూసు కుంటున్నారని తెలిపారు. ఒపి సేవలు త్వరితగతిన జరుగుతున్నాయ >>2

# ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రేపు జరగనున్న ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. ఢిల్లీలో చంద్రబాబు పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. హోం మంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో భేటీ అయ్యే అవకాశం ఉంది.

**రాష్ట్ర పరిస్థితులపై ఢిల్లీ పెద్దలతో చర్చలు**

రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులు, ఇతర సాయం పై అమిత్ షాతో సిఎం చంద్రబాబు భేటీ కానున్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ తో భేటీలో పోలవరం ప్రాజెక్టుకు నిధుల విడుదల గురించి చర్చించనున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సాయం పై చర్చించే అవకాశం ఉంది. కేంద్ర >>2

# రాష్ట్రాలకు 1,554.99 కోట్ల విపత్తు సాయం

● ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు ● తెలంగాణకు రూ. 231.75 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** గత ఏడాది సంభవించిన తుఫాను, వరదలతో నష్టపోయిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పరిహారాన్ని ప్రకటించింది. ఈ వరద సాయం కింద వివిధ రాష్ట్రాలకు నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్రం అదనంగా కేటాయించిన మొత్తం రూ.1554.99 కోట్ల రూపాయలను విడుదల చేయనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ బుధవారం నాడు 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ కేంద్రం ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై నిర్ణయం తీసుకుంది. ఎపి, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు, రూ. తెలంగాణకు రూ.231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్‌కు రూ.170.99 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకుంది. విపత్తులు సంభవించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు విపత్తు నష్టం అంచనాకు మంత్రులు, అధికారుల బృందాలను పంపి రిపోర్ట్ తెప్పించింది. ఆ వివరాలు పరిశీలించిన కమిటీ ఆయా రాష్ట్రాల్లో సంభవించిన నష్టానికిగానూ అదనపు వరద సాయంపై >>2

20-02pg2exHMNWJQE.qxd:20-02pg2exHMNWJQE.qxd 1/1/02 5:37 AM Page 1





బుధవారం పూణెలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

# ఢిల్లీ సిఎం రేఖా గుప్తా

>> 50 ఏళ్ల రేఖా 1974 హర్యానాలోని జింద్ జిల్లాలోని నందగఢ్ గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి భారతీయ స్టేట్‌బ్యాంకులో అధికారి. రేఖ కుటుంబం 1976లోనే ఢిల్లీకి మకాం మార్చింది. అప్పటికి ఆమె వయసు రెండేళ్లుమాత్రమే. రేఖ గుప్తా ప్రాథమిక విద్యనుంచి ఉన్నత విద్య మొత్తం ఢిల్లీలోనే పూర్తిచేసారు. బాల్యంలోనే రాష్ట్రీయ స్వయంసేవక్‌సంగ్ విద్యార్థి విభాగం అఖిలభారతీయ విద్యార్థిపరిషత్‌లో చేరారు. ఆ తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదువుతున్నపుడు ఆమె దౌలత్‌రామ్ కళాశాలలో కార్యదర్శిగా ఎన్నికల్లో విజయం సాధించారు. 1995-96లో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీచేసి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రేఖ న్యాయశాస్త్రంలో ఎల్‌ఎల్‌బి పూర్తిచేసారు.

చదువు అనంతరం రేఖగుప్తా 2003-04లో బిజెపి యువమోర్చా ఢిల్లీ యూనిట్‌లోచేరి కార్యదర్శి పదవినికూడా చేపాట్టారు. 2007లో ఉత్తర పీతంపుర డివిజన్‌నుంచి కౌన్సిలర్ అయ్యారు. 2007-09లో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మహిళా సంక్షేమం, శిశుఅభివృద్ధి కమిటీకి రెండేళ్లు ఛైర్‌పర్సన్‌గా కొనసాగారు. 2009లో ఢిల్లీ బిజెపి మహిళామెర్చా ప్రధానకార్యదర్శి. 2010లో బిజెపి ఆమెకు జాతీయ కార్యవర్గసభ్యురాలి హోదాను కల్పించింది. రేఖా గుప్తా ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని రెండుసార్లు ఓటమి చవిచూసారు. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్‌బాగ్ స్థానం నుంచి పోటీచేసారు. ఆప్‌కు చెందిన వందన కుమారిచేతిలో సుమారు 11వేల ఓట్లతేడాతో ఓటమిచవిచూసిన రేఖా రెండోసారి కూడా 3400 ఓట్లతేడాతో ఓటమి పాలయ్యారు. అయితే 2025 అసెంబ్లీ ఎన్నికల్లో అదే వందన కుమారిని 29వేల పైచిలుకు ఓట్లతేడాతో ఓడించి మొదటిసారిగా ఎమ్మెల్యే అయ్యారు. రేఖాగుప్తా ఎంపికను చివరి నిమిషంవరకూ గోప్యంగానే ఉంచింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా రాష్ట్రాల్లో అనుసరించిన వ్యూహాన్నే ఢిల్లీకి కూడా బిజెపి వర్తింపచేసింది. అలాగే బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళా సిఎం ఎవ్వరూ లేకపోవడంతో ఢిల్లీకి మహిళా సిఎంను నిలబెట్టాలన్న వ్యూహంతోనే రేఖాగుప్తాను ఎంపికచేసారు. దీనికితోడు పార్టీ రాజకీయాల్లో విద్యార్థి దశనుంచి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న గుప్తాను అనూహ్యంగా విజయం వరించింది. మొదటిసారి ఎమ్మెల్యే కావడం ఆపై వెనువెంటనే సీఎం పదవి ఆమెను వరించడంతో పార్టీశ్రేణులు కూడా ఆమెను అభినందిస్తున్నాయి.

**డిప్యూటి సిఎంగా పర్వేశ్‌సింగ్ వర్మ**

కాగా సిఎంగా మహిళా అభ్యర్థిని ఎంపికచేసిన బిజెపి డిప్యూటి సిఎంగా కేజ్రివాల్‌పై గెలిచిన పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మను ఎంపికచేసారు. అలాగే స్పీకర్‌గా విజయేంద్రగుప్తాను ఎంపికచేసినట్లు బిజెపి హైకమాండ్ వెల్లడించింది. పరిశీలకులుగా మాజీ కేంద్ర మంత్రి రవిశంకర్‌ప్రసాద్, పార్టీ జాతీయ కార్యదర్శిల సమక్షంలోనే జరిగిన శాసనసభా పక్ష సమావేశంలో ఏకగ్రీవంగా రేఖాగుప్తాను ఎన్నుకున్నారు. ఇక గవర్నర్ వికె సక్సేనాను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరతారు. సిఎంతోపాటు సుమారు ఆరుగురు కేబినెట్‌మంత్రులుగా ప్రమాణంచేస్తారని తేలింది. మధ్యాహ్నం 12.30 గంటలకు రామ్‌లీలామైదాన్‌లో ప్రముఖులు సమక్షంలో ప్రమాణస్వీకార వేడుకలు జరుగుతాయి.

**ప్రధానిమోడీ, అమిత్‌షాల హాజరు**

కాగా ప్రమాణస్వీకార సభకు ప్రధానిమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు ఇతర కేంద్ర మంత్రులతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీ సీనియర్ నాయకులతోపాటు పారిశ్రామికవేత్తలు, బాలివుడ్ నటులు, ఇన్వెస్టర్లు అందరూ హాజరవుతున్నారు. సుమారు 50వేలమందికిపైగా ఈ రామ్‌లీలామైదాన్ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా. ఇందుకు సంబంధించి ఢిల్లీయంత్రాంగం ఇప్పటికే భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లుచేసింది.

## కృష్ణపట్నం భూముల బదలీకి ఉత్తర్వులు

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** చైన్నై బెంగుళూరు పారిశ్రామిక నడవా పరిధిలోని కృష్ణపట్నం నోడ్‌కు సంబంధించిన 2500.4 ఎకరాలను ఏపీఐఐసీ నుంచి ప్రత్యే వాహక నౌక కు ఔట్‌రైట్ సేల్స్ విధానంలో బదిలీ చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ భూములకు సంబంధించి ఇండియన్ స్టాంప్ చట్టం సెక్షన్ 9 ప్రకారం వర్తించే మినహాయింపులను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ శాఖను ఆదేశించింది. గతంలో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 2139.15 ఎకరాలను బదిలీ చేసేందుకు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఆ భూముల బదిలీకి నిర్దేశించిన రూ.34 కోట్లు స్టాంపుడ్యూటీ కింద మినహాయింపులిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది.

## ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు

>> వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మిర్చి రైతుల సమస్యలపై సిఎం మాట్లాడనున్నారు. మిర్చి ధర పతనంతో కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే చంద్రబాబు లేఖలు రాశారు. ఈ రాత్రికి సిఎం తిరిగి అమరావతి చేరుకోనున్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన కారణంగా గురువారం జరగాల్సిన కేబినేట్ భేటీ వాయిదా పడింది.

# ప్రకృతి సేద్యంతో మరింత వృద్ధి

>> క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని.. ఆరోగ్యంపై శ్రద్ధపెరుగు తోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని అన్నారు. ఆ దిశగా తాము రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రకృతి సేద్యం తన కల అని సిఎం చెప్పారు. రైతుల్లో చైతన్యం తెచ్చి అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం అని అన్నారు. దీనికి సహకరించాల్సిందిగా ఆ సంస్థల ప్రతినిధులను కోరారు. మేము వ్యవసాయంలో జాతీయ స్థాయిలో అన్ని సాగుపద్ధతుల్లోను, ఉత్పత్తిరంగంలో ముందంజన ఉండాలనుకుంటున్నాం, ఇందుకు మీ సహకారం ఇవ్వాలని పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్‌ను సిఎం చంద్రబాబునాయుడు కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్ననాయుడు పాల్గొన్నారు.

## ఆరోగ్య మంత్రి ఆకస్మిక తనిఖీలు

>> న్నారు. మందులు తీసుకునే దగ్గర కాస్త క్యూ ఉంది. దాని నివారణకు మరో రెండు కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎటువంటి సంక్లిష్ట వ్యాధుల నియంత్రణ, నివారణకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

గుల్లియన్ బారీ సిండ్రోమ్ (జిబిఎస్) విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, అన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల (జిజిహెచ్)లో తగిన వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి సత్య కుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు. జిబిఎస్ కేసుల వివరాలను పూర్తి స్థాయిలో విశ్లేషించి, ఈ వ్యాధి సోకడానికి, విస్తరించడానికి గల కారణాలను గుర్తించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న ఈ వ్యాధి లక్ష మందిలో ఒకరిద్దరికి మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో గత ఏడాది పది ప్రభుత్వ ఆసుపత్రుల్లో 301 కేసులు నమోదుకాగా, వీటిలో అధిక మొత్తంలో 115 కేసులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదవ్వడానికి కారణం ఆ ఆసుపత్రిలో న్యూరాలజీకి సంబందించిన అన్ని రకాల వైద్య సేవలు, ఔషదాలు అందుబాటులో ఉండటమేనన్నారు. అదే విధంగా ఈ ఏడాది జనవరిలో 43 కేసులు నమోదు కాగా వారిలో 17 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో జిబిఎస్ వ్యాధి బారిన పడిన వారికి తగిన వైద్య సేవలు అందజేసేందుకు అవసరమైన ఇమ్యూనోగ్లోబులిన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని, ఏఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఒక పేషంట్ కి రోజుకి ఐదు ఇంజక్షన్లు ఐదు రోజుల పాటు ఇవ్వాల్సి ఉంటుందని, బహిరంగ మార్కెట్ లో ఈ ఇంజక్షను ఖరీదు దాదాపు రూ.20 వేల వరకూ ఉందని, అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో దీన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఎన్.టి.ఆర్.వైద్య సేవ పథకం క్రింద కూడా ఈ వ్యాధి కవర్ చేయబడుతున్నదన్నారు.

## ఇద్దరిపై పోక్సో కేసు నమోదు

**వెంకటగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తం** తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణానికి చెందిన 10వ తరగతి విద్యార్థినికి గర్భవతిని చేసిన ఇద్దరిపై వెంకటగిరి పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. 10వ తరగతి చదువుతున్న తన కూతురును ఇద్దరు వ్యక్తులు గర్భవతిని చేశారంటూ బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. గత కొన్నిరోజులుగా బాలిక శరీరంలో మార్పులు గమనించి బిడ్డకు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించగా గర్భవతిగా నిర్ధారణ చేశారు. మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో షేక్ రబ్బానీ (38), చినబాబు అలియాస్ బాలు (33)లను ప్రాథమికంగా నిందితులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎవి రమణ తెలిపారు.

# మిర్చి రైతులను ఆదుకోండి

>> యంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహించే విధంగా డ్రిప్ / స్ప్రింక్లర్లను ఏఒక్కరికీ పంపిణీచేయలేదన్నారు. దాదాపు రూ.1600 కోట్లు మేర ధాన్యం కొనుగోలు బకాయిలను పెట్టిపోతే, తాము అధికారంలోకి వచ్చిన వెంటే రైతులకు ఆ సొమ్మును చెల్లించడం జరిగిందన్నారు. గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి ధరలపై వివరాలను సిఎం సమర్పించారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని కలిసి రైతులకు సాయంపై వెంటనే జోక్యం చేసుకోవాలని కోరనుంది. ఈ క్రమంలోనే ఆయనకు సీఎం చంద్రబాబు లేఖలను రాసారు.. ఈ నేపథ్యంలో మిరప ధరలపై సీఎం చంద్రబాబు అధికారులు ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. గతేడాది డిసెంబరు 26 ఈ ఏడాది ఫిబ్రవరి 5,11 తేదీల్లో కేంద్రానికిలేఖలురాశారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు ఎంపీలు కూడా కేంద్రపెద్దలను కలసి సమస్యను వివరించారు. గురువారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసి రైతుల సమస్యలపై వివరించనున్నట్లు సమావేశంలో సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.

## 1,554.99 కోట్ల విపత్తు సాయం

>> ప్రకటన చేసింది.

కాగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వరదలు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు గతంలోనే ఎస్‌డిఆర్‌ఎఫ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 27 రాష్ట్రాలకు గానూ మొత్తం రూ.18,322.80 కోట్లు విడుదల చేసింది. అదే విధంగా ఎన్‌డి ఆర్‌ఎఫ్ నుంచి 18 రాష్ట్రాలకు రూ.4,808.30 కోట్లు కేంద్రం అందించింది. రాష్ట్ర విపత్తునిధి నుంచి 14 రాష్ట్రాలకుగారూ రూ.2208.55 కోట్లు, జాతీయ విపత్తు నిధి నుంచి 8 రాష్ట్రాలకుగానూ కేంద్రం ఇదివరకే రూ.719.72 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇక ఎన్డీఏ మిత్రపక్షాలలో ఎపి, బిహార్‌లకు అధిక వాటా కేటాయించారని తెలంగాణకు తక్కువ కేటా యించారని విమర్శలు చోటు చేసుకున్నాయి.



బుధవారం సమావేశమైన మూడు రాష్ట్రాల జలవనరుల మంత్రులు ఉత్తమ్, డికె శివకుమార్, నిమ్మల

### సానుకూల వాతావరణంలో చర్చించుకుందాం

# నీటి వివాదాలు పరిష్కరించుకుందాం

### మూడు రాష్ట్రాల జల వనరుల మంత్రుల ఏకాభిప్రాయం

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర జలశక్తి సంఘం ఆధ్వర్యంలోని అఖిలభారత స్థాయి ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, డికె శివకుమార్, ఉత్తమ కుమార్ రెడ్డిలు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు ఒకవైపు కర్ణాటక, మరోవైపు తెలంగాణ సరిహద్దుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 3 రాష్ట్రాల సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎవరు నష్టపోకుండా మూడు రాష్ట్రాల రైతులు శ్రేయస్సు కోసం సమిష్టి నిర్ణయాల ద్వారా, సంప్రదింపుల ద్వారా కలసి కృషి చేద్దాం అన్నారు. తుంగభద్ర నీటి నిల్వ, పూడిక వంటి అంశాలతో పాటు ఇతర అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంలో రామానాయుడు మాట్లాడుతూ, ఈ ఏడాది నీటిని కాకుండా, గత పది సంవత్సరాలుగా కృష్ణానదికి వస్తున్న నీటిని చూడాలని వారి దృష్టికి తీసుకెళ్ళారు. కృష్ణా నది దిగుకు నీరు రావడం కష్టమవుతుందని ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల వంటి ప్రాజెక్టులు నిండితేనే, కిందకు నీరు వస్తుందని రామానాయుడు వివరించారు. ఈ దశలో కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ ఆయికట్టులకు నీరందించడం కష్టంగా మారిందని నిమ్మల వివరించారు. అలాగే శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాల్లో ఉన్న నీటిని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉభయ రాష్ట్రాల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. తద్వారా ఇరు రాష్ట్రాల రైతులకు ఎటువంటి పంట నష్టం, తాగు నీటి ఇబ్బంది లేకుండా జూన్ వరకు ప్రణాళిక బద్ధంగా పరస్పర అంగీకారంతో పనిచేయాలనుకున్నారు. తుంగభద్ర రిజర్వాయర్ పూడికతీతకు ప్రత్యామ్నాయంగా చేపట్టవలసిన చర్యలు గురించి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఎపి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలుస్తానని కోరారు. ముందు తగు ప్రతిపాదనలతో అధికారుల స్థాయిలో చర్చించి ఆ తదుపరి ముఖ్యమంత్రిని కలవొచ్చని ఆయనకు సూచించారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్దేశిత గడువులోగా పూర్తి

### కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఉదయ్ పూర్ లో అఖిల భారత స్థాయిలో జరుగుతున్న రాష్ట్రాల జల వనరుల శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు బుధవారం కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ ప్రత్యేకంగా కలిసారు. ఆయనకు రాష్ట్ర నీటి వనరులు, జరుగుతున్న పనులు, కావాల్సిన సాయం తదితర అంశాలతో నివేదిక అందజేశారు. నివేదిక లోని అంశాలను విన్న మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రధాని మోదీ కూడా పోలవరం ప్రాజెక్ట ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటున్నట్లు చెప్పారు. త్వరలో తాను కూడా పోలవరం ప్రాజెక్ట సందర్శనకు వస్తానని హామీ ఇచ్చారు. తొలుత రామానాయుడు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు జల వనరుల శాఖ మంత్రి సి ఆర్ పాటిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టుని మూడుసార్లు సందర్శించి, పోలవరం పూర్తికి గడువును 27 డిసెంబర్ కు నిర్దేశించి నిర్దేశించినట్లు మంత్రి నిమ్మల కేంద్రమంత్రికి వివరించారు.

సాంకేతిక అంశాలకు సంబంధించి డిజైన్లను త్వరితగతిన ఆమోదించి, పంపించాలని కోరారు. అలాగే 2025 డిసెంబర్ నాటికి డయా ఫ్రంవాల్ నిర్మాణం, 2027 డిసెంబర్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేలా ఎప్పటికప్పుడు అధికారులు, ఏజెన్సీలతో సిఎం రివ్యూలు చేస్తున్నారని కేంద్ర మంత్రికి వివరించారు. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు కూడా ఇప్పటికే రెండు కట్టర్లతో మొదలయ్యాయని, మార్చి నుండి మూడో కట్టర్‌తో పనులు మొదలుపెడతామని చెప్పారు. డివాల్ నిర్మాణంతో పాటు సమాంతరంగా ఈసిఆర్‌ఎఫ్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్యాప్1 లో ఇప్పటికే డివాల్ నిర్మాణం పూర్తయ్యిందని, ఈసిఆర్‌ఎఫ్ నిర్మాణానికి పెండింగ్ లో ఉన్న అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వివరాలను ప్రతినెలా, కేంద్రానికి తెలియచేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని, అందుకుగానూ, ప్రతి నెలా కేంద్రానికి పనుల వివరాలు పంపిస్తామని తెలిపారు.

## సిఇసిగా జ్ఞానేశ్వర్‌కుమార్ బాధ్యతల స్వీకారం

### కమిషనర్‌గా విధుల్లో చేరిన వివేక్ జోషి



బుధవారం సిఇసిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జ్ఞానేశ్ కుమార్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గా ఎంపికచేసిన జ్ఞానేశ్ కుమార్ బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు కొత్త కమిషనర్‌గా నియమితులయిన వివేక్‌జోషికూడా ఎన్నికల కమిషనర్‌గా విధుల్లోచేరారు. 2024 మార్చినెలనుంచి ఎన్నికలసంఘంలో కమిషనర్‌గా పనిచేస్తున్న జ్ఞానేశ్ కుమార్‌ను చీఫ్‌కమిషనర్‌గా పదోన్నతి కల్పించారు. ఈమేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ కూడా జారీచేసారు. ఇప్పటివరకూ పనిచేసిన రాజీవ్‌కుమార్ పదవీకాలం పూర్తికావడంతో ఆయన మంగళవారమే పదవినుంచి దిగిపోయారు. ఇక రెండో ఎన్నికల సంఘం కమిషనర్‌గా ఉత్తరాఖండ్ కేడర్‌కు చెందిన సుఖ్‌బీర్‌సింగ్ సంధు కొనసాగుతు న్నారు. జోషి హర్యానాకేడర్ మాజీ ఐఎఎస్ అధికారి. ఆయన్ను కమిషనర్‌గా జ్ఞానేశ్వర్‌పనిచేసిన పోస్టులో నియమించారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడమే ముందు ప్రధాన లక్ష్యమని, అంతే కాకుండా 18 ఏళ్లునిండిన ప్రతిపౌరుడుకూడా ఓటరుగా నమోదుచేసుకోవాలని, ఓటు హక్కు వినియో గించుకుని తమకు నచ్చిననేతలను చట్టసభలకు ఎన్నుకునేవిధంగా అవగాహన పెంచాల్సిన కర్తవ్యం ఎన్నికల సంఘానిదేనని అన్నారు. ఎన్నికలసంఘం నిరంతరం ఓటర్లతో మమేకమై పనిచేస్తుందని ఆయన అన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 20-02-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి ఉ.9.59
విశాఖ మ.1.29
వర్జ్యం : సా.5.53-7.39
దు.ఉ.10.33-11.20, 2) మ.3.13-4.00
శుభసమయం : ఉ.8.15-8.40
రా.8.00-9.00
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** సంఘంలో గౌరవం పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**వృషభం:** కుటుంబ సమస్యలు వేధిస్తాయి. జీవిత భాగస్వామ్య సాయం అందిస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి కొంతవరకు బయటపడతారు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ప్రయాణాలు.

**సింహం:** అనుకోని అవకాశాలు లాభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**కన్య :** రుణాలు తీరి ఊరట చెందుతారు. విలువైన సమాచారం అందుకొంటారు.

**తుల :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి సన్మానాలు పొందుతారు.

**వృశ్చికం:** పాతమిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ధనలాభం.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. కొత్త మిత్రుల పరిచయం.

**కుంభం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పనులు పూర్తి.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి వత్తిడులు ఎక్కువవౌతాయి. ఖర్చులు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రంలో బతకలేని రైతు

>> ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించామని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రైతుల కష్టాలు కనిపించడం లేదని వారి బాధల పట్ల కనీసం కనికరం కూడా లేదన్నారు. రైతుల పట్ల కూటమి సర్ కార్యహరిస్తున్న తీరుపై మాజీ సిఎం జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలకు సూచించారు. రాజకీయ దురుద్దేశంతో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఎల్లకాలం ప్రభుత్వం ఇదే ఉండదని తమ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తనను మిర్చి యార్డు సందర్శించకుండా అడ్డంకులు సృష్టించారని కనీసం ప్రతిపక్ష నేతకు ఇవ్వాల్సిన భద్రత కూడా కల్పించలేకపోయారని ఆరోపించారు. ఇవన్నీ కూడా తను గుర్తుపెట్టుకుంటానని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి చేయాలో తనకు తెలుసునని జగన్ హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డితో తమ ఆవేదన వ్యక్తం చేసిన మిర్చి రైతులు.. మిర్చి యార్డులో రైతులను స్వయంగా కలిసి ధరల గురించి ఆరా తీశారు. రైతులు తమకు గిట్టుబాటు ధర లభించడం లేదని జగన్ ఎదుట వాపోయారు. గతంలో మేలు రకం మిర్చి రూ.18,000 నుండి 20 వేల రూపాయల వరకు కొనుగోలు చేసేవారిని ప్రస్తుతం రూ. 10,000 రూపాయలు కూడా కొనే పరిస్థితి లేదని జగన్ వెదుట రైతులు వెల్లబుచ్చారు. యార్డులో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని మరికొందరు రైతులు జగన్ దృష్టికి తీసుకువచ్చారు. మరికొందరు రైతులు సీజన్లో మధ్యాహ్నం భోజనం కూడా సరిగా కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి యార్డుకు మాజీ సిఎం జగన్ వస్తున్నారని సమాచారంతో వైసీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు.

**ఎన్నికల నిబంధల ఉల్లంఘనపై కేసునమోదు :**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటన వాయిదా వేసుకోమని పోలీసులు తెలిపినా పటించుకోకుండా మిర్చియార్డు పర్యటించినందు వల్ల ఎన్నికల కోడ్ నిబంధపై జగన్‌తో పాటు కోడాలినాని, అంబటి రాంబాబు మేరుగు నాగార్జున, అప్పిరెడ్డిలపై కేసునమోదు చేశారు.

# ఇక మెరుగైన పౌరసరఫరాలు

>> కలిసి ఒకే నిర్ణయంతో ముందుకు సాగాలని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిలబడి మెరుగుగా పనిచేయడం తద్వారా అంతిమంగా వ్యవస్థ నిలబడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభించిన తర్వాత మిల్లర్లకు వద్దు ప్రభుత్వానికే ధాన్యం అమ్ముతామనే పరిస్థితి రైతు నుంచి వచ్చిందన్నారు. ఇప్పటివరకు 5.21 లక్షల మంది రైతుల నుంచి 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రూ.7,522 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 24 గంటల్లోనే రూ.7,508 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నష్టపోయి, నమ్మకాన్ని కోల్పోయిన రైతుకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీపం2 పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడానికి, పథకాల అమలులో పారదర్శకత పెంచేందుకు ప్రతిఒక్కరూసహకరించాలని మంత్రి నాదెండ్ల పిలుపునిచ్చారు. అందుకు ప్రజల్లో ఉన్న సందేహాలను నివృతి చేయాల్సిన బాధ్యత జిల్లా స్థాయి అధికారులదేనని స్పష్టం చేశారు. అందుకు తగ్గట్లుగా అధికారుల సిద్ధం కావాలని, క్షేత్రస్థాయిలో తగిన చర్యలుచేపట్టాలన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఆన్‌లైన్ వ్యవస్థకు సిద్ధం కావాలన్నారు. గత 25 సంవత్సరాల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రేషన్ షాపు నుంచి ఒక బస్తా బియ్యం దారి మళ్లితే వెంటనే ఫోన్ వచ్చేదని, ఈ విధంగా ప్రజలకు రేషన్ మాఫియాపై అవగాహన పెంచాలని సూచించారు. దేశంలో ఇప్పటికీ చాలామంది పేదవాళ్లు ఆహారం(ధాన్యం)కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వచ్చే అకడమిక్ సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా మిడ్ డే మీల్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు పౌర సరఫరాల శాఖ నుంచి సన్న బియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్‌తో అందించబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సివిల్ సప్లై, తూనికలుకొలతలు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఇక రైతు సేవా కేంద్రాలు, రైస్‌మిల్లు మధ్య ధాన్యంతేమ శాతంలో తేడా వస్తే చర్యలు తీసకుంటామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. నాదెండ్ల రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు 5.21 లక్షల మంది రైతుల నుంచి 32 లక్షల టన్నుల ధాన్యం సేకరించగా రూ.7522 కోట్లు జమ చేశాం. అందులో 24 గంటల్లోనే రూ.7508 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. ధాన్యం సేకరణలో 30 వేల లారీలు, 37 వేల మంది హమాలీలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పర్యాటకంలో ఎపి టాప్

>> నిదర్శనమన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం, టెంపుల్ టూరిజంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఏటా 36-40మిలియన్ల మంది యాత్రికులు సందర్శిస్తున్నారని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 27, 105 ఆలయాలు నిలయంగా ఉందన్నారు. ఐటిసిఎక్స్ దేవాలయాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రపంచ సమాజం అన్నారు.

**అందరూ సంస్కృతిని కాపాడుకోవాలి:**

హిందూ ధర్మం సనాతనమైందని, మానవసేవే మాధవసేవగా సాటి మనుషులకు సమాజానికి సేవచేస్తే , ఆదేవుడికి సేవచేసినట్లేనని హిందూ ధర్మం చెబుతుందని మంత్రి లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మన దేశసంస్కృతి సంప్రదాయాలు ఎంతో గోప్పదన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుందని ,మన సంస్కృతిలో ఆలయాలు, పండుగలు, పూజలు ముఖ్యమైనవన్నారు. పిల్లలకు గంటలు గంటలు ఫోన్లు, ట్యాబ్‌లు ఇచ్చే పద్ధతికి స్వస్తిచెప్పాలన్నారు. ఆ సమయంలో మన పురాణాలు, మన దేవుళ్ళ ,మన పండుగలు, ఆచారాలు గురించి పుస్తకాలు ఇవ్వాలన్నారు. అందరం కలసి సంస్కృతిని కాపాడుకోవాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టిలో ఆలోచించి ఆలయాల పరిపాలనను మెరుగుపరచడానికి సిబ్బంది, భక్తుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు. అర్చకుల పారితోషికం నెలకు 15వేల రూపాయలకు పెంచారన్నారు. అనంతరం ఐటిసిఎక్స్ నిర్వాహకులు మంత్రి లోకేశ్‌ను దుశ్శాలువతో సన్మానించి, శ్రీవారి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్, ఐటిసిఎక్స్ టెంపుల్‌కన్వెన్షన్ వ్యవస్థాపకుడు గిరీష్‌వాసుదేవ్‌కులకర్ణి, ఛైర్మన్‌ప్రసాద్‌లాడ్, తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

20-02Pg3exHMNWJQETC.qxdo/p:20-02Pg3exHMNWJQETC.qxd 1/1/02 5:58 AM Page 1



## ఎయు విసి ఆచార్య జి.పి.రాజశేఖర్‌కు పలువురి అభినందనలు

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం నూతన ఉప కులపతిగా నియమితులైన ఆచార్య జి.పి.రాజశేఖర్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఏయూ విశ్రాంత అధ్యాపకులు సంక్షేమ సంఘం బాధ్యులు ఆచార్య డీబీఆర్ఎన్‌కె బెనర్జీ ఒక ప్రకటనలో నూతన వీసీ ఏయూలో సంస్కరణలు చేపట్టాలని శత వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని కోరారు. ఆచార్య రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏయూ పూర్వ వైభవం సంతరించుకొంటుందన్నారు. శాసనమండలి పూర్వపు సభ్యుడు అమ్మినేని శివరామకృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం ఓఎస్‌డి డాక్టర్ నిరీక్షణకుమార్ తదితరులు రాజశేఖర్ నియామకాన్ని స్వాగతించారు.

## ఎమ్మెల్యేల అవగాహన సదస్సు వాయిదా..

### రాష్ట్ర శాసన సభా సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర

**విజయవాడ, ఫిబ్రవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసన సభా భవనంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించాల్సిన ఎమ్మెల్యేల అవగాహన సదస్సు అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు రాష్ట్ర శాసన సభా సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర తెలిపారు. ఈ అవగాహన సదస్సు మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తదుపరి తెలియజేస్తామన్నారు. ఈ అవగాహన సదస్సును లోక్‌సభ స్పీకరు ఓం బిర్లా ప్రారంభించాల్సి ఉంది. మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ ఎం.వెంకయ్యనాయుడు కీల ప్రసంగం చేయాల్సివుంది.ఈ సమావేశాలను మార్చిలో శాసనసభా సమావేశాలు ముగిసిన తరువాత తిరిగి నిర్వహించే అవకాశం ఉంది.



తిరుపతిలో టిడిపి నేతలు, కార్యకర్తలతో మంత్రి లోకేశ్ సమావేశం

## పనిచేసేవారిని ప్రోత్సహిస్తా!

- కార్యకర్తలకు అండగా నిలబడాలి
- సాంకేతికతతో మదించి పదవులు
- తిరుపతిలో కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో మంత్రి లోకేశ్

**తిరుపతి,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశంపార్టీలో పదవుల పంపిణీకి కొత్తవిధానం తీసుకువస్తామని, ఎక్కడకు వెళ్ళినా కార్యకర్తలను కలవడానికి ప్రాధాన్యం ఇస్తానంటూ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్రమంత్రి నారాలోకేశ్ తెలిపారు. పార్టీలో పనిచేసేవారికి ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ పద్ధతిలో సాంకేతికతతో పనితీరును మదింపుచేసి, గుర్తించిన వారికి పదవులు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. పార్టీలో జాతీయ అధ్యక్షుడి నుండి బూత్‌ఇన్‌ఛార్జి, బూత్‌కమిటీ సభ్యుల వరకు "కుటుంబ సాధికార సారధి"నమోదు కావాల్సి ఉంటుందన్నారు. ఒకరోజు తిరుపతి పర్యటనకు బుధవారం ఉదయం వచ్చిన మంత్రి నారాలోకేశ్ పార్టీ కార్యకర్తలు, నేతలతో తిరుపతి కపిలతీర్థంలోని పార్టీ కార్యాలయంలో సుదీర్ఘంగా ఐదుగంటల పాటు సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు పులివర్తినాని, బొజ్జలసుధీర్‌రెడ్డి, తిరుపతినాయకులు నరసింహయాదవ్, శ్రీధర్ వర్మ, వట్టికుంటశంకరనారాయణ, సుగుణమ్మ, మబ్బుదేవనారాయణరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, రవినాయుడు,సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతి యాదవ్, బుల్లెట్‌రమణ తదితరులతో కలసి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం సమన్వయసమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. పార్టీలేకపోతే మనం ఎవరూ లేమని గుర్తుంచుకోవాలన్నారు. మనకు సమాజంలో గౌరవం లభిస్తుందంటే అందుకు కారణం తెలుగుదేశం పార్టీనే అన్నారు.

**- మొదట కార్యకర్తలతోనే సమావేశమవుతా:** టిడిపి కోటి సభ్యత్వంతో అతిపెద్ద కుటుంబంగా మారడానికి కార్యకర్తే అధినేత అని మంత్రి లోకేశ్ ఉద్ఘాటించారు. ఇకపై ఏ నియోజకవర్గం పర్యటనకువెళ్ళినా మొదట కార్యకర్తలతోనే సమావేశమవుతానని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మా అందరికీ పదేపదే చెప్పేది ఒక్కటేనని, ఏ నియోజకవర్గంలో పర్యటించినా అక్కడి క్లస్టర్,యూనిట్, బూత్ కమిటీ సభ్యులను కలసి మాట్లాడాలన్నారు."బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ,,మన టిడిపి యాప్, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కావాలని మంత్రి ఆదేశించారు. అందులో భాగంగానే పార్టీని బలోపేతం చేసేందుకు సగంరోజు మీతోనే గడుపుతున్నానన్నారు. పార్టీ, ప్రభుత్వం రెండు అనుసంధానమై పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో తన పాదయాత్రలో అన్నా "నేను కష్టపడ్డాను...నన్ను గుర్తించడంలేదు"అని చాలామంది నాతో చెప్పారన్నారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తానని, పనిచేసేవారిని ప్రోత్సహిస్తానని మరోసారి స్పష్టం చేశారు.

**-పార్టీ సుప్రీం...కూటమిని కలుపుకుని పనిచేయండి:** పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేశ్ నిర్దేశం చేశారు. పార్టీ ఏ పిలుపునిచ్చినా జయప్రదం చేయాలని ,కూటమి పార్టీల నేతలను కలుపుకుని పనిచేయాలని సూచించారు. ఏ విషయం అయినా సమిష్టిగా చర్చించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యకర్తలకు ఏ పార్టీ చేయని విధంగా ప్రమాద బీమా 5లక్షలు రూపాయలు చేశామన్నారు. త్వరలో కార్యకర్తల ఆరోగ్యానికి సంబంధించి కూడా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. కార్యకర్తల పిల్లలకు ఉద్యోగాలు కల్పించేందుకు పార్టీ కార్యాలయంలో కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుచేస్తామన్నారు.

**-వైసిపి దుష్ప్రచారం తిప్పికొట్టండి:** పార్టీలో గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండాలని, మన లక్ష్యం పార్టీ బలోపేతం కావడమేనని మంత్రి అన్నారు. నేడు వైసిపికి ప్రతిపక్షహోదా కూడా లేదని, వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టాలని ఆయన నేతలకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి అన్నీ అప్పులుచేసి పోయారని, అయినా ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని ,ఫెన్షన్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల వైసిపి నుండి స్వతంత్రులుగా ఉన్న 15మంది కార్పొరేటర్లతో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

## తిరుమల సమాచారం

### ధ్వజారోహణంతో కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలు ఆరంభం



**తిరుమల,ఫిబ్రవరి 19ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా మొదలయ్యాయి. అర్చకుల వేద మంత్రోచ్ఛరణలు, శంఖనాదాలు, శివనామస్మరణ మధ్య ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. పంచమూర్తులైన సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారు, వినాయకస్వామి, చండీకేశ్వరస్వామి, వల్లిదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి ఉత్సవమూర్తుల సమక్షంలో మకర లగ్నంలో నందిచిత్రంతో కూడిన ధ్వజపటం అధిరోహింపజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు మణివాసన్ గురుకుల్ వేదోక్తంగా ధ్వజపటం ఎగురువేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినం విశేషంగా జరుగుతుంది. 27న కల్యాణోత్సవం, 28న త్రిశూలస్నానంతో ,ధ్వజావరోహణంతో ముగుస్తాయి. అనంతరం సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మ వారికి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు ఉదయగురుకుల్ పాల్గొన్నారు.

### బోర్డు సభ్యుడు రాజీనామా చేయాలి

- ఆయన తీరు బాధ్యతారాహిత్యం
- టిటిడి ఉద్యోగ, ప్రజాసంఘాలు డిమాండ్



**తిరుమల,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత సేవకునిగా, భక్తిభావంతో వ్యవహరించాల్సిన ఓ బోర్డుసభ్యుడు ఆలయం వెలుపలకు వచ్చేముందు మహద్వారం గేట్ వద్ద ఉద్యోగిపై చిందు లేయడం, దుర్భాషలాడటం మంచిది కాదని, విచక్షణారహితంగా ప్రవర్తించిన ఆయన వెంటనే పదవికి రాజీనామా చేయాలని టిటిడి ఉద్యోగ ,ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తితో భక్తుల పట్ల, ఉద్యోగుల పట్ల హుందాగా ఉండాల్సిన బోర్డు సభ్యుడే ఇలా వ్యవహరించడం భక్తులను కలచివేసిందని అంటున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే సిఎంఒ కార్యాలయం టిటిడి అధికారులను సంప్రదించి సిసికెమెరా పుటేజీ వివరాలు ఆరా తీసిందని తెలిసింది. ఉద్యోగి పట్ల దురుసుగా, రాయలేని మాటలతో దుర్భాషలాడిన కర్నాటక బోర్డుసభ్యుడు పదవికి రాజీనామా చేయకుంటే దశలవారీగా ఆందోళనలను చేపడతామని టిటిడి ఉద్యోగసంఘాల నాయకులు చీర్ల కిరణ్, తదతరులు హెచ్చరించారు. మహద్వారం గేట్‌లో విధుల్లో ఉన్న బాలాజీకి అండగా నిలబడతామన్నారు. టిటిడి నిబంధనలప్రకారం నడచుకోవాల్సిన విఐపిలు కూడా అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగదన్నారు. విఐపిలు కూడా దేవదేవుని దర్శనానంతరం సాధారణ భక్తులలాగే బయటకు వెళ్ళాల్సి ఉందన్నారు. అయితే బోర్డు సభ్యుడనే భావంతో మహద్వారం గేట్‌తెరవలేదని ఆయన తీరు ఉద్యోగుల అంకితభావ సేవలను కలచివేస్తోందన్నారు. ప్రభుత్వం, టిటిడి ఆయన పై చర్యలు తీసుకోకుంటే దశలవారీగా ఆందోళనలు చేస్తామని చెబుతున్నారు. కాగా ప్రజాసంఘాలు కూడా బోర్డుసభ్యుడి వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తిరుమలలో తప్పిపోయిన భక్తుడు



**తిరుమల,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనార్థం వచ్చిన ఓ భక్తుడు కుటుంబసభ్యుల నుండి క్యూలైన్‌లో తప్పిపోయాడు. నాలుగురోజులైనా ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏలూరుజిల్లా పోనంగిగ్రామానికి చెందిన దాసరి సీతారం కుటుంబంతో ఈనెల 15న తిరుమలకు వచ్చారు. వైకుంఠంమ్ క్యూకాంప్లెక్స్‌లో స్కానింగ్ వద్ద తప్పిపోయాడు. కుటుంబసభ్యులు దర్శనానంతరం వెలుపలకు వచ్చారు. ఆయన ఆచూకీ తెలియలేదు. తిరుమల,తిరుపతి ,స్వగ్రామంలో వెదికినా కనబడలేదు.దీంతో కుటుంబసభ్యులు తిరుమలకు వచ్చి 1 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశారు. ఆ చూకీ తెలిస్తే 9440696769, 9440796771 నంబర్లకు తెలియజేయాలని కోరారు.

## పోలీసులను బెదిరించడాన్ని జగన్ మానుకోవాలి

### - రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత తమను ఇబ్బందులు పెట్టిన పోలీసులు ఎక్కడ ఉన్నా తీసుకొచ్చి బట్టలు ఊడదీసి నిలబెడతామంటూ మాజీ సీఎం జగన్ పోలీసులను బెదిరించడాన్ని ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోలీసు అధికారులసంఘం రాష్ట్రఅధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు మాట్లాడారు. 8 నెలల క్రితం ఉన్న పోలీసులే ఇప్పుడూ ఉన్నారనే విషయాన్ని జగన్ గ్రహించాలన్నారు. రాజకీయాలకు, వర్గాలకు, రాగద్వేషాలకు అతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని జగన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. చట్టం, న్యాయం, ధర్మం, సత్యానికి సంకేతాలైన ఆ నాలుగు సింహాలకే పోలీసులు సెల్యూట్ చేస్తారు తప్ప చట్టాలను ప్రజాస్వామ్యాన్ని గౌరవించని వారికి చేయరనే సంగతి జగన్ తెలుసుకోవాలని సూచించారు. పోలీసులపై ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేయొద్దంటూ హితవు పలికారు. పోలీసులపై చేసిన బెదిరింపు వ్యాఖ్యలను జగన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.ఆయన స్థాయిని ఎంటో గుర్తించుకోవాలన్నారు.ఓ బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధి, మాజీ ముఖ్యమంత్రికి మాట్లాడే తీరు నేర్పించాల్సిరావడం ఇబ్బందికరంగా ఉందన్నారు. చట్టాలపై ఆయనకు ఏ మాత్రం గౌరవం లేదనే విషయాన్ని ఈ వ్యాఖ్యలే బహిర్గతం చేస్తున్నాయని మండిపడింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడ దిగజారాయో చెప్పాలని డిమాండు చేసింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మిర్యాల బాలసురేష్ జి అక్కిరాజు తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రద్దు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త** నిర్వహణ పరమైన కారణాల వల్ల సికింద్రాబాద్-దానాపూర్-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 12791/92 ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నేటి (ఈనెల 20)నుంచి 28వ తేదీ వరకు రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే వర్గాలు తెలిపాయి.

## విజయవాడలో విశేషంగా ఆకట్టుకుంటున్న 'గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025'



గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025" చీరల ప్రదర్శన

**విజయవాడ,ఫిబ్రవరి19, ప్రభాత వార్తప్రతినిధి:** విజయవాడలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025" ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది. మహిళలు ఈ ప్రదర్శనకు భారీగానే తరలి వస్తున్నారు. స్థానిక మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఇటీవల ఈ ప్రదర్శనను ప్రారంభించారు. గ్రామీణ భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ప్రదర్శన ను ఇప్పటి వరకు 10 వేల మంది సందర్శించగా వివిధ వస్తువుల కొనుగోళ్ల ద్వారా రూ. 35 లక్షల ఆదాయం వచ్చిందని నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు నగర ప్రజలతోపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటైన కళాఖండాలు, వస్త్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచి నైపుణ్యం కలిగిన చేనేత మరియు హస్త కళాకారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నారన్నారు.. గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని నగర ప్రజలు మరింత ఆదరించాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఈనెల 24 ఆదివారం తో ముగియనున్నదని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు డీజీఎం విజ్ఞప్తి చేశారు.ఈ ప్రదర్శనలో రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ కాటన్ చీరలు ఉన్నాయన్నారు. అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై ఎప్కో పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి.

## జగన్ మానసిక స్థితి బాగాలేదనిపిస్తోంది: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ఓడిపోతే అందుకు కారణాలు సమీక్షించుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహంవ్యక్తం చేశారు. 150 సీట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఐదేళ్ల ప్యాలెస్‌లకే పరిమితం అయ్యారని విమర్శించారు. ప్రతిపక్షాలు మీడియా ఎంత ఘోషించినా ఐదేళ్ల ప్యాలెస్‌లు వీడలేదన్నారు .ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లోఉండొద్దనే ఈ ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల కోసం పనిచేసేవాడే నిజమైన నాయకుడని చెప్పారు. జగన్ మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి బాగాలేదనిపిస్తోందన్నారు. జగన్ పిచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ మిర్చియార్డు వద్ద పచ్చి అబద్దాలు చెప్పారు. ఎవరైనా నవ్వుకుంటున్నారన్న స్పృహ కూడా లేదు. గుంటూరు మిర్చి యార్డు ఇప్పుడు కొత్తగా రాలేదు. గతంలోనూ ఉంది. జగన్ సొంత మీడియాలో అబద్దాలు ప్రచారం చేయిస్తున్నారు. రాష్ట్రంలో 11 జిల్లాల్లో మర్చి పంట పండుతోంది. ధర రూ.13 వేలకు పడిపోయిందని జగన్ అంటున్నారు. గత ఐదేళ్లఓ మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13వేలు ధర ఉంది. రెండేళ్ల మాత్రమే మిర్చి రైతులకు రూ.20వేలు ధర పలికింది. మిర్చి రైతులకు ఇబ్బందులున్న మాట వాస్తవం సాగు ఖర్చులు పెరిగాయి. పని లేకపోవడంతోనే జగన్ అనవసర విమర్శలు చేస్తున్నారు. ఐదేళ్లా నాటకాలాడి ఇప్పుడేమా ప్రేమ ఒలకబోస్తున్నారు. జగన్ పాలనలో వ్యవసాయశాఖను పట్టించుకున్న పాపానపోలేదు. ఆదాయం తెచ్చే శాఖలకు జగన్ తాళం వేసి బిగించారు. ఇప్పుడు ఆయన వాటిగురించి మాట్లాడుతున్నారు. ఐదేళ్ల పాలనతో జగన్ రైతుల కోసం ఒక్క మంచి పని కూడా చేయలేదు. సెంటు భూమికి కూడా భూ పరీక్షలు చేయించలేదు. వ్యవసాయంశాఖను అటకపై పెట్టారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఒక్క పైసా ఖర్చు చేయలేదు. తాను పుట్టిన రాయలసీమలోనూ డ్రిప్, స్ప్రింక్లర్లు ఇవ్వలేదు. జగన్ రైతులకు పెట్టిన రూ.1600 కోట్ల బకాయిలను మేం వచ్చాక చెల్లించాం. టమాటా ధర తగ్గితే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేశాం. ఈ 8 నెలల్లో ఎరువులు బఫర్ స్టాక్ పెట్టాం.

## అమరావతిలోని 13 గ్రామాల్లో ఒకేరోజు రూ.12,422 కోట్లతో టెండర్లు

**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి19 ప్రభాతవార్త** అమరావతి రాజధాని అభివృద్ధి దేశంలో రాష్ట్ర ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తోంది. అటు ప్రపంచ బ్యాంకు నిధులు, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్,ఇటు కేంద్ర ప్రభుత్వం నిధులు ఖరారు కావడంతో రాజధాని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసింది. అందులో భాగంగా ఏపీ సి ఆర్ డి ఏ ఒకే రోజు 14 గ్రామాలలో 12,422 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు బుధవారం టెండర్లు పిలిచి రికార్డు సృష్టించింది. రాజధాని నిర్మించనున్న గ్రామాలలో ఇప్పటికే 13 గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచన ప్రభుత్వం తాజాగా ఒకే రోజు మరో 13 గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లను పిలిచింది. ఏపీ సి ఆర్ డి ఏ పరిధిలోని లింగాయపాలెం ,ఉద్దండ రాయునిపాలెం, వెలగపూడి, మందడం, కృష్ణాయపాలెం, మల్కాపురం, మందడం, అయినవోలు ,వెలగపూడి, వెంకటపాలెం, కూరగల్లు, నౌలూరు, నిడమర్రు గ్రామాలలో అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించింది. పైన పేర్కొన్న భూ సమీకరణ చేసిన గ్రామాలలో మౌలిక సదుపాయాలు, లే అవుట్ల అభివృద్ధి కోసం టెండర్లు పిలిచారు. 7ఏ జోన్ పరిధిలో 1235.52 కో, 9 జోన్ పరిధిలో 2774 కోట్ల తోను,9ఏ జోన్ పరిధిలో 1817 కోట్ల వ్యయం తోను, 10జోన్ లో 1487.50 కోట్ల తోనూ,12 జోన్ పరిధిలో 2949 కోట్ల తోను,12ఏ జోన్ పరిధిలో 2159 కోట్ల రూపాయల అంచనా వ్యయంతోను అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచారు. టెండర్లలో పాల్గొనేందుకు నేటి నుంచి మార్చి 6 చివరి గడువు కాగా, అదే రోజున సాంకేతిక బిడ్ కూడా తెరుస్తారు. ఈ మేరకు ఏపీ సి ఆర్ డి ఏ కమిషనర్ టెండర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆదివాసీ మహిళలపై పెరుగుతున్న హింసను సంఘటితంగా ప్రతిఘటించాలి

### ప్రభుత్వ హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాకి సునీత



దళిత స్త్రీశక్తి 18వ వార్షిక సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ హ్యాండ్‌లూమ్స్,టెక్స్‌టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాకి సునీత

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** దళిత,ఆదివాసీ మహిళలపై పెరుగుతున్న హింసను సామాజిక వాదులంతా సంఘటితంగా ప్రతిఘటించాలని ఏపీ ప్రభుత్వ హ్యాండ్‌లూమ్స్,టెక్స్‌టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాకి సునీత వ్యాఖ్యానించారు.దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో డీఎస్ ఎస్ జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం అధ్యక్షతన బుధవారం విజయవాడలోని అంబేడ్కర్ భవన్ లో డీఎస్ఎస్ 19వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ఆదివాసి మహిళలపై జరుగుతున్న హింస, మానసిక ఆరోగ్యం వివిధ కోణాలు అంశంపై వక్తలు మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎపి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె. సునీత మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం దళిత మహిళలపై హింసాత్మక ఘటనలు పెట్రేగిపోతున్నాయని చెప్పారు. 23 శాతం మహిళలపై లైంగిక దాడులు జరుగుతుంటే కేవలం 2 శాతం మాత్రమే నిందితులకు శిక్షపడుతుందని సునీత అన్నారు. మహిళలపై హింసలో ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే తెలుగు రాష్ట్రాల పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. అయినప్పటికీ ప్రతినిత్యం స్త్రీలపై హింస పెరిగిపోతున్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి హింసాత్మక ఘటనలపై దళిత స్త్రీ శక్తి పోరాడటం అభినందనీయమని అన్నారు. 1989 అట్రాసిటీ యాక్ట్ ప్రకారం అందాల్సిన న్యాయం అందడం లేదని చెప్పారు. అందుకే దళిత స్త్రీలపై దాడులు పెరగడానికి కారణమని చెప్పారు. దళితుల జనాభా పెరుగుతున్నా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మాత్రం తగ్గుతున్నాయని వివారించారు. హక్కుల పరిరక్షణ కోసం సంక్షేమ పథకాల అమలు కోసం డిఎస్ఎస్ కృతనిశ్చయంతో పనిచేయడం స్ఫూర్తినిస్తుందని ఆమె పేర్కొన్నారు. పేబ్యాక్ టు ద సొసైటీ నినాదాన్ని ప్రతి ఒక్కరు ఆచరిస్తేనే దళిత స్త్రీల ఆర్థిక, సామాజిక ఎదుగుదల సాధ్యమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డీఎస్ఎస్ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ సరస్వతి అయ్యర్ మాట్లాడుతూ స్త్రీలపై హింస అనేక ప్రభావాలకు గురి చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా మానసికంగా ఎంతో ప్రభావానికి గురిచేస్తుంది వివరించారు. ఇలాంటి సంఘటన వల్ల స్త్రీలు మానసిక రుగ్మతలకు గురవుతూ తీవ్ర అనారోగ్యాలతో బాధపడుతుంటారని పేర్కొన్నారు. ఇందులో దళిత బాలికలు, మహిళలే ఎక్కువగా బాధితులని ఆమె వివరించారు. మానసిక ఆరోగ్య సామాజిక రుగ్మతల నుంచి బయటపడేందుకు దళిత స్త్రీ శక్తి విశేషకృషిని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ప్రతి ఐదు మందిలో ముగ్గురు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నట్లు ఇటీవల వచ్చిన నివేదిక వివరిస్తుందని ఇందులో స్త్రీలే ఎక్కువగా బాధితులని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనల వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతిని ప్రతి విషయంలోనూ వ్యక్తులు కృంగుబాటుకు గురవుతారని పేర్కొన్నారు. ఈ సంఘటనలను అధిగమిస్తేనే మహిళా సాధికారత సాధ్యమని అందుకు డిఎస్ఎస్ కృషిని అభినందించారు. ఝాన్సీ గెడ్డం తన అధ్యక్ష ఉపన్యాసంలో గత 19 సంవత్సరాలుగా దళిత ఆదివాసి స్త్రీలు బాలికలపై అరాచకాలకు వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమాలు వివరించారు. అనేక ఒడిదొడుకులు, ఒత్తిడుల మధ్య దళిత స్త్రీ శక్తి 20 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తనదైన పాత్రను పోషిస్తూ ముందుకు సాగుతున్నదని వివరించారు. దళిత, ఆదివాసి స్త్రీలపై జరుగుతున్న అనేక హింసాత్మక ఘటనలు ప్రతిఘటిస్తూ బాధితులకు న్యాయం చేకూరే దిశగా పోరాడిందని అన్నారు. ఈ సమాజంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా ముందుకు వెళుతున్నామని అన్నారు. సీనియర్ పాత్రికేయులు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ.సమాజంలోని స్త్రీ పురుష సంబంధాలు హింసాత్మక ఘటనలతో ఉండకూడదని సూచించారు. హింస ఎవరు చేసినా సహించకూడదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు హింసకు గురైతే ఆ ప్రభావం కుటుంబంలోని పిల్లల మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆమదాలవలస బ్రాంచ్, మెయిన్ రోడ్డు, ఆమదాలవలస, శ్రీకాకుళం జిల్లా. Contact no: 08942-286230, Mail ID: ubin0800074@unionbankofindia.bank

**చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

APPENDIX II-A [SEE PROVISO TO RULE 6(2)]

దిగువ వివరించిన ఆస్తిని, మీరు మా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆమదాలవలస బ్రాంచ్‌లో, మెస్సర్స్ మనీషా కళ్యాణ మండపం, మెస్సర్స్ మనీషా దాబా & రెస్టారెంట్ మరియు శ్రీ వజ్జ రుషి కుమార్** ఖాతాలలో తనఖా పెట్టారు, బ్యాంక్ బకాయిలు చెల్లించని కారణంగా **తేది.14.08.2024**న ఇ-వేలం ద్వారా విక్రయించబడినది.

**ఇ-వేలంలో అమ్మబడిన ఆస్తి :** కళ్యాణ మండపం ఆస్తి అనగా శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, బోరుబద్ర గ్రామ పంచాయితీ, మెయిన్ రోడ్డు (కాళింగ రోడ్డు), ఆంజనేయస్వామి గుడి దగ్గర, డి.నెం.2-43 ఎదురుగా, సర్వే నెం. 73/2బి వద్ద 719.44 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి మరియు అందు గల భవనం.

ఈ విషయంలో, సెక్యూర్డు క్రెడిటార్ అనగా బ్యాంక్ వారు **శ్రీకాకుళం జిల్లా మేజిస్ట్రేట్ (కలెక్టర్) ఐన్ ఆర్.సి.నెం.1332/2024 (తేది.26.11.2024)** ప్రకారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి మరియు పోలీసు సిబ్బందితో కలిసి **తేది.22.01.2025**న ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. భౌతిక స్వాధీనం అమలు చేస్తున్న సమయంలో, పైన పేర్కొన్న ఆస్తి వద్ద కళ్యాణ మండపం యొక్క కొంత ఇన్వెంటరీ మరియు కొంత గృహోపకరణాలు కనుగొనబడ్డాయి, దాని కోసం **తేది.27.01.2025**న వెకేషన్ నోటీసు రిజిస్టర్డు పోస్ట్ ద్వారా జారీ చేయబడినది మరియు సదరు వెకేషన్ నోటీసు **తేది.02.02.2025**న రెండు దిన పత్రికలు సాక్షి మరియు డెక్కన్ క్రానికల్ లలో ప్రచురించబడినది. కానీ, నేటి వరకు ఋణగ్రహీతలు/హామీదారులు ఖాళీ చేయలేదు.

అందువల్ల, ఆమదాలవలస బ్రాంచ్ సెక్యూర్డు క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు హైపోథికేషన్ చేయబడిన దిగువ వివరించిన చరాస్తులను **తేది.27.02.2025**న మధ్యాహ్నం **3.00 గంటలకు ఆమదాలవలస బ్రాంచ్ ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా"** పద్ధతి పై విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియజేస్తున్నాము.

**రిజర్వు ధర రూ.2,00,000/- (రెండు లక్షల రూపాయలు మాత్రమే)**

**చరాస్తి వివరములు:**

1) కళ్యాణ మండపం ఆస్తి ఐటమ్స్ అనగా కుర్చీలు, బల్లలు, ట్యూబ్ లైట్స్, జనరేటర్, యాంప్లీఫైయర్‌తో గల సౌండ్ బాక్స్, రాజా కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్స్, మంచాలు, సిసిటివి కెమెరాలు, ఇతర వెస్సెల్స్ మొ॥నవి.
2) గృహోపకరణాలు మరియు పాత్రలు మొ॥నవి.

తేది : 19-02-2025 సం/- అధీకృత అధికారి
స్థలం : ఆమదాలవలస యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


వార్త

కొట్టినప్పుడు వినిపించే ధ్వనిని బట్టి, పాత్ర గట్టిదా, పట్టిదా అనే సంగతి తెలిసిపోయినట్లే, మనుష్యులు బుద్ధిమంతులా, మూర్ఖులా అనే విషయం వారి ఉపన్యాసం ద్వారా తెలిసిపోతుంది.

-డెమోస్త నీస్

# మహమ్మారికి ముకుతాడు

రాచపుండుకు చావే అంతిమ పరిష్కారంగాఉన్న రోజుల్నుంచి, ఆధునిక యుగంలో ఎన్నో పరిశోధనలతో జీవన కాలాన్ని పెంచేందుకు వీలుగా కొన్ని ప్రాణాధార ఔషధాలు తయారు చేసే స్థాయికి మన ఔషధరంగం విజయాలు సాధించడం సంతోషదాయకమే. ఆనాటి రాజుల కాలంలో రాజుకు రాచపుండు ఏర్పడితే ఎన్ని ఆయుర్వేద గ్రంథాలు తరచి చూసినా చికిత్సలు లభించేవి కాదని చరిత్ర చెబుతోంది. ఎన్నో దీర్ఘకాలిక రుగ్మతలను నయంచేయగలుగుతుందని చెప్పుకునే రసవైద్య చింతామణిలో కూడా క్యాన్సర్‌కు ఎలాంటివైద్య పరిష్కారాలూ లభించలేదు. భారతదేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఆయేటికాయేడు పెరుగుతూనే ఉంది. జాతీయ వైద్య పరిశోధన మండలి 2020లో చేపట్టిన అంచనాల మేరకు 2020 నాటికి దేశంలో 13.9 లక్షల మంది క్యాన్సర్ రోగగ్రస్థులుండగా, 2025 నాటికి 15.7 లక్షలకు చేరుకుంటుందని అంచనా. తాజా అధ్యయనాలు చూస్తే 2022నాటికే దేశంలో 19 నుండి 20 మిలియన్ల మధ్య ఉంటుందని లెక్కలువేశారు. రోగతీవ్రత, ముందస్తు రోగనిర్ధారణ, నివారణ, నిరోధకత వంటి విషయాలను క్రోడీకరించుకుంటే క్యాన్సర్ మరణాల సంఖ్యలో తేడా లేకున్నా నిరోధకతకూ టీకాలు రావడం మంచి పరిణామం. క్యాన్సర్ రోగుల జీవితకాలాన్ని పెంచడానికి ఇప్పుడొస్తున్న అధునాతన ఔషధ పరిశోధనలు ఉపయోగపడ్తున్నాయనేది తేటతెల్లమే. క్యాన్సర్ మరణాల రేటు 2022లో 8.08లక్షలుగా నమోదైంది. 'క్యాన్సర్ నివారణకన్నా నిరోధమే మేలు' అనే భావనతో ప్రభుత్వాలు వాటికితగిన ఔషధాన్ని రోగికి అందించే ప్రయత్నంలో కృతకృత్యులైనారు. సాధారణంగా క్యాన్సర్ చికిత్సకు వికిరణ, కీమో థెరపి, సర్జరీ వంటి సాంకేతిక ప్రక్రియలను పాటిస్తున్నారు. శరీరంలో ఎలాంటి మార్పులున్నా వెంటనే గమనించి వివిధ చికిత్సా పద్ధతులలో వైద్యానికి వెళ్తే కాస్తంత ఊరట లభిస్తుంది. ఇదెంతో వ్యయంతో కూడిన పని. సామాన్య మానవుడికి ఇలాంటి వైద్యం అందుబాటులో ఉండదు. వైద్యం ఎంతో ఖరీదైనది. వారి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం సహకరించదు. అందుకే దీర్ఘకాలిక నయం కానిరుగ్మతగా పేరొందిన క్యాన్సర్‌కు ప్రాచీన కాలంలో 'రాచపుండు'గా చెప్పుకునేవారు. అయితే ఈ ప్రణాలను నియంత్రించలేకపోయినా సిద్ధవైద్యం మాత్రం మరికొంత ఆధునికత పొందిన వైద్యవిధాన ప్రక్రియలు క్యాన్సర్ రుగ్మతను నిరోధించగలమనే నమ్మకం ఈ మధ్య బాగా ప్రచారం పెరిగింది. దాంతో పునర్జన్మ వస్తుందని ఇప్పటికీ జనం నమ్ముతున్నారు. సిద్ధవైద్యంలో ఔషధ వృక్షాల రసాలు, కొన్నిఖనిజ తైలాలు వాడతారు. కనుక శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలో పేరుకుపోయిన విషాలను నియంత్రిస్తాయి. ఇవన్నీ జాగ్రత్తగా వాడాల్సి వస్తుంది. ప్రస్తుత పరిశోధనలు, కొవిడ్‌కు వాక్సిన్ విజయవంతంగా కనిపెట్టడంలో భారతదేశం ఫార్మా పరిశోధనల్లో బాగా ముందడుగు వేసింది. అప్పట్నించి ప్రధాని నరేంద్ర మోడీకూడా అన్నిరుగ్మతలకు మనమే స్వదేశీ వాక్సిన్ ఉత్పత్తి చేయాలని ఆ రంగాన్ని బాగా ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికే రష్యా దేశం క్యాన్సర్‌కు టీకా కనిపెట్టినట్లు ప్రకటించుకుంది.ఎంతో సంతోషకర విషయం. కాగా తాజాగా ఇప్పుడు భారత్ కూడా ఆరునెలలో క్యాన్సర్ టీకాను అందుబాటులోకి తెస్తున్నామని శుభవార్త చెప్పింది. ఈ టీకాపై పరిశోధనలు పూర్తయి, ట్రయల్స్‌లో ఉన్నామని త్వరలో విడుదల చేసే యోచనను బయటపెట్టారు. 30 యేళ్ళు పైబడిన మహిళలకు ఆస్పత్రుల్లో స్క్రీనింగ్ జరిపి వైద్య చికిత్సలు ఉచితంగానిర్వహిస్తున్నట్లు చెప్తూనే పదహారేళ్ల లోపు బాలికలకు టీకా తెస్తున్నామని చెప్పారు. రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్ నిరోధానికి ఈవ్యాక్సిన్ అదుపులో ఉంచి దరిచేయనీయకుండా చేస్తుందని కేంద్ర,వైద్య ఆరోగ్యశాఖా సహాయమంత్రి ప్రతాపరావ్ జాదవ్ వెల్లడించారు. ఇప్పుడుమహిళలను బాధించే అన్నిరకాల క్యాన్సర్లకూ ఉపశమనం కనుచూపుమేరలోనే ఉంది. యేటా కోటిమంది మరణాలు క్యాన్సర్ మహమ్మారి వల్లనేనని అధికారిక లెక్కలు చెపుతున్నాయి. రష్యా వ్యాక్సిన్‌కు క్లినికల్ పరీక్షలు కూడా పూర్తయ్యాయి. క్యాన్సర్ రోగనిరోధానికి విడుదల చేయడమొక్కటే మిగిలిఉంది. వారివ్యాక్సిన్ పేరు ఎండాఆర్ఎన్ఏ. వ్యాక్సిన్‌లు ఏవైనా రోగకారక క్రిమిని మట్టుబెడతాయి. దాంతో రోగ నిరోధకశక్తిమీద దాడిచేసే కారకాలు మాయమైపోతాయి. శరీరంలో తయారైన యాంటీబాడీలు రోగ నిరోధకశక్తిని పెంపొందిస్తాయి. అయితే కరోనా వ్యాప్తి సమయంలో సరికొత్త విధానంలో వ్యాక్సిన్ తయారు చేస్తున్నారు. ఇలాంటి వ్యాక్సిన్‌లన్నీ శరీరానికి రోగనిరోధకతను పెంచేవే. నిన్నమొన్నటి కోవిడ్ సమయాలో విజయవంతమైన వ్యాక్సిన్‌తో మానవాళిని కాపాడిన రష్యా,భారత్‌దేశాలు మాత్రమే. వారే ఇప్పుడూ క్యాన్సర్ రోగానికి వ్యాక్సిన్‌లు కొనుగొనడం అభినందించదగినది. రష్యా, భారత్‌లు వ్యాధి నిరోధక టీకాల కోసం పరిశోధనలు చేసి జనంలో ఊరట కలుగచేస్తున్నప్పటికీ ఇతరదేశాలు కూడా మరికొన్ని పరిశోధనలు చేస్తున్నాయి. అమెరికా, బ్రిటన్‌దేశాలు కూడా పరిశోధనలుచేస్తున్నాయి. కాగా కొన్ని దేశాలు మానవాళిని క్యాన్సర్ మహమ్మారి నుండి రక్షించడానికి నిష్కపటంగా పరిశోధనలు వేగవంతం చేస్తున్నాయి. రష్యాదేశం తాము అభివృద్ధి పరిచిన 'టీకా'ను ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందుబాటులోకి తెస్తామని వాణిజ్యపర ఆలోచన ఏదీ లేదని ప్రకటించింది. భారతదేశం ముందు మనవారికి, బయటి దేశాలకు ఆ తర్వాతే అన్న సూత్రాన్ని అవలంబిస్తున్నాయి. అదే జరిగితే క్యాన్సర్ మహమ్మారిని జయించినట్లే!



ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి.

ఐన్‌స్టయిన్



డబ్బు సంపాదనలో విజయం సాధించినంత మాత్రాన జీవితంలో నిజమైన విజయం సాధించినట్టు కాదు.

బైరన్

## ప్రజావాక్కు



### సఫలమా? విఫలమా?

భారత ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్‌దేశానికి వెళ్ళి కృత్రిమ మేధ మానవాళికి కలిగే ప్రయోజనాలను సవివరంగా తెలియజేసారు.కానిదీనివల్ల మెదడు పనితీరు మీద ఎంత ప్రభావముంటుందో మాత్రంతెలియజేయలేదు. అమెరికా యాత్రలో ట్రంప్‌తో కరచాలనాలు,కౌగిలింతలు చేసుకుని ఒకరి నొకరు అమితంగా పొగుడుకుని తమ ఆత్మీయతను ప్రపంచానికి చాటి చెప్పారు. కాని అక్కడ నివసిస్తున్న భారత వలసదారులకు సంకెళ్ల వేసి మన దేశానికి పంపిస్తుంటే ఇదేమి క్రూరచర్యఅని ఒక్కమరక వేయలేకపోయారు.మనకు ఎఫ్35 యుద్ధ విమానాలెందుకు? మనకు ఆయుధ సంపత్తి లేకనా, చాలకనా? ప్రస్తుతం మన మీద యుద్ధ భయాలేవి లేవుగా. ఇంతకూ మోడీ అమెరికా పర్యటనసఫలమా? విఫలమా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పారిశుధ్యం,మంచినీటి సరఫరా అధ్వాన్నం!

జీబీఎస్ వ్యాప్తిని కట్టడి చేయమని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు ఈ సిండ్రోమ్ కలుషిత నీరు, ఆహారంవల్లే అని వైద్యపరీక్షల్లో గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. నిజానికి మన రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణ,రక్షిత మంచినీటి సరఫరా అధ్వాన్నంగా ఉన్నాయి. గత సంవత్సరం విజయనగరం జిల్లాలో డయేరియా వ్యాధి ప్రబలినప్పుడు కూడా ఉపముఖ్యమంత్రి ఇకపై తాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. విజయవాడ వంటి నగరాల్లో కూడా పారిశుధ్యం అధ్వాన్నంగాఉంది. ముఖ్యమంత్రి పరిస్థితి తీవ్రతగుర్తించి పారిశుధ్ధ నిర్వహణ,మంచినీటి సరఫరాపై దృష్టి సారించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### ఉద్యోగం కంటే వ్యాపారమే మిన్న

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన పూర్ణిమ అనే యువతి యం.ఫార్మసీ పానీ పూరీ వాలా పేరుతో పానీ పూరి వ్యాపారాన్ని మొదలుపెట్టి మంచిఆదాయాన్ని సంపాదిస్తోంది. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా టీ షాప్,టిఫిన్ సెంటర్, కూరగాయల దుకాణంవంటి వ్యాపారాలు చేస్తూ చక్కటి ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

### ఆకస్మిక తనిఖీలు దినచర్య కావాలి!

ఎట్టకేలకు రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంసెట్టి సుభాష్ ఆకస్మిక తనిఖీలు చేపట్టడం ముదావహం. ఆయన తనిఖీలో హాజరు పట్టీలో సంతకాలు పెట్టి వెళ్లిపోయిన సిబ్బంది వైనం వెలుగు చూడటం ఎటువంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. ఎందుకంటే దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని స్థాయిల్లో ఈ బాగోతాలు నిత్యకృత్యం! పలువురు ఐఎఎస్ అధికారులు హైదరాబాద్‌లో నివాసంఉంటూ వారంలో మూడు రోజులు మాత్రమే పని చేస్తున్నారు! చాలా పురపాలక సంఘాల్లో వేరే వారినిపురమాయించి సొంత వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రులు నిత్యం ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరంఉంది. చాలామంది ఉద్యోగుల్లో ప్రభుత్వమన్నా, ప్రజలన్నా జవాబుదారీ తనం లేకుండా పోయింది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

### విగ్రహాన్ని నెలకొల్పాలి

అమరజీవి పొట్టి శ్రీరాములు నిష్కళంక దేశభక్తుడు. అంటరానితనం నిర్మూలనకు అనేక నిరాహారదీక్షలు చేసి నిమ్న వర్గాలకుదేవాలయ ప్రవేశంకల్పించారు.ఆయన తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని విశేష కృషి చేశారు. ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరుడయ్యారు. ఆయన బలిదానం వల్లనే ఆంధ్రరాష్ట్రంఏర్పడింది.దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. విజయవాడలో కనకదుర్గమ్మవారధి నిర్మాణ, సుందరీకరణలలో భాగంగా పొట్టిశ్రీరాములు గారి నిలువెత్తు విగ్రహాన్ని తొలగించారు. ఈ విగ్రహాన్ని 1994లో నాటి ప్రధాని పి.వి. నరసింహారావు ఆవిష్కరించారు. వారధి నిర్మాణ, సుందరీకరణ పూర్తయినా విగ్రహాన్ని ఇంకా నెలకొల్పలేదు.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### బేటి బచావో, బేటి పడావో

భేటి బచావో భేటి పడావో కార్యక్రమం మొదలు పెట్టి దశాబ్దం అయిందని తెలిసి ఈ లేఖ రాయాలి అనిపించింది. ఎక్కడ అయితే మొదలు పెట్టారో అక్కడ మునుపటి స్థితి ఉన్నది. అయితే ఆడ పిల్లల సంఖ్య తగ్గడానికి సహజ కారణాల కంటే మానవ మూఢ విశ్వాసాలు ఎక్కువగా ఉడడం కలిచి వేసే అంశం. హర్యానాలో మొదలు పెట్టిన ఈ కార్యక్రమంలో గత దశాబ్ద కాలంలో హర్యానా లో మార్పేమి లేదు అవుతే తెలంగాణ లాంటి రాష్ట్రాలు బేబి కిట్‌తో పాటు ఆడపిల్లలకు 13 వేల రూపాయలు ఇచ్చి తన వంతు ప్రోత్సాహం అందించింది.

-భారత అవినాష్, జనగామ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విద్యావ్యవస్థ నాణ్యతకు స్వతంత్రతే కీలకం

*నిజానికి విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రకృతి విపత్తులు, జనాభా సేకరణకు మాత్రమే, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకింద తీసుకోవాలి. మిగతా ఏఅంశంలోనూ తీసుకోకుండా చట్టంఉన్నది. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినటువంటి విలువైన సమయాన్ని వృధా చేయకూడదు అనే బలమైన కారణం చేత, ఆ చట్టం చేయబడినది. కానీ పాలకులు రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి అధికారుల వరకు, ఈ చట్టాన్ని ఏమాత్రం వారు పరిగణనలోకి తీసుకోకుండా విద్యార్థులకు నష్టంచేస్తున్నారు. విద్యారంగంలో బాగా ముందున్న దేశాలలో, విద్యావ్యవస్థను స్వతంత్రంగా ఉంచి, విద్యార్థుల విలువైన బోధనా సమయాన్ని కాపాడగలుగుతున్నారు. అలాంటి పరిస్థితిని మన రాష్ట్రంలో ఉంచినట్లయితే, విద్యార్థులకు పరిపూర్ణమైన బోధన అంది, మంచి విషయ పరిజ్ఞానం గల పౌరులుగా తయారవుతారు. ఇలాంటి పరిస్థితి కల్పించవలసింది కేవలం పాలకులు, ఉన్నతస్థాయి అధికారులు మాత్రమే!*

తరిగోపుల నారాయణస్వామి

రాష్ట్రంలో ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విషయంలో హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కు చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా టీచర్ల పనితీరును అంచనా వేయాలని ఆదేశించింది. దీనికి వీలుగా జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్టీ)ని సంప్రదించి, 6నెలల్లో సూచికలు రూపొందించాలని పేర్కొంది. విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యం కనీస స్థాయిలో లేకపోవడానికి టీచర్లను బాధ్యులను చేయడంవల్ల, దీర్ఘకాలంలో విద్యాప్రమాణాలు పెరుగుతాయని అభిప్రాయపడింది. విద్యాహక్కు చట్టంలోని నిబంధన 25(2)(డీ) ప్రకారం, జవాబుదారీతనం, పనితీరులపై సూచికలు తయారు చేయాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. అలాగే, 25(2) (ఈ) ప్రకారం, ఉపాధ్యాయులు, అధికారుల వ్యవస్థ పనితీరును, నిర్దిష్ట కాలంలో మదింపు చేయాలని తెలిపింది. ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పుఇచ్చింది. విద్యార్థుల అధ్యయన, అభ్యసన సామర్థ్యాన్ని విద్యాహక్కు చట్టం, ఎన్‌సిఈఆర్‌టి, నిబంధనలమేరకు నిర్వహించిన బేస్లైన్, టీఏఆర్ఎల్(టీచింగ్ ఎట్ రైట్ లెవల్ టెస్ట్) ఫలితాలను గత ప్రభుత్వం బహిర్గతం చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ,డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్ పిల్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది ఇంద్రనీలా బాబు వాదనలు వినిపించారు. విద్యార్థులు చదివే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని, ఐదవ తరగతి విద్యార్థి రెండోతరగతి పాఠ్యాంశాన్ని కూడా చదవలేకపోతున్నాడని తెలిపారు. బేస్ లైన్, టీఏఆర్ఎల్ టెస్ట వివరాలను తల్లిదండ్రులకు అందజేయడం లేదన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించాలని స్పష్టం చేసింది. ఇలా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడం మంచిదే,కానీ న్యాయస్థానం కావచ్చు లేదావాజ్యం దాఖలు చేసిన వ్యక్తి కావచ్చు. క్షేత్రస్థాయిలో విద్యాహక్కు చట్టం ప్రకారం, ప్రభుత్వాలు సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి. ఉపాధ్యాయుల నియామకాలు కావచ్చు. ఇతర సౌకర్యాలున్నాయా అనేవిషయం కూడా పరిశీలనలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది. నిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు దాదాపు 12 వేలకు పైబడి ఉన్నాయి. అంటే ఈ పాఠశాలలో ఉన్న ఒకే ఒక ఉపాధ్యాయుడు, ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు బోధన చేయవలసి ఉంటుంది. అనగా ఈ ఉపాధ్యాయుడు విద్యార్థులు ఎందరు అనే విషయం కాకుండా, ఒకటి నుంచి ఐదోతరగతి వరకు అన్నిబోధనాంశాలు అనగా, 18సబ్జెక్టులు ప్రతిరోజుచెబుతూ, మరలా 18వర్క్ బుక్కులు విద్యార్థులతో రాయించి, వాటిని ఏకాగ్రతతో పరిశీలించి, దోషనివారణ చేయించాలి. అనగా ఏకోపాధ్యాయపాఠశాలలో ఉన్న ఒక ఉపాధ్యాయుడు, ప్రతి రోజు 36సబ్జెక్టులకు సంబంధించిన విషయాన్ని పరిశీలించి, బోధించి దోషనివారణచేయించాలి. వీటితోపాటు అదనంగా, బోధనేతర కార్యక్రమాలు కూడా చూడాలి. మరి అలాంటి పాఠశాలల్లో ఫలితాలు ఎలా ఆశిస్తాం? విద్యాహక్కు చట్టం



ఈ విధంగా చెబుతున్నదా? మనం ఆలోచించాలి! అలాగే దాదాపు రాష్ట్రంలో ఉన్న 90శాతం ప్రాథమిక పాఠశాలల్లో, ఇద్దరూ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇలాంటి పాఠశాలల్లో కూడా, ఒక్కొక్క ఉపాధ్యాయునికి టెస్ట్ బుక్స్ వర్క్‌బుక్స్‌ను పరిగణలోనికి తీసుకుంటే, 18పుస్తకాలు బోధించి, రాయించి,దోష నివారణ చేయాలి. వీటితోపాటు బోధనేతర కార్యక్రమాలు అదనం. వాస్తవాన్ని పరిగణలోనికి తీసుకుంటే ఇది సాధ్యమా? అని ఆలోచించాలి. మరి సౌకర్యాల విషయాలకు వస్తే, విద్యా హక్కుచట్టం ప్రకారం,ప్రతి తరగతికి ఒక తరగతి గది ఉండాలి. ప్రధానోపాధ్యాయుని కార్యాలయం కూడా ఉండాలి. దాదాపు 90శాతం ప్రాథమిక పాఠశాలల్లో కేవలం ఒక గది,లేదా రెండుగదులు మాత్రమే ఉన్నాయి. క్రీడా స్థలాల విషయం మరింత విస్మయం కలిగిస్తుంది. కేవలం 10శాతం పాఠశాలలకు మాత్రమే, కనీస స్థాయిలో క్రీడా మైదానాలు ఉన్నాయి. మిగిలిన 90శాతం ప్రాథమిక పాఠశాలలో క్రీడా మైదానాలు లేవు. తాగునీటి సమస్య కూడా ఇంచుమించు ఇదేవిధంగా ఉన్నది. ఇక బోధన విషయాలకు వస్తే, ఉపాధ్యాయులకు బోధన సమయంలో, బోధన చేయించకుండా ఇతర బోధనేతర కార్యక్రమాలు ఇవ్వడం మూలంగా అధికారులే విద్యార్థులకు బోధన అందకుండాచేస్తున్నారు.విలువైన బోధనా సమయంలో, రకరకాల శిక్షణల పేరుతో విద్యార్థులకు బోధన అందకుండా చేస్తున్నారు. అలాగే రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు, అత్యవసర ఆదేశాలంటూ, రకరకాల భోదనేతర పనుల అప్పగిస్తూ, పరోక్షంగా అధికారులే, విద్యార్థులకు బోధన అందకుండా చేస్తున్నారు. మరి ఇలాంటి అసౌకర్యాలకు, ఉపాధ్యాయులని బాధ్యత చేయడం సమంజసం కాదు. పాలకులే విద్యార్థుల విలువైన బోధనా సమయాన్ని కాపాడవలసి ఉంటుంది. వాజ్యం దాఖలుచేసిన వ్యక్తి కావచ్చు, లేదా గౌరవ న్యాయస్థానాలు కావచ్చు, క్షేత్ర స్థాయి వాస్తవాన్ని మదింపు చేసుకోవాలి. ఇలాంటి విద్యార్థులకు నష్టంజరిగే అంశాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగలగాలి. అలాగే పాలకులు మారినప్పుడల్లా, రకరకాల ప్రయోగాలు విద్యావ్యవస్థలో చేస్తున్నారు. ఏదైనా ఒక విధానాన్ని ఎంచుకున్నప్పుడు ఆ విధానం వలన ఫలితాలు రావడానికి, కొన్నిసంవత్సరాల సమయం పడుతుంది. అంత సమయం ఇవ్వకుండా, ప్రతి సంవత్సరం విద్యా వ్యవస్థలో, బోధనకు సంబంధించి రకరకాల పద్ధతులు ప్రవేశపెడుతున్నారు. ఇది విద్యార్థికి ఉపాధ్యాయులకు అనిస్థితిని కలిగిస్తుంది.పాలకుల విద్యావ్యవస్థను స్వతంత్రంగా ఉంచకుండా, ప్రతి కార్యక్రమంలోనూ భాగస్వామ్యం చేయడంవలన,బోధనకు ఆటంకం కలుగుతున్నది.ఇలా ఆటంకం కలగడంవలన, ఉపాధ్యాయుడు ప్రతిభావంతంగా పాఠ్యాంశాలనుసకాలంలో పూర్తి చేయుటకు, ఉపాధ్యాయునికి కష్టతరంగా ఉంటుంది. ఉపాధ్యాయునికి కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేసి,బోధనా అంశములకు మాత్రమే బాధ్యత వహించేటట్లు చేయడం సమసితం. నిజానికి విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రకృతివిపత్తులు, జనాభా సేకరణకు మాత్రమే, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకింద తీసుకోవాలి.మిగతా ఏఅంశంలోనూ తీసుకోకుండా చట్టంఉన్నది. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినటువంటి విలువైన సమయాన్నివృధా చేయకూడదు అనే బలమైన కారణం చేత, ఆ చట్టం చేయబడినది. కానీ పాలకులు రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి అధికారుల వరకు, ఈ చట్టాన్ని ఏ మాత్రం వారు పరిగణనలోకి తీసుకోకుండా విద్యార్థులకు నష్టంచేస్తున్నారు. విద్యారంగంలో బాగా ముందున్న దేశాలలో, విద్యావ్యవస్థను స్వతంత్రంగా ఉంచి, విద్యార్థుల విలువైన బోధనా సమయాన్ని కాపాడగలుగుతున్నారు. అలాంటి పరిస్థితిని మన రాష్ట్రంలో ఉంచినట్లయితే, విద్యార్థులకు పరిపూర్ణమైన బోధన అంది, మంచి విషయ పరిజ్ఞానం గల పౌరులుగా తయారవుతారు. ఇలాంటి పరిస్థితి కల్పించవలసింది కేవలం పాలకులు, ఉన్నత స్థాయి అధికారులు మాత్రమే! ●

# మానవ శాస్త్ర పరిశోధకులు పెరగాలి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇటీవల ప్రాధాన్యతను సంతరించుకున్న మానవ శాస్త్రం (ఆంత్రపాలజీ) ముఖ్యంగా హ్యూమానిటీ లేదా మానవత్వం గురించి చర్చించే శాస్త్రంగా గుర్తించబడింది. మానవ శాస్త్రం పరిధిలో మానవ ప్రవర్తన, మానవ జీవశాస్త్రం, సంస్కృతి, మానవ సమాజం, భాషాశాస్త్రం లాంటి ప్రధాన అంశాలు వస్తాయి. మానవ జాతిని లోతుగా అర్థం చేసుకోవడం, ఆ పరిజ్ఞానాన్ని విశ్లేషించుకోవడం, మానవశాస్త్ర విజ్ఞానాన్ని అందరికీ అందుబాటులో ఉంచటం, పరిశోధనలు కొనసాగించడం, వివిధ మానవ జాతుల సంస్కృతులను అవగాహన పరచడం జరుగుతున్నది. మానవశాస్త్రం పట్ల సామాన్య ప్రజల్లో అవగాహన తక్కువగా ఉన్నందున, దానిని బహుళ ప్రచారంలోకి తీసుకురావడానికి 2015లో అమెరికన్ ఆంత్రపాలోజికల్ సొసైటీ చొరవతో ప్రతి ఫిబ్రవరి మాసం 3వ గురువారం రోజున, అనగా 20 ఫిబ్రవరి 2025న ప్రపంచ మానవ శాస్త్ర దినోత్సవం" లేదా వరల్డ్ ఆంత్రపాలజీ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ మానవ శాస్త్ర దినం2025 ఇతివృత్తంగా భవిష్యత్తు మన ముందుంది. అది సమానంగా పంపిణీ జరగలేదు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. ఈ వేదికగా మానవత్వం, మానవ జాతి, సంస్కృతి, మానవ సమాజం లాంటి అంశాల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇటీవలే పుంజుకున్న మానవ



శాస్త్రం లోతులను చూసే ప్రయత్నాలు చేస్తున్న మానవ శాస్త్రవేత్తల అభిప్రాయాలను శ్రద్ధగా వినడం, మానవ జీవితాల వైవిధ్యాలను అర్థం చేసుకోవటం, ఈ రంగంలో ఎదురవుతున్న ప్రపంచ సవాళ్లను అధిగమించే ప్రయత్నాలు చేయడం కొనసాగు తోంది. సమాజ ప్రతికూల తలను ఎదిరించి మానవ శాస్త్రం పట్ల లోతైన పరిశోధనలు చేసి పలు ఆసక్తికర మానవ శాస్త్ర అంశాలను బయట పెట్టిన ఫ్రాంజ్ బోయిస్‌ను మానవ శాస్త్ర పితామహుడు"గా పిలవడం జరుగుతున్నది. మానవ పరిణామం,నిర్మాణం,విధులు, సంస్కృతులు, సాపేక్షత అనే ఐదు భావనల మీద ఆధారపడిన మానవ శాస్త్రం పటిల అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడిన ప్రపంచ మానవ శాస్త్ర దినం" రోజున విద్యాలయాలు, మ్యూజియమ్‌ల సందర్శన, యూనివర్సిటీల్లో సదస్సులు, చర్చలు, కార్యశాలలు లాంటివి నిర్వహిస్తూ మానవ శాస్త్ర కనీస పరిజ్ఞానాన్ని కల్పించవచ్చని తెలుసుకోవాలి. మానవ శాస్త్రం లోతులను మనకు పరిచయం చేస్తున్న పరిశోధకు లను ప్రోత్సహించడం, సన్మానించడం ఈ వేదికగా నిర్వహించవచ్చు. ఈ రోజున అవగాహన కల్పించడానికి ఆంత్రోడే, ఆంత్రపాలజీడే లాంటి హాష్‌ట్యాగులతో సోషల్ మీడియాలో ప్రచారం చెయవచ్చు. ●

# రూపాయి క్షీణతను నియంత్రించగలమా?

డాక్టర్. పి.ఎస్.చారి

గతకొన్నినెలలుగా రూపాయి విలువ హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ఫిబ్రవరి10, 2025న డాలర్‌తో పోలిస్తే రూపాయి 87.43కనిష్ట స్థాయికి చేరుకుంది. ఇలా ఎందుకు జరుగుతోంది? రూపాయి విలువ రెండురకాలుగా పడిపోతుంది.ఒకటి రూపాయి విలువ తగ్గించడం. ఇది ఇతర కరెన్సీలకు వ్యతిరేకంగా రూపాయి అధికారిక మారకపు రేటులో ఉద్దేశపూర్వకంగా తగ్గుదల. ఇది 1949, 1966, 1991 సంవత్సరాలలో మూడు సందర్భాలలో జరిగింది. మరొకటి అంతర్జాతీయ వ్యాపారంలో హెచ్చుతగ్గుల కారణంగా డాలర్‌తో రూపాయి విలువ క్షీణించడం. ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గుదల. ఇది రూపాయిక్షీణతను ఇది సూచిస్తుంది. భారత రూపాయి విలువ ఇప్పుడు ఎందుకుపడిపోతోంది? రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ పాలస్తీనాయుద్ధం, పెరుగుతున్న ముడిచమురు ధరలు, ఈక్విటీల అమ్మకం, డాలర్ ప్రవాహం. ద్రవ్యవిధానాన్ని కఠినతరం చేయడానికి ఆర్‌బిఐ చర్యలు ప్రపంచ ఆర్థిక పరిస్థితులను కఠినతరం చేయడం వంటి ప్రపంచ కారకాలు దీనికి ప్రధానకారణాలు. చరిత్రలో కొన్నేళ్లుగా డాలర్‌తో రూపాయి మారకంవిలువ హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉంది. 1947లో రూపాయిడాలర్ రేటు రూ.3.30,1966లోరూ.7.50,1995 నాటికి రూ.32.4. 2022లో డాలర్‌కు రూ.82.14 గాఉంది. పాకిస్థాన్, చైనాలతో యుద్ధాలు, విదేశీ రుణాలు అవసరమయ్యే పంచవర్ష ప్రణాళికలు, రాజకీయ అస్థిరత, చమురు ధరలు వంటి అనేక కారణాలవల్ల రూపాయి విలువ పడిపోయింది. అమెరికా చైనామధ్య కొనసాగుతున్న వాణిజ్యయుద్ధం, ఇరాన్ పైన ఆంక్షలు, చమురు ధరల్లో మరింత అస్థిరత రూపాయి విలువను పరీక్షిస్తూనే ఉన్నాయి.రూపాయి క్షీణతప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే, భారతీయ రిజర్వు బ్యాంక్‌కు ఇది రెండువైపులా కత్తిలాంటిది. అనుకూలతవైపు, బలహీనమైన రూపాయి సిద్ధాంతపరంగా భారతదేశ ఎగుమతులను పెంచడం, భారతదేశానికి ప్రయాణాన్ని చౌకగా చేయడం వంటి కొన్ని సానుకూల అంశాలను కలిగి ఉంది. స్థానిక పరిశ్రమ ప్రయోజనం పొందవచ్చు.విదేశాలలో పనిచేసే వ్యక్తులుతమ స్వదేశానికి తిరిగి డబ్బుపంపడం ద్వారా మరింత సంపాదించవచ్చు. ఇది మరింత ఎగుమతి చేయడం ద్వారా కరెంట్ ఖాతాలోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రతికూలతలో, ద్రవ్యోల్బణం ప్రమాదం కూడాఉంది. ఎక్కువ కాలం వడ్డీరేట్లను రికార్డుస్థాయిలో ఉంచడం సెంట్రల్ బ్యాంక్‌కు కష్టతరం చేస్తుంది. ఎందుకంటే భారతదేశం తన దేశీయ చమురు అవసరాలలో మూడింట రెండువంతుల కంటే ఎక్కువ దిగుమతుల ద్వారా తీర్చుకుంటుంది. బలహీన కరెన్సీ దిగుమతి చేసుకున్న తినదగిన నూనె(ఎడిబుల్ ఆయిల్)ధరలను మరింత పెంచుతుంది. ఇది అధిక ఆహార ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది.రూపాయి కొనుగోలు శక్తిపడిపోవడం, అధిక చెల్లింపుల కారణంగా దేశం కరెంట్ ఖాతా లోటు పెరుగుతుంది. విదేశీ ప్రయాణం,విదేశీ విద్య ఖరీదైపోతుంది.విదేశీరుణం తదితరాలపై వడ్డీభారం పెరుగుతుంది. భారత ఆర్థికవ్యవస్థపై ప్రభావం 2024లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ దాదాపు3శాతం పతనం తర్వాత దేశీయ యూనిట్‌లో తీవ్ర తగ్గుదల వచ్చింది, ఇది ఆసియా కరెన్సీలలో కనిష్టస్థాయి పతనంగా నిలిచింది. జనవరి 1, 2024న, గ్రీన్ బ్యాక్‌తో పోలిస్తే రూపాయి 83.21 వద్ద ఉంది. నోమురా సంస్థ 2025 మధ్యలో డాలర్‌తోపోలిస్తే రూ. 87కి పడిపోతుందని అంచనావేసింది.



విశ్లేషణాత్మక అంచనాల ప్రకారం,2025 చివరి నాటికి డాలర్‌తో పోలిస్తే రూపాయి 89.1037కి, 2029 చివరినాటికి 101.5491గా ఉంటుందని అంచనా. వాణిజ్య లోటు, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు వెనక్కి తగ్గడం, యుఎస్ డాలర్‌ఇండెక్స్ బలపడటం వంటి కారణాల వల్ల సమీపకాలంలో రూపాయి డాలర్ మారకపు విలువ అస్థిరంగా ఉంటుందని కూడా అంచనా. యుఎస్ఫ్రేటు పెంపు భౌగోళిక రాజకీయ అనిశ్చితి మధ్యడాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి బలహీనపడవచ్చని యుఎస్‌సెంట్రల్‌బ్యాంకు అంచనావేసింది. సాధారణంగా, నికర ఎగుమతి దారులు తమ డాలర్లకు ఎక్కువ రూపాయలను అందుకుంటారు. కాబట్టి నికర దిగుమతిదారులు దిగుమతుల కోసం డాలర్లను కొనుగోలు చేయడానికి ఎక్కువ చెల్లించాలి. పెద్ద మొత్తంలో విదేశీ అప్పులున్న వారు కూడా వడ్డీఖర్చులను రూపాయిలోచూస్తారు. తరుగుదల ఆర్థిక వ్యవస్థలో ఇలా కొన్ని పరిణామాలకు దారితీస్తుంది. భారత దేశం 2024 ఆర్థిక సంవత్సరంలో సుమారు 723బిలియన్ భారతీయ రూపాయల విలువైన మందులు, ఔషధాలను యునైటెడ్ స్టేట్స్‌కు ఎగుమతి చేసింది. ఈ రంగం ఎగుమతులలో అత్యధిక విలువను సాధించింది. నికర ఎగుమతి దారుగా ఉన్న టెక్స్‌టైల్ పరిశ్రమ బలహీనమైన రూపాయి నుండి ప్రయోజనం పొందుతుంది. అయితే రాబోయే ఆర్డర్‌లలో వినియోగదారులు సవరించిన రేట్లను డిమాండ్ చేయడం వల్ల లాభాలు స్వల్పకాలికంగా ఉండవచ్చని పరిశ్రమవర్గాలు చెబుతున్నాయి. రత్నాలు, ఆభరణాల రంగం విషయానికొస్తే, రూపాయివిలువ క్షీణించడం దాని యూనిట్లకు ఖర్చు ప్రయోజనాన్ని ఇస్తోంది. సమాచారం సాంకేతికత సేవలు పరిశ్రమ యునైటెడ్ స్టేట్స్‌రాబడులకు 50 శాతం కంటే ఎక్కువ దోహదపడుతుంది. ఇదికాకుండా క్షీణిస్తున్న రూపాయి అతిపెద్ద లబ్ధిదారులలో ఒకటిగా ఉంటుంది. గార్మెంట్ రంగం లాభాల్లో ప్రతి 1శాతం పతనానికి, లాభాలు 0.25 0.5శాతం పెరుగుతాయి. భారతదేశ తేయాకు ఎగుమతులు 510శాతం పెరుగుతాయని అంచనా. పెట్రోలియం ఉత్పత్తులు, సేంద్రియ రసాయనాలు, ఆటోమొబైల్స్ యంత్రాలు భారతదేశం ప్రధాన ఎగుమతి వస్తువులైతే, ప్రపంచంలో భారతీయ తేయాకు పోటీతత్వాన్ని పెంచడం మరింత ఎగుమతులను ప్రోత్సహిస్తుంది. అధిక దిగుమతులు, సరఫరా కొరత కారణంగా పెరుగుతున్న వస్తువులధరలతో, ఎగుమతిదారులకు ఉత్పత్తివ్యయం పెరుగుతుంది, ఇదివారిలాభాలను ప్రభావితం చేస్తుంది. డొనాల్ట్‌ట్రంప్‌హయాంలోబలహీనమైన ఆదాయాలు,డాలర్‌ను బలోపేతంచేయడం, టారిఫ్‌విధానాల గురించి ఆందోళనల కారణంగా విదేశీ పెట్టుబడిదారులు జనవరి 10వరకు భారతీయఈక్విటీల నుండి రూ.22,194 కోట్లను ఉపసంహరించుకున్నారు. యునైటెడ్ స్టేట్స్ డాలర్స్‌కి వ్యతిరేకంగా భారత రూపాయి క్షీణత కారణంగా,భారతదేశం ముడిచమురు దిగుమతిబిల్లు ఎనిమిది నుండి తొమ్మిదిశాతం పెరుగుతుందని పెట్టుబడిసమాచారం క్రెడిట్‌రేటింగ్ ఏజెన్సీ నివేదికతెలిపింది. ఫారెక్స్‌మార్కెట్‌లో ఆర్‌బిఐ భారీ జోక్యాన్ని ప్రతిబింబిస్తూ, ఫిబ్రవరి1,2025 నాటికి దేశ విదేశీ మారక నిల్వలు51.52బిలియన్ డాలర్లు తగ్గి 630.607 బిలియన్ డాలర్లు పడిపోయాయి.తగ్గిన మూలధన ప్రవాహం, విస్తృతమైన వాణిజ్య లోటు,భారతదేశంలో ఆర్థికవృద్ధి మందగించడం వల్ల రూపాయి క్షీణత మరింత తీవ్రమవుతుంది. డాలర్‌తో ఇతర కరెన్సీలు అమెరికా డాలర్‌తోపోలిస్తే అనేక కరెన్సీలు హెచ్చుతగ్గులకులోనవుతున్నాయి. తత్ఫలితంగా, భారతదేశంతో సహా వివిధ అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థల నుండి విదేశీ మూలధన ప్రవాహం వారి దేశీయ కరెన్సీలపై ఒత్తిడితెచ్చింది. యూరో, బ్రిటిష్‌పౌండ్, జపనీస్ ఇతర ప్రధాన ప్రపంచ కరెన్సీల కంటే యుఎస్డాలర్‌తో రూపాయి క్షీణత తక్కువగా ఉంది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూపాయి బలపడు తున్న యుఎస్డాలర్‌తో మాత్రమే క్షీ ణించిందని, ఇతర బల మైన స్థూల అంశాలతో పోలిస్తే స్థిరంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం, ప్రపంచంలోని కరెన్సీ నిల్వలలో 61శాతం కంటే ఎక్కువ డాలర్లలో ఉన్నాయి. ●

20-2Pg5.qxd:20-2Pg5.qxd 1/1/02 5:52 AM Page 1



# టారిఫ్‌లలో మినహాయింపులు ఇవ్వలేం..



## ప్రధాని మోడీకి స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

## సుంకాలలో ట్రంప్‌ను సమర్ధించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని తాను మోడీతో వెల్లడించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. వీరిద్దరి మధ్య ఇటీవల జరిగిన మీటింగ్‌లో టారిఫ్‌ల గురించి ఆసక్తికర చర్చనడిచింది. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ నేడు వెల్లడించారు. బిలియ నీర్ మిత్రుడు ఎలాన్ మస్క్‌తో కలిసి ఆయన నేడు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ మనం ఇక్కడ ఏం చేయబోతున్నాం, పరస్పరం పన్నులు విధించుకోబోతున్నామని నేను ఇటీవల మోడీకి చెప్పాను. మీరు ఎంత ఛార్జి చేస్తే నేనూ అంతే విధిస్తా. ఇంతలో ఆయన ఏదో చెప్పయారు. వద్దు, వద్దు నేను దానిని ఇష్టపడను. మీరు ఎంత ఛార్జి చేస్తే నేను అంతే విధిస్తాను అని స్పష్టంగా చెప్పాను. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వాటిపై అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఉంది. ముఖ్యంగా ఆటో మొబైల్ రంగంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై దాదాపు 100 శాతం సుంకాలను విధిస్తుంది. తాజాగా సమావేశంలో ట్రంప్ పక్కనే కూర్చొన్న మస్క్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అవును. ఆటో దిగుమతులపై 100 శాతం పన్ను విధిస్తుంది అని ట్రంప్ వ్యాఖ్యలను సమర్ధించారు. దీనికి మరోసారి ట్రంప్ స్పందిస్తూ అవి చాలాచిన్నవి. వాటిని మించిన సుంకాలు విధిస్తుంది. ఇతరులు కూడా అంతే. నేను 25 శాతం పన్నులు విధిస్తే అబ్బో అంత భయంకరంగానా అని అంటారు. అందుకే నేను ఆ మాట ఇక అనను. వారెంత విధిస్తే మనమూ అంతే ఛార్జి చేస్తాం. నాతో ఎవరూ వాదించలేరు. అప్పుడే వారు సుంకాలను నిలిపివేస్తారు అని వివరించారు. పన్ను విషయంలో భారత్‌ను ట్రంప్ తప్పుపట్టడం ఇదే తొలిసారి కాదు. తన తొలి విడత పాలన సమయంలో కూడా ఇండియన్ టారిఫ్ కింగ్ అని వ్యాఖ్యానించేవారు. ఈ సందర్భంగా భారత్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెంచేందుకు అమెరికా డబ్బులు ఇవ్వడంపై కూడా ట్రంప్ స్పందించారు. న్యూఢిల్లీ వద్ద చాలా సొమ్ము ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న దేశాల్లో అది ఒకటిగా అభివర్ణించారు.

తనకు భారత ప్రజలు, ఆ దేశ ప్రధాని పట్ల చాలా గౌరవం ఉందన్నారు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా? మరి మనదేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉందని ట్రంప్ ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఇటీవల వాషింగ్టన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా భారత్, అమెరికా వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతోపాటు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు.



# సంగమం నీరు తాగేందుకు సరైనదే!

## అసెంబ్లీలో సిఎం యోగి ఆదిత్యనాథ్

**లక్నో, ఫిబ్రవరి 19:** త్రివేణి సంగమంలో నీటిలో ఫేకాల్ బ్యాక్టీరియా ఉందని, కోలిఫామ్ పూర్తి స్థాయిలో ఉన్నందున తాగేందుకు ఎట్టిపరిస్థితుల్లోను పనికిరాదన్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఖండించారు. మహాకుంభ్ లోని వివిధ ప్రాంతాల్లోని గంగా యమున సరస్వతి త్రివేణి సంగమం నీటిపై దుష్ప్రచారం తగదని అన్నారు. ఎలాంటి కలుషిత జలాలు కావని తాగేందుకు పనికిరావనడం కేవలం దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో బ్యాక్టీరియా ప్రచారంపై సిఎం యోగి స్పందించారు. అంతకుముందే నేషనల్‌గ్రీన్ ట్రిబ్యునల్ పూర్తిస్థాయిలో కోలిఫామ్, ఫేకాల్ బ్యాక్టీరియా ఉన్నందున తాగేందుకు సంగమం నీళ్లపనికిరావని ప్రకటించింది. శుద్ధిచేయని మురుగుజలాలను గంగా యమునా నదుల్లోకి వదిలిపెడుతున్నారన్న పిటిషన్లను విచారించిన ఎన్జీటీ తాగేందుకు పనికిరావని వెల్లడించడంపై సిఎం యోగి ఖండించారు. కేంద్ర కాలుష్య నివారణ మండలి నివేదికను ఎన్జీటీకి అందచేసింది. గతనెల 12,13 తేదీల్లో చేసిన సర్వేలో ఈ జలాలు కనీసం స్నానంచేసేందుకు సైతం పనికిరావని, తాగేందకు అసలే పనికి రావని కాలుష్య జలాలని వెల్లడించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వీటిపై స్పందిస్తూ కొందరు వీటిపై దుష్ప్రచారంచేస్తున్నారని, 56.25 కోట్లమంది నేటికి పుణ్యస్నానాలుచేసారని ఇలాంటి నిరాధార ఆరోపణలు తగదని సనతాన ధర్మం, గంగా మాత, భారత్ లేదా మహాకుంభ్‌పై దుష్ప్రచారాలు మానుకోవాలని 56 కోట్లమంది భక్తుల నమ్మకాలను వంచించినట్లే అవుతుందని ఆయన అన్నారు.

తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమ ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం శక్తి వంచనలేకుండా సాయం చేస్తుందని అన్నారు. ఈసంఘటనను రాజకీయం చేయడం తగదని అన్నారు. మహాకుంభ్ ప్రారంభంనుంచే రాజకీయాలు ప్రారంభించారని అన్ని పార్టీలతో చర్చించామని, సలహాలు సూచనలు కూడా తీసుకున్నామని చెప్పారు. అయితే మీరు మాత్రం సభను ముందుకు నడిపించేందుకు ఇష్టంలేదన్నట్లుగా ఉన్నారని మండిపడ్డారు. కొందరు ఫాల్తూ కుంభ్ అని, మహాకుంభ్‌పై ఇంతపెద్ద మొత్తం ఎందుకు ఖర్చుచేసారని ఒకరు, మృత్యుకుంభ్ అని మరొకరు ఇలా అన్‌పార్లమెంటరీ పదజాలంతో పోస్టులు పెడుతున్నారని ఎంతమాత్రం తగదని యోగి అన్నారు.



# గగన్‌యాన్-జి1 కోసం సి32 దశ మోటార్ ఇంజన్ సిద్ధం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఇస్రో గగన్‌యాన్ ప్రయోగంకోసం ముందస్తు పరీక్షలు ఒక్కొక్కటి పూర్తి చేస్తోంది. ఈ ప్రాజెక్టులో కీలకమైన క్రయోజనిక్ దశను మరింత అభివృద్ధి చేసినట్లు ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. ఇంతకు ముందు సి25 దశగా ఉన్న ఈ కీలక దశను సి32గా మరింత అభివృద్ధి చేసింది. గగన్ యాన్‌కు సంబంధించి ముందస్తు మానవ రహిత ప్రయోగాల్లో కూడా సి32 దశను ఉపయోగిస్తారు. గతంలో ఎల్‌విఎం3లో సి25ను ఉపయోగించే వారు. అంటే అందులో 25 టన్నుల క్రయోజనిక్ ఇంజన్‌ను వాడుతున్నారు. ఇప్పుడు ఏడు టన్నుల అధిక బరువుతో సి32 పేరుతో ఈ మూడవ దశను అభివృద్ధి చేశారు. హెచ్ ఎల్‌విఎం3లోని అన్ని దశలను మిగిలిన సాంకేతిక వ్యవస్థలను ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుపోతున్న శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుంచి త్వరలోనే మానవ రహిత ప్రయోగానికి సిద్ధమవుతున్నారు.

# మృత్యుకుంభ్ విమర్శలపై అసెంబ్లీలో సిఎం యోగి వివరణ



**నేటికి 56.25 కోట్ల మంది పుణ్యస్నానాలు చేసారని వెల్లడి**

**మమతా బెనర్జీ మృత్యుకుంభ్ వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు**

**బెనర్జీ వ్యాఖ్యలకు పరోక్ష మద్దతుపలికిన ఉత్తరాఖండ్ మఠాధిపతి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** మహాకుంభ్ కాదు అది మృత్యుకుంభ్ అంటూ పశ్చిమ బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీచేసిన విమర్శలకు ఉత్తరాఖండ్ మఠాధిపతినుంచి మద్దతు లభించింది. మహాకుంభ్‌ను ఆరాధిస్తాం, పవిత్ర గంగామాతను గౌరవిస్తా. ఎలాంటిప్రణాళిక లేదు. ఇప్పటివరకూ ఎన్ని మృతదేహాలు రికవరీచేసారు. ఇది మహాకుంభ్‌కాదు మృత్యుకుంభ్ అని మమతా బెనర్జీ విమర్శించారు. అయితే బిజెపి కేడర్, కేంద్రంలోని నాయకులు కూడా మమతా బెనర్జీ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ మఠ్ శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద్ సరస్వతి మహరాజ్ మాత్రం బెనర్జీ వ్యాఖ్యలను సమర్ధిస్తూ వ్యాఖ్యలు చేసారు. మహాకుంభ్ నిర్వాహకులకు ప్రణాళిక లేదని, రద్దీనిర్వహణ, పర్యవేక్షణ ప్రక్రియ లేకపోవడంవల్లనే ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకుందని అన్నారు. మమతా వ్యాఖ్యలకు ప్రత్యక్షంగా మద్దతివ్వనప్పటికీ ఆమెచేసిన వ్యాఖ్యలకు సానుకూలంగానే ఉత్తరాఖండ్ మఠాధిపతి వ్యాఖ్యలుచేసారు. 300 కిలోమీటర్లవరకూ ట్రాఫిక్ జామ్ ఉందని ఇది యాజమాన్య లోపం కాక మరేమిటి? 25నుంచి 30 కిలోమీటర్లు తమ లగేజితో నడిచి వెళ్లాల్సి వచ్చింది. మురుగునీరుతో కలిసి పవిత్రస్నానంచేసే జలాలు కలుషితం అయ్యాయి. శాస్త్రవేత్తలు కూడా ఫేకాల్ బ్యాక్టీరియా ఉందని తాగేందుకు కూడా పనికిరాదని చెపుతున్నారని జగద్గురు గుర్తుచేసారు. మురునీరువచ్చే కాలువలను మళ్లించాల్సి ఉందని దీనితోప్రజలకు స్వచ్ఛమైన నీరు లభిస్తుందని, 12 ఏళ్లక్రితం మహాకుంభ్ జరిగిందని, మళ్లీ 12 ఏళ్లకు వస్తుందని ఈలోపు మీరు ఎందుకు సరైన చర్యలు తీసుకోలేకపోతున్నారని జగద్గురు కుంభ్ నిర్వాహకులను ప్రశ్నించారు. పరిమిత విస్తీర్ణంలో లెక్కకుమించిన జనాభాను ఎలా అనుమతిస్తారని, అందువల్లనే రద్దీపర్యవేక్షణ, నియంత్రణ, ఆతిథ్య ఏర్పాట్లు లేకపోవడంవల్లనే దుర్ఘటనలు జరిగాయని, ఈపరిస్థితుల్లో వివిధ పేర్లతో పలువురు విమర్శించినా వాటిని మనం వ్యతిరేకించలేమని స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి అన్నారు. బిజెపి జాతీయ ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ మమతా బెనర్జీ సనాతన ధర్మం, హిందువుల పట్ల ద్వేషం వ్యక్తపరిచారని అన్నారు. ఇండియాకూటమి నాయకులు కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్‌లకు హిందువులపైనా, సనాతన ధర్మంపైనా విద్వేషం పేరుకుపోయిందని అన్నారు. స్వామి జితేంద్రానంద్ సరస్వతి మాట్లాడుతూ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఒడిశా ఇతర ప్రాంతాలనుంచి వెల్లువలా హిందువులు రావడంతో మమతా బెనర్జీకి అసహనం పెరిగిపోయిందని అన్నారు. బెంగాల్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికలు మమతాకు మృత్యుకుంభ్ లాంటివేనని గుర్తుంచుకోవాలని స్వామి జితేంద్రానంద్ సరస్వతి అన్నారు.

**మమతా వ్యాఖ్యలపై సిఎంయోగి ధ్వజం**

ఇదిలా ఉంటే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై యోగి ఆదిత్యనాథ్ వివరణ ఇస్తూనే బెనర్జీ వ్యాఖ్యలను నిశితంగా విమర్శించారు. మృత్యుకుంభ్ అని పేర్కొనడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. నేటికి 56.25 కోట్లమంది మహాకుంభ్‌లో పవిత్రస్నానాలు ఆచరించారని, త్రివేణిసంగమంలో ఫేకాల్ బ్యాక్టీరియా ఉన్నదనడం కూడా వాస్తవం కాదని గతనెల 29 సంఘటన దురదృష్టకరమని బాధితులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని వారికి పూర్తి భరోసా కల్పిస్తామని అన్నారు. విపక్షాలుచేస్తున్న వ్యాఖ్యలు ఇప్పటివరకూ పుణ్యస్నానం ఆచరించిన 56 కోట్లమంది భక్తులను అవమానించినట్లేనని అన్నారు. మహాకుంభ్ సంఘటన రాజకీయం చేయడం తగదని ఈశతాబ్దంలో మహాకుంభ్ వంటి పవిత్రవేడుకను నిర్వహించడం రాష్ట్రబిజెపి ప్రభుత్వానికి కలిసివచ్చిన అదృష్టం అన్నారు.

# యుపి జైళ్లలోని ఖైదీలకూ సంగమం పుణ్యస్నానాలు

## పవిత్రజలాలను జైళ్లకు తీసుకెళ్లి ఖైదీలకు ఛాన్స్ ఇస్తామన్న మంత్రి

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 19:** కుంభమేళాలో పవిత్రస్నానం చేయాలనుకుంటున్న ఖైదీలకోసం ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లుచేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 75 జైళ్లలోని 90వేలకు పైగా ఉన్న ఖైదీలకు గంగా జలాలతో స్నానం చేసే అవకాశం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలోని పవిత్రజలాలను సేకరించి ఈనెల 21న ఆయా జైళ్లకు తీసుకువెళతామని అధికారులుచెప్పారు. జైళ్లలో ఉన్న నీటితో గంగాజలాలను మిశ్రమం చేసి పవిత్రస్నానాలకు అవకాశం ఇస్తామన్నారు. ఆతర్వాత పూజలు, ఇతర క్రతువులు చేసేందుకు కూడా ఏర్పాట్లుచేస్తున్నట్లు జైళ్లశాఖమంత్రి దారాసింగ్ చౌహాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో తానుకూడా పాల్గొంటానని తెలిపారు. కుంభ్ మేళాలో పాల్గొనాలనుకునేఖైదీలకోసం చరిత్రలో తొలిసారి ఇలాంటి కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామన్నారు. కాగా ఇప్పటివరకూ మహాకుంభ్ నగర్‌లో 56.25 కోట్లమంది పుణ్యస్నానాలు చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలోనే ప్రకటించారు.

# అధ్యక్ష ఎన్నికల సర్వేలో జెలెన్‌స్కీకి 57% రేటింగ్!



**క్యీవ్, ఫిబ్రవరి 19:** ఉక్రెయిన్‌లో అధ్యక్ష ఎన్నికలంటూ నిర్వహిస్తే ప్రస్తుత అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీకి 57శాతం ఆమోదం లభించినట్లు పోల్ సర్వేలు వెల్లడించాయి. బుధవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ జెలెన్‌స్కీ రేటింగ్ కేవలం నాలుగుశాతం మాత్రమేనని చెప్పిన వెంటనే బయటకు వచ్చిన ఈ పోల్‌షర్వే నివేదికలో జెలెన్‌స్కీకి 57శాం ఆమోదం లభించింది. క్యీవ్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషియాలజీ ఆధ్వర్యంలో వెయ్యిమందిని ఫోన్ సర్వేచేసారు. ఈ సర్వేలో స్పందించిన వారు జెలెన్‌స్కీకే మద్దతుపలికారు. 37శాతం మంది ప్రతికూలంగా స్పందించగా మిగిలివారు ఎటూ తేల్చలేకపోయారు. గత డిసెంబరులో నిర్వహించినపోల్ సర్వేకంటే ఐదుశాతం ఎక్కువ మద్దతును జెలెన్‌స్కీ సాధించగలిగారు.

మిలిటరీ సైనిక చర్యలు కొనసాగుతున్నా, రష్యా దండయాత్రను ధీరోధాత్తంగా ఎదుర్కొనడం పట్ల ఉక్రెయిన్ ప్రజలు జెలెన్‌స్కీని కొనియాడుతున్నారు. 2022 మార్చిలో అయితే ఉక్రెయిన్ అధ్యక్షుడికి రేటింగ్ 90శాతంవరకూ పెరిగింది. రష్యా దండయాత్ర చేస్తునప్పటికీ ఈ సోషియాలజీ సంస్థనిర్వహించిసర్వేలో జెలెన్‌స్కీ అత్యున్నతస్థాయి రేటింగ్ పొందారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ జెలెన్‌స్కీ ఆదేశానికి సరైన అధ్యక్షుడు కాదనిచేసిన వ్యాఖ్యలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఈసర్వే చెక్‌పెట్టినట్లయింది.

అయితే ఉక్రెయిన్ వాసులు మాత్రంయుద్ధంముగిసిన తర్వాత మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు. తన రేటింగ్ తగ్గిపోయిందని డొనాల్డ్ ట్రంప్‌చేసిన వ్యాఖ్యలపైనా జెలెన్‌స్కీ స్పందించారు. డొనాల్డ్‌ట్రంప్‌పై రష్యా అధ్యక్షుడు పుతిన్‌ప్రభావం ఉందని అన్నారు. పుతిన్ ఇచ్చే తప్పుడు సమాచారంపైనే స్పందిస్తున్నారని జెలెన్‌స్కీ రాజధాని క్యీవ్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ట్రంప్ చెపుతున్న గణాంకాలు రష్యానుంచి వచ్చినవేనని అన్నారు. యుద్ధవిరమణకు జరుగుతున్న చర్చల్లో ఉక్రెయిన్ లేకుండా రష్యాతో చర్చలేమిటని యూరోపియన్ దేశాలు కూడా అమెరికాపై మండిపడుతున్నాయి.

# ఢిల్లీ పోలీసులను అరెస్టు చేసిన యుపి పోలీస్

**లక్నో, ఫిబ్రవరి 19:** ఒక మోసం కేసులో దర్యాప్తు కోసం ఉత్తరప్రదేశ్‌కు చేరిన ఢిల్లీపోలీసులను యుపి పోలీసులు అరెస్టుచేసారు. ఈకేసులో ఇద్దరు యూపికానిస్టేబుళ్లతోపాటు మరో వ్యక్తిని ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం తెలిసిన యుపి పోలీసులు రంగంలోకి దిగారు. ఢిల్లీ పోలీస్‌బృందాన్ని అడ్డుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. రూ.1.5 కోట్లమోసం కేసులో దర్యాప్తుకోసం ఢిల్లీపోలీసులు యుపిలోని లలిత్‌పూర్‌కు చేరుకున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా లలిత్‌పూర్‌స్టేషన్‌లోకి వెళ్లారు. యుపికి చెందిన పోలీస్‌కానిస్టేబుల్స్ విశ్వజీత్, సచిన్ అవస్థిని వారి క్వార్టర్లనుంచి అదుపులోకితీసుకోగా మరో నిందితుడు బిక్కీరాజాను ఆతడి ఇంటినుంచి తెచ్చి అరెస్టుచేసారు. లలిత్‌పూర్ పోలీసులకు సమాచారం తెలిసి ఢిల్లీబృందాన్ని మార్గమధ్యంలో అడ్డుకున్నారు. ఢిల్లీపోలీస్ ఇన్‌స్పెక్టర్ దర్శన్‌సింగ్‌తో సహా ఆపోలీస్‌బృందాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి లిఖితపూర్వక ఉత్తర్వులు అధికారిక అనుమతి లేకుండాపోలీస్ కానిస్టేబుల్స్‌ను అరెస్టుచేయడంపై రోజంతా విచారణజరిపారు. చివరకు క్షమాపణలు చెప్పిన తర్వాత ఢిల్లీపోలీస్ బృందాన్ని విడిచిపెట్టారు.

# రెండు గంటల్లో 3వేల టిక్కెట్లు ఎలా ఇచ్చారు?



## పరిమితికిమించి ఎందుకు టిక్కెట్లు అమ్మారు?

## రైల్వే, కేంద్రంపై ప్రశ్నలు కురిపించిన హైకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** అంతపెద్దరద్దీ ఉన్న స్టేషన్‌లో ప్రణాళికాబద్ధంగా టికెట్లను ఇవ్వకుండా ఎందుకు అదనంగా టికెట్లు మితిమీరి పరిమితికిమించి ఇచ్చారని ఢిల్లీ హైకోర్టు కేంద్రం, రైల్వేశాఖలపై ప్రశ్నల వర్షం కురిపించింది. చీఫ్‌జస్టిస్ డికె ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్‌రావు గేదెల నేతృత్వంలోని బెంచ్ ప్రజాప్రయోజన వ్యాజ్యం పిటిషన్ విచారణచేస్తూ రైల్వేల్లో భద్రతా చర్యలు కొరవడటం వల్లనే ఇలాంటి విషాదకర సంఘటనలు జరుగుతున్నాయని, రైల్వే చట్టాన్ని ఎందుకు ప్రయోగించలేదని ప్రశ్నించారు. ఈ చట్టం ప్రకారం పరిమితికి మించి ఒక కోచ్‌లో ప్రయాణాలుచేస్తే ఆరునెలల జైలు విధించాలని ఉందని, ఇదే నిబంధన సెక్షన్ 147 ప్రకారం వెయ్యిరూపాయల జరిమానా కూడా విధించాలని అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైల్వేచట్టం అమలుచేసారనటానికి మీవద్ద ఆధారాలేమి ఉన్నాయి, మీరు చేపట్టిన చర్యలు ఏమిటి. కోచ్‌లలో ప్రయాణీకుల పరిమితులను ఎందుకు నిర్ణయించలేదు. అనుమతిలేకుండా కోచ్‌లలోకి వస్తున్న వారిపై జరిమానాలు ఎందుకు విధించడంలేదని కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.

రైల్వే చట్టంలోని వివిధ సెక్షన్లు ఉపయోగించాల్సి ఉండగా ఎందుకు అలా చేయలేదని, రైల్వే అధికారులు కూడా చట్టపరిధిలో కోచ్‌కు నిర్దిష్టమైన సంఖ్యలోప్రయాణీకులను అనుమతించాల్సి ఉదిపోయి చేష్టలుడిగిచూస్తుండిపోయారు దేనికని ప్రశ్నించింది. కోచ్‌లో ఉన్న సీట్లకు మించి బెర్తుల సంఖ్యకు మించి టికెట్లు ఎందుకు విక్రయించారని ఆయన ప్రశ్నించారు. రైల్వేలతరపున వాదనలు వినిపించిన సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా కోర్టు మార్గదర్శకాలను అంగీకరించారు.

రైల్వే బోర్డు ఈ పరిస్థితులను కట్టడిచేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. తదుపరి విచారణను మార్చి 26వతేదీ నిర్వహిస్తామని బెంచ్‌ప్రకటించింది. 11 మంది మహిళలు, ఐదుగురు చిన్నారులతో మొత్తం 18 మంది ఈ తొక్కిసలాటలో చనిపో యారు. రెండుగంటల్లోనే మూడువేల టికెట్లు విక్రయించడం వల్లనే తొక్కిసలాటకు ఎక్కువ ఆస్కారం ఏర్పడిందన్నారు.

# సిఇసి, ఇసి నియామకాలపై విచారణ పిటిషన్ వాయిదా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించినచట్టం చెల్లుబాటును సవాల్‌చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణను వాయిదావేసింది. సిఇసి, ఇసిల నియామక ప్యానెల్‌లో గతంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం ఉండేవారు. అయితే కేంద్ర ప్రభుత్వం గత ఏడాది సిజెఐని తొలగించి ఆ స్థానంలో కేంద్ర న్యాయశాఖమంత్రికి చోటు కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లుప్రవేశఫెట్టి చట్టాన్ని అమలులోకి తెచ్చింది. కొత్తచట్టాన్ని సవాల్‌చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సిఇసి, ఇసిల నియామకాలకు వ్యతిరేకంగా దాఖలయిన పిటిషన్లపై ఈనెల 19న విచారిస్తామని కోర్టు ప్రకటించింది. పిటిషన్‌పై విచారణలో ఎడిఆర్ తరపున హాజరైన సీనియర్‌న్యాయవాది ప్రశాంత్ భూషణ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్ బెంచ్ ముందు వాదనలు వినిపించారు. ప్యానెల్‌నుంచి సిజెఐని తొలగించి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేయాలని అన్నారు. పిటిషనర్ జయఠాకూర్ తరపున హాజరైన న్యాయవాది వరుణ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం కొత్తచట్టం పరిధిలో నియామకాలుచేపడుతోందని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేష్‌కుమార్‌ను నియమించిన సంగతి తెలిసిందే. సిఇసి రాజీవ్ కుమార్ మంగళ వారం పదవీ విరమణచేయగా బుధవారం భారత 26వ సిఇసిగా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలుస్వీకరించారు. సిఇసి నియామకంలో కేంద్రంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తంచేసింది. చట్టంపై సుప్రీంకోర్టులో సవాల్‌చేసిన సమయంలో అర్ధరాత్రి కొత్త సిఇసిని నియమించడంపై తీవ్ర నిరసన తెలిపింది.

# ఫిలిప్పీన్స్ విమానాన్ని భయపెట్టిన చైనా హెలికాప్టర్!



**బీజింగ్, ఫిబ్రవరి 19:** ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ విమానం సమీపంలోకి చైనా నేవీకి చెందిన హెలికాప్టర్ వచ్చింది. ఒక దశలో రెండూ ఢీకొంటాయని భయడాల్సిన స్థితి నెలకొంది. ఈ ఘటన స్కార్‌బోర్గ్ షోల్ సమీపంలో చోటు చేసుకుంది. వాస్తవానికి ఫిలిప్పీన్స్ ఎక్స్‌క్లూజివ్ జోన్‌లో ఉన్న ఈ ప్రదేశం తమదేనని చైనా 2012 నుంచి తమ ఆధీనంలో ఉంచుకొంది. తాజాగా ఫిలిప్పీన్స్ బ్యూరో ఆఫ్ ఫిషరీస్‌కు చెందిన సెస్నా కారవాన్ శ్రేణి సింగిల్ ఇంజిన్ విమానం అసోసియేటెడ్ ప్రెస్ రిపోర్టర్‌ను తీసుకుని ఈ మార్గంలో ప్రయాణమైంది. హఠాత్తుగా వీరిని చైనా నేవీకి చెందిన హెలికాప్టర్ వెంబడించడం మొదలుపెట్టింది. దాదాపు 30 నిమిషాలపాటు ఇది నడిచింది. ఈ క్రమంలో ఫిలిప్పీన్స్ విమానం పైలెట్, చైనా హెలికాప్టర్ పైలట్‌ను ఓ దశలో హెచ్చరించాడు. మీరు మరీ సమీపంలోకి వస్తున్నారు. అది అత్యంత ప్రమాదకరం. మా విమానంలోని ప్రయాణికులు, సిబ్బందికి ప్రాణాంతకం అని పేర్కొన్నారు. ఒక దశలో విమానానికి కేవలం 10 అడుగుల దూరంలోకి హెలికాప్టర్ వచ్చింది. ఈ ఘటనపై అమెరికా రాయబారి మారీ కై కార్ల్‌సన్ స్పందిస్తూ దుందుడుకు చర్యలకు దూరంగా ఉండాలని, విభేదాలకు అంతర్జాతీయ చట్టాలను అనుగుణంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి అని సూచించారు. తమ సముద్ర జలాలకు సమీపంలోకి వచ్చిన విదేశీ విమానలను వేధించడం చైనాకు కొత్తేమీ కాదు. గతవారం ఆస్ట్రేలియాకు చెందిన పి 8 విమానం దక్షిణ చైనా సముద్రంపై నుంచి ప్రయాణించింది. అప్పుడు చైనాకు చెందిన ఫైటర్ జెట్లు దానిని వెంబడించి సుమారు 100 అడుగులు దగ్గరకు వచ్చాయి. అనంతరం నిప్పులు విరజిమ్మాయి. ఒకవేళ పొరపాటున ప్లేయర్లు పి-8 ఇంజిన్‌లోకి వెళితే పెను ప్రమాదం జరిగేది. దాదాపు 13 లక్షల చదరపు మైళ్ల విస్తీర్ణంలోకి దక్షిణ చైనా సముద్రం మొత్తం తనదేనని బీజింగ్ ఎప్పటనుంచో వాదిస్తోంది. తన ప్రధాన భూభాగం నుంచి కొన్ని వందల కిలోమీటర్ల దూరంలోని దీవులను చైనా వదలడంలేదు. దీంతో ఫిలిప్పీన్స్, మలేసియా, తైవాన్, బ్రూనై, వియత్నాంతో వివాదాలు జరుగుతున్నాయి.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనాను దేశంలోకి రప్పించడమే ప్రధాన లక్ష్యం

## యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం!

**ఢాకా, ఫిబ్రవరి 19:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఓ ఉగ్రవాది అంటూ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలు చేసిన విషయం తెలిసిందే. హసీనా వ్యాఖ్యలపై ఢాకా ప్రభుత్వం స్పందించింది. భారత్‌లో ఆశ్రయం పొందున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధానిని తమ దేశంలోకి రప్పించడమే తమ అత్యంత ప్రధానమైన లక్ష్యమని యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం పేర్కొన్నారు. హసీనాను న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సి ఉందని ఆమెను తమకు అప్పగించాలని భారత్‌ను కోరుతున్నామని అన్నారు. ఇందుకు ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తామన్నారు. బంగ్లాదేశ్‌లోని హసీనా అవామీలీగ్ పార్టీని రాజకీయాల్లో కొనసాగించాలా, వద్దా అనే విషయాన్ని దేశ ప్రజలు, రాజకీయ పార్టీలు నిర్ణయిస్తాయని అన్నారు. అయితే ఆమె అధికారంలో ఉన్న సమయంలో జరిగిన హత్యలు, అదృశ్యాలు, ఇతర నేరాలకు పాల్పడినవారు తప్పకుండా శిక్ష అనుభవించి తీరుతారని అన్నారు. హసీనా దేశ ప్రధానిగా ఉన్న సమయంలో అధికారం చేజారకూడదనే ఉద్దేశంతో నిరసనకారులను హతత్య చేసినట్లు దాడులు జరిపినట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొన్న నివేదికలను ఆయన ఉదహరించారు.

20-2Pg6exHMNWJQE.qxd:20-2Pg6exHMNWJQE.qxd 1/1/02 5:40 AM Page 1



# ఇకపై పేపర్‌లెస్ అడ్మినిస్ట్రేషన్

## - ప్రక్షాళనకు మంత్రి నాదెండ్ల మనోహార్ ఆదేశాలు

**విజయవాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో లోపాలను గుర్తిస్తూ మరింత మెరుగైన సేవలందించేందుకు




సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహార్

డిఎస్‌ఓలు, డిఎం లు సిద్దంగా వుండాలని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు మరియు వినియోగ దారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ అన్నారు. విజయవాడ కానూరులోని సివిల్‌సప్లై భవన్లో మంత్రి అధ్యక్షతన బుధవారం జరిగిన సివిల్ సప్లై అధికారుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులంతా టీం స్పిరిట్‌తో ప్రజలకు జవాబుదారీ తనం పెంచేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏదైనా సమస్య వస్తే సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ రెండూ కలిసి ఒకే నిర్ణయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం ధాన్యంకొనుగోలు ప్రారంభించిన తరువాత మిల్లర్లకు కాకుండా రైతులు ప్రభుత్వానికి ధాన్యం అమ్ముతున్నారన్నారు. ఇప్పటివరకు 5.21లక్షల మంది రైతుల నుండి 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రు.7,522 కోట్లు విడుదల చేశామన్నారు. 24 గంటల్లోనే రు.7,508 కోట్ల రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. ధాన్యం సేకరణలో 30వేల లారీల ద్వారా 37వేల మంది హమాలీలు ధాన్యం సేకరణలో పాల్గొన్నారన్నారు. 7337359375 నెంబర్‌కు వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. దీపం 2 పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తుందన్నారు. రు.714. 75 కోట్లు నగదు లబ్దిదారుల ఖాతాల్లో జమచేశామన్నారు. డెలివరీ బాయ్‌లు అదనపు చార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఈ ఆఫీస్, ఈ ఫైల్‌కు పటిష్టవ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఎండియు వాహనాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. వచ్చే అడకమిక్ ఇయర్ నుండి మిడ్‌డే మీల్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ళకు పౌరసరఫరాల శాఖ నుండి సన్నబియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్‌తో అందిస్తా మన్నారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్‌గౌర్, ఎండి మనజీర్ జిలానీ, అన్ని జిల్లాల సివిల్‌సప్లై, తూనికలు, కొలతలు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.



# రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

## - గుంటూరు మిర్చి యార్డు పర్యటన పేరుతో కొత్త డ్రామాకు తెరలేపారు

## - మంత్రులు కొల్లు రవీంద్ర, డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి

**ఒంగోలు, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి రైతులను కలిశారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, మిర్చి యార్డులోకి అనుమతి లేదని అధికారులు చెప్పినప్పటికి లెక్కచేయకుండా ప్రవర్తించారని రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఆరోపించారు. బుధవారం ఒంగోలు నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నవోదయం పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రాష్ట్ర ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విలేకర్లతో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో 14వేల మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు మిర్చి యార్డు పర్యటన పేరుతో కొత్త డ్రామాకు తెరలేపారని అన్నారు. రైతుల ఆత్మహత్యలు దేశంలో ఏపీని మూడో స్థానంలో జగన్ నిలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరులో ఎన్నికల కోడ్ ఉందని చెప్పినా జగన్‌మోహన్‌రెడ్డి మిర్చి యార్డుకు వెళ్లారన్నారు. దుర్మార్గమైన కార్యకలాపాలతో రాష్ట్రాన్ని అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వంలో నిలిపివేసిన పోలవరం పనులు, సీఎం చంద్రబాబు పరుగు తీయిస్తున్నారని తెలిపారు. దళితుడు సత్యవర్ధన్‌పై దాడి ఘటనలో నిందితుడు అయిన వల్లభనేని వంశీని జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారని, పోలీసులను ,అధికారులను బయపెట్టే విధంగా జగన్ మాట్లాడారని అన్నారు. ఐదేళ్లు చేసిన దుర్మార్గ కార్యక్రమాల వల్ల బట్టలు ఊడదీసి 11 సీట్లు ఇచ్చారని, ఇలాగే ఉంటే 11 సీట్లు కూడా రావంటూ ఎద్దేవ చేశారు. జగన్‌కు రెడ్‌బుక్ ఫోబియో పట్టుకుందన్నారు. రెడ్‌బుక్ పేరు వింటే నాయకులకు తడిసిపోతుందని అన్నారు. రెడ్‌బుక్ తెరిస్తే ప్రభుత్వం వచ్చిన నెలలోనే వైసీపీ నాయకుల ఇళ్లల్లో ఉండేవాళ్లు కాదన్నారు. జీవితాన్ని ఇచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వంశీ తగలబెట్టారని విమర్శించారు. సత్యవర్ధన్‌ను వంశీ, ఆయన అనుచరులు బెదిరించి తీసుకెళ్తున్నా వీడియోలు బయటకు వచ్చాయన్నారు. మద్యం విధానంలో దందాలు చేసి తాడేపల్లె ప్యాలెసుకు లక్ష కోట్లు నిధులు మళ్లించారని ఆరోపించారు. మద్యంలో జరిగిన అక్రమాలపై సిట్ వేస్తే తాడేపల్లి ప్యాలెస్ వద్ద ఫైల్స్ అన్ని తగలబెట్టారని అన్నారు. జగన్ అక్రమ మద్యం విధానం వల్ల లక్ష మంది లివర్, కిడ్నీ వ్యాధుల భారిన పడ్డారని వెల్లడించారు. జగన్ విపరీతంగా మద్యం ధరలు పెంచడంతో నాటు సారాకు అలవాటు పడ్డారని అన్నారు. నాటుసారా నివారణ కోసం నవోదయం కార్యక్రమం చేపట్టామన్నారు. ఐదేళ్ల దోపిడి కోసం జగన్ పాలసీ తీసుకువస్తే, ప్రజల ఆరోగ్యం కోసం ఎక్సైజ్ పాలసీ తీసుకువచ్చామని పేర్కొన్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టు విషయంలో జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయస్వామి అన్నారు. జగన్‌కు ఆ 11 సీట్లు కూడా ఈసారి రావని ఎద్దేవ చేశారు. వైసీపీకి చెందిన దళిత నాయకులు జైల్లో ఉంటే, జగన్ వెళ్ళలేదని అన్నారు. గుంటూరులో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఆయన మిర్చి యార్డుకు వెళ్లి జగన్ న్యూసెన్స్ చేశారని మంత్రి మండిపడ్డారు. రైతులపై ప్రేమ ఉన్నట్లు జగన్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. రైతు భరోసా నిధులు కూడా ఇవ్వకుండా గత ప్రభుత్వంలో జగన్ మోసం చేశారని ఆయన ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకుంది ఎన్డీఏ ప్రభుత్వం అని ఆయన వెల్లడించారు. జగన్ ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు నమ్మరని అన్నారు. అన్ని విధాలుగా జగన్ తిరస్కరణకు గురయ్యారు కాబట్టి రాష్ట్ర ప్రజలు 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన జగన్‌ను , ఆయన అనుచరులపై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని మంత్రి డిమాండ్ చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలను కూడా జగన్ అసెంబ్లీకి పంపడం లేదని అన్నారు. గతంలో అసాంఘికంగా చెలరేగిన వారిపై వచ్చిన ఫిర్యాదులు ఆధారంగా అరెస్టులు జరుగుతున్నాయని చెప్పారు. పోలీసులను బట్టలు ఊడదీసి కొడతామని జగన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సప్తసముద్రాలు జగన్ దాటాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలన్నారు. సప్త సముద్రాలు దాటే శక్తి జగన్‌కు లేదని, జగన్ పని అయిపోయిందని అన్నారు. జగన్‌కు మళ్లీ అధికారం అందని ద్రాక్ష అని ఎద్దేవ చేశారు.



# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం

## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా మార్పులు - ఎఎంఆర్ వితరణతో శాశ్వత లైటింగ్

### ప్రభాతవార్తతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖాముఖి

**(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి) పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. తిరుపతిజిల్లాలోని తిరుపతికి 35 కిలో మీటర్ల దూరంలో వెలసిన ఈ దివ్యక్షేత్రంలో శివరాత్రిని బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ దివ్యక్షేత్రం రూపురేఖలు 1989లో ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హాయాం నుంచి ప్రారంభం అయ్యింది. అయన ఆదాయ వనరులను పెంచుటకు కృషి చేస్తే ఆయన తనయుడు సుధీర్‌రెడ్డి ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దటమే కాకుండా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వేదికగా పలు సంస్కరణలు చేపట్టారు. ఆయన తో 'ప్రభాతవార్త' కలసి నపుడు ఆయన ఆలోచనలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే పరిశీలిద్దాం....**

**ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రికి సంబంధించి మీ అభిప్రాయాలేమిటి?

**ఎమ్మెల్యే :** ఆలయం పవిత్రమైనది.ఇక్కడ ఆధ్యాత్మిక చింతన తప్ప మరోకటి ఉండరాదు.అంతేకాక తాను గత కొంత కాలంగా ఇక్కడ చూస్తున్నాను. అడ్డదిడ్డంగా వీధులు,దుకాణాలు, దర్శనాలకు వచ్చేవారిని తప్పుదారి పట్టించటం,ఆలయం ఎటు చూసినా దళారులు, డబ్బులు వసూళ్ళు.ఇక్కడ రాజకీయంగా ఓ దందా నడిచేది. దానిని మార్చటానికి తన వంతు ప్రయత్నం ప్రారంభించాను

**ప్రభాతవార్త** :మార్పులు చేర్పులు ఎలా చేయాలనుకుంటున్నారు?

**ఎంఎల్ఏ :** తాను దేశంలోని పలు ప్రాంతాల్లో ఆలయాలను సందర్శించాను. అలాగే మన శ్రీకాళహస్తికి సమీపంలోని తిరుమలేశుని సన్నిధిని అధ్యయనం చేసారు. ఏ భక్తుడు అయినా ఆలయానికి అని వచ్చి అడుగుపెడితేనే వారు బయటి ప్రపంచాన్ని మరచిపోవాలి! మానసిక ప్రశాంత కలిగి ఉండాలి.అది ఆలయంలోని కంచుగడప లోపల అడుగుపెడితేనే ఎవరికైనా ఆ అనుభూతి కల్గుతుంది. అలాంటి వాతావరణమే ఆలయం పరిసరాల్లో కల్గించాలన్నది తన లక్ష్యం.

**ప్రభాతవార్త :** అందుకు మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

**ఎంఎల్ఏ :** మొదటి దశగా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నాను. అందులో ముఖ్యంగా పరిసరాలలో భక్తులు ఇబ్బంది పడకూడదు. 2017లో నాన్నగారు ఉన్నపుడు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు మాస్టర్ ప్లాన్‌ను ఆదేశించారు.కానీ గత ఐదేళ్ళలో ఆ పథకం కన్సెల్టెన్సిలకే పరిమితం అయ్యింది. మొదటి ప్రయత్నంగా ఆలయ పరిసరాల్లో చక్కటి రోడ్లు, ఆహ్లాదానిచ్చే పచ్చని చెట్లు చక్కటి లైటింగ్ సదుపాయాలతో భక్తుల మనస్సులను ప్రశాంతత కల్పించుటకు చర్యలు తీసుకున్నాను.మాస్టర్‌ప్లాన్‌కు అడ్డంకులను కూడా తొలగించుకుంటున్నాము.

**ప్రభాతవార్త :** ఇప్పటివరకు ఏమైనా ముందడుగు వేసారా?

**ఎంఎల్ఏ :** మీరుచూస్తున్నారు కదా? పట్టణంలో అడుగుపెడుతూనే డివైడర్లును మార్పు చేసాము. చక్కటి చెట్లను ఏర్పాటు చేసాము. అలాగే మన ఆలయ చరిత్రను చాటిచెప్పేవిధంగా డివైడర్ల మధ్య స్థంభాలు వాటిపై నంది విగ్రహాలను ఏర్పాటు చేయిస్తున్నాను. హరితాభివృద్ధికి దేవస్థానం రూ.40లక్షలు మంజూరుచేస్తే తన చేతిది మరో రూ.17లక్షలు పడింది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చేభక్తులు అడుగుపెట్టిన వెంటనే ఆధ్యాత్మిక చింతన వాతావరణ రావాలి.

**ప్రభాతవార్త :** ఆలయంలో లైటింగ్‌కు ప్రధాన్యత ఇస్తున్నట్లుంది.మీ ఆలోచనలేమిటి?

**ఎంఎల్ఏ :** ఔను! శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి ఏటా గతంలో పరిపాలించిన వారు లైటింగ్ ముసుగులో లక్షలకు లక్షలు దిగమింగుతున్నారు. కానీ తాను హైదరాబాదుకు చెందిన 'ఎఎంఆర్' నిర్వాహకులను ఒప్పించి రూ.కోటి విరాళంతో శాశ్వత లైటింగ్‌ను తిరుమల తరహాలో ఏర్పాటు చేస్తున్నాను. ఆలయంలోపల సుమారు 295 పిల్లర్లకు,అలాగే బయట 150 పిల్లర్లకు చుట్టుపక్కల ఉన్న నాలుగు గోపురాలకు ఇక శాశ్వత లైటింగ్ ఉంటుంది. ప్రధాన రోజుల్లో లైటింగ్‌తో ఆకట్టుకుంటుంది.

ప్రభాతవార్త :ఈ ఏడాది పూల ముస్తాబులకు సంబంధించి ఏం చర్యలు తీసుకున్నారు?

**ఎంఎల్ఏ :** గతంలోపరిపాలించిన పాలకులు పూల ముస్తాబుల ముసుగులో బెంగుళూరు వాసులచే సొమ్ములు దిగమింగినట్లు రికార్డులు చెబుతున్నాయని అయితే ఈ ఏడాది హైదరాబాదుకు చెందిన ఓ సంస్థతో చేయిస్తున్నామని వారురూ.వంద కోట్లు అయితే తప్ప పనులు చేయరని అలాంటి వారిచే 'కాస్ట్ టు కాస్ట్'కు చేయిస్తున్నాను.

**ప్రభాతవార్త :** ఈ సారి లేజర్ లైటింగ్ అన్నారు.అమలు చేస్తున్నారా?

ఎంఎల్ఏ : చేయగల్గిందే చెబుతాను. ఈ సారి ప్రత్యేక ఆకర్షణ లేజర్ లైటింగ్. ముంబాయికి చెందిన భరత్ లైటింగ్‌చే సుమారు రూ.1.5కోట్లతో చేసే ఏర్పాట్లును అతి తక్కువ ఖర్చు రూ.20లక్షల లోపల లేజర్ లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నాను. ఎలా ఉంటుందో చూడండి.

**ప్రభాతవార్త :** సాంస్కతిక కార్యక్రమాలను ఎలా ఎంపిక చేసారు?

**ఎఎల్ఏ :** శ్రీకాళహస్తీశ్వరుడు నటరాజు అంటారు. ప్రతి ఏడాది శివరాత్రికి ప్రత్యేంగా 13 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఈ ఏడాది స్థానిక కళాకారులతో పాటు రాష్ట్ర సాంస్కృతిక చైర్మెన్ తేజశ్రీని సంప్రదించి రాష్ట్ర స్థాయిలో పేరెన్నిక గన్న కళాకారులచే కార్యక్రమాలను నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నాము. పలువురు సినీ ప్రముఖులను కూడా ఆహ్వానించామన్నారు.

**ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు? భక్తులకు ఎలాంటి సదుపాయాలు కల్పిస్తున్నారు?

**ఎంఎల్ఏ :** మహాశివరాత్రిలో ఈ ఏడాది ఈ నెల 25 నుంచి 28 వరకు ఎంతో కీలకంగా భావిస్తున్నారు. 25న మధ్యాహ్నం 4.30గంటలకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పట్టు వస్త్రాలను అందిస్తున్నారు. అలాగే మహావిరాత్రి పర్వదినాన ముగ్గురు మంత్రుల సూచనలను అమలు చేస్తాము.వారు భక్తులకు కల్పించుటకు ఆదేశించిన ఆదేశాలను అమలు చేస్తాము. సామాన్యభక్తులకు పెద్ద పీట వేస్తున్నాము. వచ్చిన ప్రతి భక్తుడు సంతృప్తి కరంగా శివయ్యను దర్శించుకోవాలి. స్వామి గర్భగుడి ముందు ఓ స్వామిలా పీఠాధిపతిలా కూర్చొని దేవుని కన్నా ముందు తన దర్శనం చేసుకునే దుస్థితిని భక్తులకు ఉండదు. చివరగా నేను చెప్పేది వచ్చిన ప్రతి భక్తుడు స్వామిని దర్శించుకొని అభివృద్ధికి ఇంకా తమకు బలం ఇవ్వాలని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

# ముస్లిం బాలికలకు సంప్రదాయ విద్య అవసరం

## జమియతుల్ ఉలమ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మౌలాన ఇలియాస్ సాహెబ్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** సమాజంలో ముస్లిం మహిళలకు బాలికల స్థాయి నుంచే సంప్రదాయ విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి రాష్ట్రాల జమియతుల ఉలమ ఉపాధ్యక్షులు మౌలాన ఇలియాస్ సాహెబ్ అన్నారు.బుధవారం ఆయన శ్రీకాళహస్తిలోని జామియా మస్‌జిద్‌లోని బాలుర మద్రసాలోనూ, బాలికల మద్రసాలో ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జామియామసజిద్‌లోని మద్రసాలో 13 సంవత్సరాల బాలుడు 'దివ్యఖుర్‌ఆన్‌ను'కంఠస్థం చేసి వినిపించారు. శ్రీకాళహస్తి చెందిన న్యాయవాది బషీర్ సాహెబ్ తన కుటుంబం నుంచి ఓ చిన్నారిని ఆధ్యాత్మిక చింతనకు నిర్ణయించారు. దివ్యఖుర్‌ఆన్‌లో ప్రతి ఇంటి నుంచి దివ్యఖుర్‌ను పఠించే హాఫీజ్‌లు కావాలన్న పిలుపుతో తన తనయుడు 'హాఫైజా'ను హాఫీజే ఖుర్ ఆన్ చేసారు. రెండేళ్ళ పాటు కఠోర సాధనతో ఆ బాలుడు దివ్యఖుర్ ఆన్‌ను కంఠస్థం చేసి ఉత్తీర్ణులయ్యారు. ఆ బాలునికి అల్లాహ్ దువాను అందిస్తూ సర్టిఫికేటును అందించారు. ఆ బాలునికి జామీయామస్‌జిద్ పేష్‌ఇమాం హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ మెలుకులను నేర్పించారు. ఈ కార్యక్రమాల్లో అతిధి మౌలాన ఇలియాస్‌సాహెబ్‌తో పాటు శ్రీకాళహస్తికి చెందిన జిల్లా జమియతుల్ ఉలమ అధ్యక్షులు ముఫ్తీ నయి సాహెబ్,హాఫీజే ఖుర్ ఆన్ మహమ్మద్ ఆలీ,ముతవల్లి అక్రమ్‌సాహెబ్,ఖాజీ షరీఫ్ అనే మున్నా,అంజద్‌సాహెబ్, గోరా,మీర్జాం సాహెబ్, హాజీ గౌస్ సాహెబ్ పాల్గొన్నారు. శ్రీకాళహస్తిలో ముఫ్తి నయిం సాహెబ్ బాలికల మద్రసను నిర్వహిస్తున్నారు.ఈ మద్రస వార్షికోత్సవాన్ని ఏర్పాటు చేసారు. ఈ సభకు అతిధిగా విచ్చేసిన మౌలానా ఇలియాస్ సాహెబ్ మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలపై సాగుతున్న దాడులు,దౌర్జన్యాలు,వేధింపులకు కారణం సంప్రదాయ విద్యపై అవగాహన లేకపోవటం. అంతేకాక మహిళలను ఇంటి పనికి వంట పనికి పరిమితం చేస్తున్నారు.



మదరసాలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇలియాస్ సాహెబ్

# విద్యా నైపుణ్యాలు పెంచేందుకు సింఘానియా ట్రస్టుతో ఒప్పందం

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ విద్యావిధానం లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యా నైపుణ్యాల అభివృద్ధికి సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్టుతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు.ఆయన సమక్షంలో ఈ ఒప్పందం చేసుకున్నారు. ఒప్పందంలో భాగంగా తొలుత ట్రస్టు తరపున తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యాయులపనితీరు, శిక్షణ, ఆంగ్లభాష శిక్షణ, జాతీయ విద్యా విధానంతో సమాంతరంగా సాంకేతికత అనుసంధానంలాంటి అంశాల్లో విద్యా నైపుణ్యాన్ని తీసుకురానున్నారు. ఐదేళ్లపాటు అమలు చేసే ఈ కార్యక్రమం ద్వారా లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుంది. తిరుపతి తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడకు సింఘానియా స్కూల్ ట్రస్ట సేవలను విస్తరిస్తారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ ఏపీ విద్యా రంగాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. సింఘానియా గ్రూపు ఛైర్మన్ గౌతమ్ హరి సింఘానియా మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో నిపుణులుగా తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు.

ఉపాధ్యాయులను ఆధునిక సాంకేతికతతో సన్నద్దం చేయడంతోపాటు డిజిటల్ సాధనాలను ఉపయోగించేలా శిక్షణ ఇస్తామన్నారు.

అనంతరం సింఘానియా గ్రూపు ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ రేవతి శ్రీనివాసన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల శిక్షణ సాంకేతికతతో కూడిన అభ్యసనం, ఆంగ్ల ప్రావీణ్యం పై దృష్టిసారించినట్లు వెల్లడించారు.

### కావలి ఎమ్మెస్సార్ డిగ్రీకళాశాల అధ్యాపకురాలికి అరుదైన గౌరవం!

# శ్రీదేవి రచించిన రెండు పాఠ్యపుస్తకాలను ఎంపికచేసిన రాష్ట్ర ప్రభుత్వం



**కావలి,(నెల్లూరు) ఫిబ్రవరి19 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ఆంగ్ల (ఇంగ్లీషు) అధ్యాపకురాలు గుంటుపల్లి శ్రీదేవిచౌదరికి అరుదైన గౌరవం లభించింది. ఆమె రచించిన రెండు ఆంగ్ల పాఠ్యపుస్తకాలను ఎ.పి ప్రభుత్వ పౌరగ్రంధాలయశాఖ మంగళవారం ఎంపికచేయడంతో ఆమె కావలి బావుటాను ఎగురవేసినట్లయింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎంతో పేరుప్రఖ్యాతులు గడించి అందరి మన్నలను పొందారుకూడా. అటు రాజకీయపరంగా, ఇటు ఉన్నత విద్యావంతురాలుగా, ఆంగ్ల అధ్యాపకురాలుగా, ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలకు ఆమె ఎంతోపేరు తెచ్చారు. శ్రీదేవిచౌదరి రచించిన కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్‌స్కిల్స్, బిజినెస్ కమ్యూనికేషన్ అనే రెండు పుస్తకాలను ఎ.పి ప్రభుత్వ పౌరగ్రంధాలయశాఖ 2022-23 విద్యాసంవత్సరంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఎంపికచేసింది. ఆ సమావేశంలో ఆమోదం పొందిన పుస్తకాల వివరాలను ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి విడుదలచేసింది. శ్రీదేవిచౌదరి గతంలోనూ అకడమిక్ పుస్తకాలను, నైపుణ్యాభివృద్ధి సంబంధిత పుస్తకాలను, ప్రాంగణ ఎంపికల పుస్తకాలను వెలువరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడారు. తాను రచించిన పుస్తకాలను ప్రచురించిన స్పెక్ట్రమ్ పబ్లికేషన్స్ సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కావలి ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ టిడిపి కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ప్రిన్సిపాల్ ఉమ, పలువురు అధ్యాపకులు, రచయితలు, పరిశోధకులు, వివిధ రంగాల్లోని ప్రముఖులు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సమగ్ర పర్యాటకాభివృద్ధే లక్ష్యంగా రూ.25 వేల కోట్ల పెట్టుబడులు

## - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ 2025 (ఎస్ఏటీటీఈ) వేదికపై రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమగ్ర పర్యాటకాభివృద్ధే కీలకంశంగా ఐదేళ్లలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు టార్గెట్‌గా నిర్దేశించుకున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగిన సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ 2025 (ఎస్ఏటీటీఈ) వేదికగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తనదైన శైలిలో ప్రసంగించి ఇన్వెస్టర్లను అమితంగా ఆకట్టుకున్నారు. పర్యాటక రంగంలో ఉత్తేజం నింపేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిందని తద్వారా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకరంగానికి కూడా వర్తింపజేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఏపీలో పర్యాటకాభివృద్ధి కోసం నూతన టూరిజం పాలసీ 202429 తీసుకువచ్చామని వివరించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజం సర్క్యూట్‌లు, యాంకర్ హబ్‌లు, థీమాటిక్ అప్రోచ్ ఏర్పాటు, అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన తదితర విభిన్న కార్యక్రమాలు, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు.

# వివాద రహితంగా టీచర్ల బదలీలు : మంత్రి లోకేష్

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వివాదాలకు తావు లేకుండా ఉపాధ్యాయుల బదిలీల్లో సీనియారిటీ జాబితాలను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఎక్స్ వేదికగా ఆయన ఈ విషయ వివరించారు. జీఓ117 కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై త్వరలోనే ప్రజాప్రతినిధుల సదస్సు నిర్వహించి వారి సలహాలు, సూచనలు స్వీకరించాలని అధికారులకు సూచించామన్నారు. జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకుల వేతనాల పెంపుపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటాం. వచ్చే విద్యాసంవత్సరంనుంచి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సీబీఎస్‌ఈ సిలబస్ అమలు చేయాలి. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే లెక్చరర్ల బదిలీలు చేపట్టాలి. జగన్ ప్రభుత్వంలో అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో 42 వల్ల 80 ఎయిడెడ్ కళాశాలలు మూతపడ్డాయి. దీని వల్ల విద్యార్థులకు నష్టం వాటిల్లింది. ఎయిడెడ్ కళాశాలల ఆస్తులను కాజేసేందుకు జగన్ కుట్ర పన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జీఓ 42 ద్వారా జరిగిన నష్టాన్ని భర్తీ చేసేలా పాలసీని రూపొందించాలి.

# గంజాయి రవాణా ముఠా అరెస్ట్

## -17 లక్షలు విలువగల 174 కేజీల గంజాయి స్వాధీనం

**వెంకటాచలం,(నెల్లూరు) ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** గత కొంత కాలంగా జాతీయ రహదారిపై గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని జిల్లా ఎస్పి కృష్ణ కాంత్‌కి సమాచారం రావడంతో ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావ్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశారు.18వ తేదీ వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద సిఐ సుబ్బారావు,ఎస్సై ఆంజనేయులు సిబ్బందితో కలిసి తనిఖీ చేయుచుండగా నెల్లూరు నుండి గూడూరు వెలుతున్న ఆటో పోలీస్ వాహనాలు చూసి వెనక్కి తిప్పుకొని వెల్తుండగా పోలీసులకు అనుమానం రావడంతో ఆటోను వెంబడించి పట్టుకున్నారు.ఆటోలో 10 ప్యాకెట్లు గంజాయి 174 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులను విచారించగా గత కొంత కాలంగా అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు వెల్లడించారు.వివరాలు అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం టి-దాకబండ గ్రామానికి చెందిన మేదరి బాలకృష్ణ తండ్రి వెంకటయ్య ,మేదరి రాజి రాజమ్మ, మయప్ప,ముత్యాలు,దేవమ్మ అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్టు విచారణలో వెల్లడయింది.దీంతో వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచారు.



గంజాయితో పట్టు పడిన ఆటో

# చిన్నశేష వాహనంపై బద్రీనారాయణుడు సరస్వతీదేవీ అలంకరణలో శ్రీనివాసుడు

**చంద్రగిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పండరీపురం పాండురంగస్వామి వారి అలంకరణలో శ్రీనివాసుడు చిన్నశేష వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం వేకువజామున ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల సేవ, నిత్యకైంకర్యాలను నిర్వహించారు. తదుపరి శ్రీవారి ఉత్సవమూర్తిని వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరించారు. రెండవ రోజున ఉదయం స్వామివారు పండరీపురం పాండురంగస్వామి వారి అలంకరణలో చిన్నశేష వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ రంగాచార్యులు మాట్లాడుతూ చిన్నశేష వాహనం శ్రీవారి వ్యక్తరూపమైన పాంచభౌతిక ప్రకృతికి సంకేతం. చిన్నశేష వాహనం పంచభూతాత్మకమైన విశ్వా నికి, అందులో నివ శించే జీవునికి వరాలిస్తుంది. విశ్వం కనిపించే శ్రీవారి ప్రకృతి, విష్ణువు ఈ ప్రకృతికి ఆధారమై నడిపించే శక్తిగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే విశ్వాన్ని రక్షిం చేందుకు తానొక్కడే చిన్నశేష వాహనంపై విహరిస్తారు. పంచశిరస్సుల చిన్నశేషుని దర్శనం మహాశ్రేయఃప్రదం. శేషవాహనోత్సవాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వలన కలిగే దుష్ప్రబావాలు భక్తులు కళ్యాణప్రదులై, సుఖశాంతులతో వర్థిల్లగలరని శాస్త్రాలు వివరిస్తున్నాయన్నారు. ఈ వాహన సేవలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఏఈఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్లు వలిశెట్టి రమేష్‌బాబు, రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థికి మద్దతు పలికిన టిడిపి




విశాఖపట్నం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ఉపాధ్యాయ శాసనమండలికి జరుగుతున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మ కి కూటమి మద్దతు ఇస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో పోటీ చేస్తున్న పాకలపాటి రఘు వర్మ కు మద్దతు ఇస్తున్నాం అని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, యువ నేత యువనేత నారా లోకేష్ ఆదేశాలతో ఈనిర్ణయం తీసుకున్నాము అని తెలిపారు విశాఖ ఎం పి శ్రీ భరత్ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ఉన్నత సేవలు అందించి, ఉత్తరాంధ్ర సమస్యలు మీద పోరాటాలు చేసిన ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రఘు వర్మ కు మద్దతు

తరువాయి 8లో..




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

గురువారం 20 ఫిబ్రవరి 2025







## వైస్ ఛాన్సలర్ నియామకాల్లో ప్రతిభకు పట్టం

యూనివర్సిటీల ఉపకులపతుల నియామకంపై వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

వివరాలు 8లో..







## గూఢచర్యం కేసులో ముగ్గురు అరెస్ట్..!

కర్ణాటక,కేరళ రాష్ట్రాలలో అదుపులో తీసుకున్న ఎన్ఐఏ

కట్టుదిట్టమైన భద్రతతో విశాఖ తరలింపు

పటిష్ట భద్రత ఏర్పాటు చేసిన విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చీ

విశాఖ కోర్టులో ముగ్గురు నిందితులను హాజరు పరిచిన ఎన్ఐఏ

- మిగతా 8 లో..

# మట్టి మాఫియాలో.. రాబందులు..!



- అక్రమ వ్యాపారాలకు అడ్డాగా పెందుర్తి ?..
- మైనింగ్ మాఫియా తో రారాజులు
- పెద్దల సహకారంతో సాగుతున్న వ్యవహారం
- శివారు ప్రాంతాల నుంచి ఇసుక, మట్టి అక్రమ తరలింపు
- నేతలతో అధికారుల లాలూచీ
- అడ్డగోలు సంపాదన కోసం సిగపాట్లు
- ఈ వ్యవహారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని పలువురి వినతి

దోపిడీ వర్గాలకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఒకటే. పరిస్థితులను బట్టి, సందర్భాన్ని బట్టి, సమయాన్ని బట్టి ఈ దోపిడి వర్గానికి చెందిన నాయకులు ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నారు. అడ్డగోలు సంపాదన కోసం పార్టీలు మారుతున్నారు.ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి చేరడం వీరికి ఆనవాయితీగా మారింది. ప్రభుత్వ ముద్రతో సహజ వనరులను దోచుకోవడం దానిద్వారా భారీగా లాభపడటం వారికి తెలిసిన విద్య.తాజాగా విశాఖ జిల్లాలో కూడా దోపిడి వర్గాలకు చెందిన కొందరు రాజకీయ నాయకులు అడ్డగోలు సంపాదనకు తెర లేపారు.ప్రతిపక్ష పార్టీ నుంచి అధికారపక్ష పార్టీలో చేరి తమ పనులను ఎంచక్కా చేయించుకుంటున్నారు. రెండు చేతులా సంపాదిస్తున్నారు.

విశాఖ క్రైం : ఫిబ్రవరి19 ప్రభాత వార్త

విశాఖ జిల్లాలో పెందుర్తి ప్రాంతంలో కూటమి నాయకులమని చెప్పుకుని కొందరు హడావిడి చేయడం కనిపిస్తుంది. ఇటీవల ఈ నియోజకవర్గంలోని కొందరు వైసీపీ నాయకులు జనసేన పార్టీలో చేరారు. వారు గతంలో ఇసుక, మట్టి అమ్మకాల ద్వారా బాగా లాభపడ్డారు. ఇప్పుడు కూడా అవే వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. వీరికి పోటీగా ఇంకెవరైనా వస్తే వారిపై అధికార జులుం ప్రదర్శిస్తున్నారు. వారు ఎవరైనా సరే మట్టి ,ఇసుక తరలిస్తే ఆ వాహనాలను పట్టుకుని కేసులు పెట్టిస్తున్నారు. పోలీస్ స్టేషన్లలో పంచాయతీలు నడుపుతున్నారు. గత వైసిపి పాలనలో మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందాన సాగిన వీరి వ్యవహారం కూటమి ప్రభుత్వం రాకతో వారి వ్యాపారానికి గండి పడింది. ప్రభుత్వం నుంచి కేసులు, వేధింపులు

8 లో

## ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలి

హౌసింగ్ రివ్యూలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



8 లో..

## ఘనంగా అప్పల నరసింహం జయంతి వేడుకలు

రికార్డు స్థాయిలో రక్తదానం

హాజరైన ప్రభుత్వ విప్ గణబాబు



8 లో..

## రూ.4 కోట్ల భూ కుంభకోణంలో

# వెలుగు చూస్తున్న వాస్తవాలు

దుకాణాల ధ్వంసం కుట్రపై ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి ఫిర్యాదులు

గ్రామ ప్రజల ముందు అప్రూవర్ గా మారిన నిందితుల లో ఒకరు

కె. కోటపాడు (అనకాపల్లి), ఫిబ్రవరి 19, :



మండలంలోని లంకవానిపాలెం గ్రామంలో ఈ నెల ఫిబ్రవరి 3న 4 కోట్ల భూమిని స్వాధీనం చేసుకునేందుకు కుట్ర పన్ని, .కిరాయి దుండగలను రప్పించి దుకాణాలను ధ్వంసం చేసి పెట్రోల్ పోసి తగలబెట్టాలనుకున్న విషయం తెలిసిందే. ఈ భూమి గతంలో వాటాదారుల ఆధీనంలో ఉంది. దానిని స్వాధీనం చేసుకునేందుకు సుమారు 15 మంది కిరాయి దుండగులను రప్పించి వాటాదారులను భయపెట్టేందుకు, పేదవారైన మల్లువలస రమణ ,బురిడి త్రిమూర్తులు దుకాణాలను పెట్రోల్ పోసి తగులబెట్టేందుకు ఇద్దరు వ్యక్తులు కిరాయి దుండంగలును పురమాయించడం జరిగింది. ఘటన జరగడానికి ముందు స్థలానికి అడ్డంగా ఉన్న మల్లువలస రమణ,బురిడి త్రిమూర్తులు దుకాణాలను అక్కడి నుంచి తొలగించాలని ఎ.కోడూరు పోలీసు స్టేషన్లో ఒకరు ఫిర్యాదు చేసినట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. కానీ దీని వెనుక చాలా పెద్ద తలకాయలు ఉన్నట్లు తెలుస్తుండడంతో అధికారులు కూడా తలలు పట్టుకుంటున్నారు. వారి పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. సమగ్రమైన విచారణలో

తరువాయి 8లో..




## గంజాయి అణిచివేతపై ప్రత్యేక దృష్టి సారించండి

జిల్లాల ఎస్పీలకు దిశా నిర్దేశం చేసిన డీఐజీ గోపీనాథ్ జెట్టి

- మిగతా 8 లో..

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో విఆర్ఎస్ ప్రక్రియ ప్రారంభం

సుమారు 1,100 మందికి విఆర్ఎస్

200 మందితో తొలి జాబితా విడుదల

గురువారం రెండవ జాబితా

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



విశాఖ ఉక్కు కర్మాగారంలో చాలా రోజులుగా చర్చనీయాంశంగా మారిన విఆర్ఎస్ ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. విశాఖ ఉక్కు కర్మాగారం పునర్వ్యవస్థీకరణకు కేంద్ర ప్రభుత్వం ఒకపక్క ఆర్థికంగా ఊతమందిస్తూనే, మరోపక్క వీలైనంతవరకు ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నం చేస్తోంది. వి.ఆర్.ఎస్. ద్వారా ఉద్యోగులను కుదించే ప్రయత్నం ప్రారంభించింది. అయితే ఈ ప్రక్రియను ఎక్కడ మొదలుపెట్టి.. ఎక్కడ పూర్తి చేయాలన్న అంశంపై స్టీల్ యాజమాన్యం సుదీర్ఘ కసరత్తు చేసింది. చాలా కాలం కిందటే విఆర్ఎస్ తీసుకుని బయటకు వెళ్లేందుకు ఆసక్తి ఉన్న ఉద్యోగుల నుంచి యాజమాన్యం దరఖాస్తులను ఆహ్వానించింది. విఆర్ఎస్ కోసం 1610 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల పరిశీలన సమయంలోనే 200 మంది ఉద్యోగులు తమ నిర్ణయాన్ని మార్చుకొని దరఖాస్తులను ఉపసంహరించుకున్నారు. మరో రెండు వందల మందికి విఆర్ఎస్ అర్హత లేకపోవడంతో

తరువాయి 8లో..




## బయో యాక్టివ్ కాంపౌండ్‌ల ప్రయోజనాలపై గీతం సదస్సు

వివరాలు 8లో..



## గీతంలో ఛత్రపతి శివాజీ 395వ జయంతి

వివరాలు 8లో..

## పోలవరం ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు తరలించాలి

లీడర్ సర్వేలో గుర్తించిన గ్రామాల్లో సర్వేలను పూర్తి చేయండి.

అధికారు లకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.

వార్త 8లో..

చింతూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

పోలవరం ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు తరలించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ముంపు మండలాల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో పోలవరం పరిహారం, ముంపు గ్రామాల సర్వేలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం ముంపు లో ఉండి నష్టపరిహారం పొందిన గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు

తరువాయి 8లో..



# మట్టి మాఫియాలో రాబందులు..!

(7వ పేజీ నుంచి తరువాయి)

ఉంటాయని భావించి, తమ వ్యాపారానికి ఎక్కడ ఆటంకం ఏర్పడి తీవ్ర నష్టం ఏర్పడుతుందని భావించి, తమ వ్యాపార అభివృద్ధి కోసం, అధిక లాభార్జన కోసం పెందుర్తి నియోజకవర్గంలో చెందిన వైసీపీ నాయకులు ఆ పార్టీ నుంచి జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. ఇక కూటమి ప్రభుత్వంలో చేరడమే తరువాయి కూటమి పెద్దల అండదండలతో మళ్ళీ తమ వ్యాపారాన్ని ప్రారంభించారు. అడ్డుగోలు సంపాదన మొదలెట్టారు.

**మట్టి, ఇసుక అక్రమ తవ్వకాలు ?..**

కూటమి నాయకులు ఇసుకను ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి అధికారిక ముద్రతో అమ్ముకుంటున్నారు. పెందుర్తి నియోజకవర్గంలో కూటమి నేతల కనుసన్నల్లో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. పెందుర్తి నేతలు అరకు, ఎస్.కోట తదితర ప్రాంతాలలో ఇసుకను తవ్వించి లారీల్లో తెప్పిస్తున్నారు. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అమ్ముకుంటున్నారు. అదే విధంగా కొండలను, ప్రభుత్వ భూములను తవ్వి ఎర్రమట్టిని తర లించుకుపోతున్నారు. రాంబిల్లిలో తూర్పు నౌకాదళం నిర్మిస్తున్న ప్రత్యామ్నాయ స్థావరానికి, భోగాపురంలో నిర్మితమవుతున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి మట్టి, ఇసుక పెద్దఎత్తున అవసరం కావడంతో వాటిని సరఫరా చేయడానికి రాజకీయ నాయకులు పోటీ పడుతున్నారు.

**అక్రమ వ్యాపారానికి వాహనాలకు రాజముద్ర ?..**

ఇతర ప్రాంతాల నుంచి తమ వాహనాల ద్వారా ఇసుక, మట్టిని అక్రమంగా తీసుకువచ్చి వాటిని భారీ మొత్తంలో అమ్మకాలు చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా ఈ వాహనాలను అడ్డుకునేందుకు వీలు లేదు. ఆ విధంగా 'గ్రీన్ ఛానల్' పేరిట రాజముద్ర వేసి ఈ వాహనాలను తరలిస్తున్నారు. ఈ లారీలు గమ్యస్థానాలకు వెళ్లేటపుడు మధ్యలో ఎవరూ అడ్డగించకుండా ఉండేందుకు అధికారులతోనే ప్రత్యేకంగ 'గ్రీన్ ఛానల్' ఏర్పాటు చేయించుకోవడం విశేషం. ఆ లారీలు ఎక్కడ ఎదురైనా స్థానిక అధికారులు ఎవరూ అడ్డగించకూడదని అనధికార ఆదేశాలు కూడా జారీఅయ్యాయి.

**అధికారుల లాలూచీ..**

బహిరంగంగా జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారానికి అధికారులు కూడా వంత పాడటం రాజకీయ నాయకులకు కలిసి వచ్చింది. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు ఇటువంటి వ్యవహారాలు చేస్తే అప్పటి ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీ నాయకులు విరుచుకుపడ్డారు. వైసీపీ నేతల దురాగతాలను ఎండగట్టారు. తాము అధికారంలోకి వచ్చాక ఇటువంటి అక్రమ వ్యాపారాలు కొనసాగనివ్వమని, ఆ వ్యాపారాలు చేసే నేతలకు అర దండాలు వేయిస్తామని ప్రగల్బాలు పలికారు. ఆ సమయంలో అక్రమ వ్యాపారాలు చేసే వైసీపీ నాయకులు నేడు జనసేన పార్టీలో చేరి కూటమి ప్రభుత్వ పెద్దలుగా చలామణి అవుతూ మళ్ళీ తమ అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అడ్డుగా ఉన్న అధికారులను లొంగదీసుకుంటున్నారు. వారికి కావలసిన కమిషన్లను ముట్ట చెబుతున్నారు. అధికారులు లాలూచీ పడటంతో వీరి పని సులభతరమైంది. పెందుర్తి నియోజకవర్గం కేంద్రంగా సాగుతున్న ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వ పెద్దలు పెద్దగా పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ వ్యవహారంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వైస్ ఛాన్సలర్ నియామకాల్లో ప్రతిభకు పట్టం

**యూనివర్సిటీల ఉపకులపతుల నియామకంపై వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

కూటమి ప్రభుత్వంలో వర్సిటీ ల ఉపకులపతుల నియామకం లో ప్రతిభకే పట్టం కట్టారని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. ఈ విషయమై ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ వైఎస్‌ఆర్‌సీపీ పాలనలో విద్యాలయాలను రాజకీయ పార్టీ కేంద్రాలుగా, ఆ పార్టీ నేతలకు విడిది గా మార్చేశారని ఆయన వ్యాఖ్యానించారు. వర్సిటీలలో వైసీపీ నేతల పుట్టినరోజులు, వివాహ వేడుకలకు నిర్వహించిన గత వైస్ ఛాన్సలర్ల స్వామి భక్తిని చాటుకున్నారని ప్రణవ్‌గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ప్రభుత్వంలో విశ్వవిద్యాలయ విద్యార్థులకు అన్యాయాలు లేక పోతారాలను వినిపించేవని కూటమి ప్రభుత్వం,విద్యా శాఖ మంత్రి యువ నేత నారా లోకేష్ నేతృత్వంలో సామాజిక వర్గాలకు సమన్యాయం చేస్తు, మహిళలకు ప్రాధాన్యతమైన, విద్యావంతులను, మేధావులను ఉప కులపతులుగా నియమించారని ఆయన చెప్పారు. పట్టా తీసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి సత్వర ఉపాధి, సమగ్రాభివృద్ధి కలిగిన జీవితాన్ని కూటమి ప్రభుత్వం అందించనుందని సిద్ధంగా ఉందని తెలియజేశారు. రాష్ట్రం పాలనకు, రాముని రాజ్యానికి తేడాను ప్రజలు ఇప్పుడు గమనిస్తున్నారని ప్రణవ్ గోపాల్ చెప్పారు.

# ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలి

**హౌసింగ్ రివ్యూలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: ఎన్.టి.ఆర్. కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీపడకుండా పనులను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో వ్యవహరించి మరింత పురోగతి సాధించాలని, లక్ష్యాలను నిర్దేశ గడువులోగా చేరుకోవాలని నిర్దేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఇళ్ల నిర్మాణ పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. లేఅవుట్ వారీగా సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాలకు మేరకు స్టేజ్ కన్వర్షన్ జరగాలని, నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందించాలని సూచించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసే విధంగా ఇప్పటి నుంచే వేగం పెంచాలని, తగిన కార్యాచరణ రూపొందించుకొని నాణ్యతకు పెద్దపీట వేస్తూ పనులను సాగించాలని కలెక్టర్ చెప్పారు. అనకాపల్లి జిల్లా కుంచంగి, సబ్బవరం మండలం పెదముషిడివాడలో స్థానికుల నుంచి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని, పనులు ముందుకు సాగటం లేదని హౌసింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే అనకాపల్లి జిల్లా కలెక్టర్ తో ఫోన్లో సంప్రదించి సమస్యను వివరించారు. పనులు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేఅవుట్ పరిధిలో ఉన్న గ్రావెల్ ను తవ్వకానికి అక్కడి పనుల వాడుకునేందుకు స్థానిక అధికారులు అభ్యంతరాలు తెలుపుతున్నారని తెలపగా మైన్స్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. భవిష్యత్తులో అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని చెప్పారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, డీఈలు సూర్యారావు, నారాయణ ప్రసాద్, లేఅవుట్ ఇన్‌ఛార్జులు ప్రత్యేక ఎం.పి. రమణమూర్తి, యూసీడీ పీడీ సత్యవతి, డీసీవో ప్రవీణ, ఎన్.డి.సి.లు శేష శైలజ, సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలవరం ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు తరలించాలి.

(7వ పేజీ నుంచి తరువాయి)

తరలించాలని, మిగిలిన ముంపు గ్రామాల్లో పూర్తిస్థాయిలో సర్వేలను పూర్తిచేసి పరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను జారీ చేశారు. లీడర్ సర్వేలో శాటిలైట్ చిత్రాల ద్వారా గుర్తించిన 48 గ్రామాలలో జియో టాకింగ్ చేయాలని, గ్రామసభలు నిర్వహించి పెసా చట్టం ప్రకారం కమిటీలను ఏర్పాటు చేసి ఆయా గ్రామాలకు దగ్గరలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ముంపు గ్రామాల ప్రజలు తమకు దగ్గరగా కాలనీలు ఎక్కడ కావాలంటే అక్కడ ఏర్పాటు చేసేలా అధికారులు సన్నాహాలు చేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటికే పోలవరం ముంపు బాధితుల కోసం నిర్మాణం చేపట్టిన కాలనీలు మూడు ప్రాంతాల్లో పూర్తి అవ్వగా మరో రెండు చోట్ల 99% పూర్తయినట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు నివేదికలను అందజేశారు. జిల్లా కలెక్టర్ పర్యటన నేపథ్యంలో ముంపు మండలాల్లోని అనేక గ్రామాల ప్రజలు తమ గ్రామాలను పోలవరం ముంపు గ్రామాల జాబితాలో చేర్చాలని, సర్వేలను పూర్తి చేయాలని, ఆర్ అండ్ ఆర్ పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలను అందజేశారు. ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించిన కలెక్టర్ వాటిపై పూర్తిస్థాయిలో సర్వేలు చేపట్టి జియో టాకింగ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు పోలవరం ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ , సబ్ కలెక్టర్, చింతూరు ఇంచార్జ్ ఐటిడిఏ పిఓ కల్పశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఏ పి ఓ ఐ టి డి ఎ , తాసిల్దార్లు ఎంపీడీవోలు రెవెన్యూ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఘనంగా అప్పలనరసింహం జయంతి వేడుకలు

**రికార్డు స్థాయిలో రక్తదానం - హాజరైన ప్రభుత్వ విప్ గణబాబు**

**గోపాలపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

పార్లమెంటు మాజీ సభ్యులు, వుడా మాజీ చైర్మన్ స్వర్గీయ పెతకంశెట్టి శెట్టి అప్పల నరసింహం 89వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు నేతృత్వంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో రికార్డుస్థాయిలో రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో చేపట్టిన రక్తదాన శిబిరంలో 1250 మంది దాతలు స్వచ్ఛందంగా పాల్గొని స్ఫూర్తి నిలిచారు. ముందుగా ఏర్పాటుచేసిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఎమ్మెల్యే పళ్ళ శ్రీనివాసరావు, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, పంచకర్ల రమేష్ బాబు, శాసన మండలి సభ్యులు బి చిరంజీవి, శాసనసభ మాజీ సభ్యులు పీల గోవింద్ తదితరులు పాల్గొని అప్పల నరసింహ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందిన అప్పల నరసింహం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. అంతకుముందు గణబాబు తదితరులు డైమండ్ పార్క్ లో ఏర్పాటుచేసిన అప్పల నరసింహం కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చేపట్టిన రక్తదాన శిబిరం రాష్ట్రస్థాయిలోనే ప్రథమంగా నిలిచింది. గత ఏడాది ఇక్కడే చేపట్టిన రక్తదాన శిబిరంలో 1050 మంది పాల్గొనగా ఈ ఏడాది 1250 మంది రక్తదానం చేయడంతో రికార్డును సాధించడం అయిందని, ఈ తరహా సేవా కార్యక్రమంలో పాల్గొని చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి గణబాబు అభినందనలు తెలిపారు.

# గూడచర్యం కేసులో ముగ్గురు అరెస్ట్..!

**విశాఖ క్రైం :ఫిబ్రవరి19 ప్రభాత వార్త**

పాక్ ఐఎస్ఐ సంబంధిత విశాఖపట్నం గూడచార్యం కేసులో మరో ముగ్గరిని స్థానిక పోలీసుల సహాయంతో జాతీయ దర్యాప్తు సంస్థ( ఎన్ఐఏ) అరెస్టు చేసింది. వీరిలో కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లా నుండి వేతన్ లక్ష్మణ్ టాండెల్ అలాగే అక్షయ్ రవి నాయక్ లను అరెస్ట్ చేయగా, కేరళలోని కొచ్చి నుండి అభిలాష్ పి.ఏ. అనే నిందితుడిని అరెస్టు చేశారు. వీరిని కట్టుదిట్టమైన భద్రతతో విశాఖలో కోర్టుకు హాజరు పరిచారు. ఈ కేసులో ఇప్పటికీ అరెస్టుల సంఖ్య ఎనిమిదికి పెరిగింది. జనవరి 2021లో ఆంధ్రప్రదేశ్‌లోని కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ ద్వారా మొదట ఐపిసి సెక్షన్లు 120 బి అండ్ 121ఏ, యూఏ(పి) చట్టంలోని సెక్షన్లు 17 అండ్ 18, అధికారిక రహస్యాల చట్టంలోని సెక్షన్ 3 కింద నమోదు చేసిన ఈ కేసులో ఎన్.ఐ.ఏ. ఇప్పటివరకు ఐదుగురు వ్యక్తులపై చార్జిషీట్ దాఖలు చేసింది. అరెస్టు అయిన ముగ్గురు నిందితులు సోషల్ మీడియా ద్వారా పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ (పి.ఐ.ఓ ల)తో సంబంధాలు కలిగి ఉన్నట్లు తేలింది. వారు కార్వార్ నావల్ బేస్, కొచ్చి నావల్ బేస్‌లోని భారత రక్షణ సంస్థల గురించి సున్నితమైన సమాచారాన్ని శత్రువులకు చేరవేశారు. ఎన్.ఐ.ఏ దర్యాప్తులో సమాచారానికి బదులుగా పి.ఐ.ఓల నుండి డబ్బును అందుకుంటున్నట్లు తేలింది. భారత వ్యతిరేక కుట్రలో భాగంగా, భారత నావికాదళానికి సంబంధించిన సున్నితమైన కీలక సమాచారాన్ని లీక్ చేయడంలో ఇటీవల పాకిస్తాన్ జాతీయుడు మీర్ బాలాజ్ ఖాన్, అరెస్టయిన నిందితుడు ఆకాష్ సోలంకితో కలిసి గూఢచార్యస్త్ర రాకెట్‌లో పాల్గొన్నారని ఎన్.ఐ.ఏ దర్యాప్తులో వెల్లడైంది. మీర్ బాలాజ్, సోలంకితో పాటు పరారీలో ఉన్న మరో పి.ఐ.ఓ అల్వెన్, మన్మోహన్ సురేంద్ర పాండా, అమాన్ సలీం షేక్‌లను 2023, జూన్ లో అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వీరి పై ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. ప్రస్తుతం కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో అరెస్ట్ అయిన ముగ్గురు నిందితులను పటిష్ట భద్రతతో విశాఖ కోర్టులో హాజరుపరిచారు. విశాఖ కోర్టుకు ముగ్గురు నిందితులు.. సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ రక్షణ రహస్యాల గూడచార్యం కేసులో ఎన్ఐఏ అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను పట్టిష్ట పోలీస్ భద్రతతో విశాఖ కోర్టులో హాజరు పరచడం జరిగిందని విశాఖ నగర సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో ఈ ముగ్గురిని ఎన్ఐఏ అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి రైలులో కట్టుదిట్టమైన భద్రత తో ఆ ముగ్గురు నిందితులను విశాఖ తీసుకువచ్చారని పేర్కొన్నారు. రైల్వేస్టేషన్ నుంచి కోర్టు వరకు విశాఖ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత కల్పించినట్లు చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు అంతా ఎన్.ఐ.ఏ పరిధిలో జరుగుతోందన్నారు.

# గంజాయి అణిచివేతపై ప్రత్యేక దృష్టి సారించండి

**జిల్లాల ఎస్పీలకు దిశా నిర్దేశం చేసిన డీఐజీ గోపీనాథ్ జెట్టి**

**అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త :**

గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించాలని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం పార్వతీపురం జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. విశాఖపట్నం రేంజ్ కార్యాలయం నుండి నిర్వహించిన ఈ సమీక్షలో గంజాయి నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఎన్.బి.డబ్ల్యూ అమలు, సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో కేసులు, హేయమైన నేరాలు సంబంధించిన కేసులు పై సమీక్ష నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న, గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి వారిపై ప్రత్యేక షీట్స్ తయారు చేయాలన్నారు. గంజాయి ఆస్తుల స్వాధీనానికి మరియు పీ.డీ యాక్ట్ పెట్టేందుకు వివిధ గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న కేసుల పురోగతిని విశ్లేషించి, వాటి పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హిట్ అండ్ రన్ కేసులలో బాధితులకు పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు సంబంధించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. అలాగే నేరాల నియంత్రణ, బాధితులకు న్యాయం కల్పించే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోక్సో, మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి కేసులను త్వరగా విచారణకు తీసుకువెళ్లాలని, బాధితులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్పీలు తుహిన్ సిన్హా, వకుల్ జిందాల్, అమిత్ బర్దర్, కె.వి.మహేశ్వర్ రెడ్డి, ఎస్.వి.మాధవరెడ్డి, ఇతర విశాఖపట్నం రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

# బయో యాక్టివ్ కాంపౌండ్‌ల ప్రయోజనాలపై గీతం సదస్సు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం సంయుక్తంగా "రీసెర్చి ట్రెండ్స్ ఇన్ థెరప్యూటిక్ అప్లికేషన్స్ ఆఫ్ బయో యాక్టివ్ కాంపౌండ్స్" అనే అంశంపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సు బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభం అయింది. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంతర్ విభాగ పరిశోధనల ద్వారా కొత్త అంశాలపై పరిశోధకులు దృష్టి సారించాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా జరుగుతున్న అధ్యాయనాలు వివరించారు. గీతం మూర్తి ప్రయోగశాలల అధిపతి ప్రొఫెసర్ బి.వి.ఆర్.టాటా మాట్లాడుతూ దాదాపు రూ. 100 కోట్ల వ్యయంతో గీతంలో అధునాతన ప్రయోగశాలలను అభివృద్ధి చేశామని, వీటి ద్వారా జరిపే పరిశోధనల ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. సముద్రశాస్త్ర అధ్యయనాల ద్వారా మానవాళికి ఉపయోగపడే బయోయాక్టివ్ కాంపౌండ్‌లను గుర్తించవచ్చునన్నారు. సింథటిక్ మూలకాల కంటే ప్రకృతి నుంచి లభించే జీవ మూలకాలకు ప్రయోజనం అధికంగా ఉంటుందన్నారు. గీతం రిసెర్చి డవలప్‌మెంట్ సెల్ డ్కెరక్టర్ ప్రొఫెసర్ ఎన్.సత్యంనారాయణ మాట్లాడుతూ గీతం విశాఖ, బెంగళూరు, హైదరాబాద్ ప్రాంగణాలలో పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గీతంలో పరిశోధనలు జరిపే వారికి మూర్తి ఫెలో షిప్‌లు అందజేస్తున్నామని వెల్లడిరచారు. డిఎస్‌టి మాజీ సలహదారు డాక్టర్ మీనాక్షి మున్షి వివిధ కేంద్ర పరిశోధన సంస్థలు అందిస్తున్న రీసెర్చి నిధులను వాటిని పొందడానికి అనుసరించాల్సిన మార్గాన్ని వివరించారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ జి.రవికుమార్ పాల్గొని వివరాలను వెల్లడిరచారు.

# గీతంలో ఛత్రపతి శివాజీ 395వ జయంతి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ 395వ జయంతిని బుధవారం తేది: 19%-02-%2025 న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. భారతీయతను, దేశభక్తిని నిండుగా కలిగి ఉండి నాయకత్వ లక్షణాలతో మొఘల్ దాడుల నుంచి మరాఠా ప్రాంతాన్ని రక్షించుకోవడంలో అసమాన పోరాట పటిమను శివాజీ కనబరిచాడని, శివాజీ చిరస్మరణీయుడని గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పేర్కొన్నారు. గీతం ఆవరణలోని శివాజీ విగ్రహం శివాజీ విగ్రహం వద్ద నివాళు లర్పించారు. దేశ భక్తి, విజయ సాధనపై పోరాట పటిమను విద్యార్థులు చత్రపతి జివాజి నుంచి స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రో%-%వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాటిజి డ్కెరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, గీతం విద్యార్థి విభాగం డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్, గీతం వివిధ విభాగాల డ్కెరక్టర్‌లు, వివిధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో విఆర్ఎస్ ప్రక్రియ ప్రారంభం

(7వ పేజీ నుంచి తరువాయి)

ఈ జాబితా నుంచి తొలగించారు. విఆర్ఎస్ తీసుకునేందుకు 1,100 మందికి అర్హత ఉన్నట్లు గుర్తించారు. మరో 110 మంది విధి నిర్వహణలో అద్భుత ప్రతిభ చూపించినందున వీరి దరఖాస్తులను పరిగణలోకి తీసుకోలేదు. వీరు అపీల్ కు వెళ్లేందుకు అవకాశం కల్పించారు. వీరి అభ్యర్థనను యాజమాన్యం పరిగణలో తీసుకుంటే వీరికి వీఆర్ఎస్ తీసుకునే అర్హత లభిస్తుంది. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని ఆమోదం తెలిపిన దరఖాస్తులకు సంబంధించిన వారి వివరాలను బుధవారం విడుదల చేసిన తొలి జాబితాలో పేర్కొంది. బుధవారం సుమారు 200 మంది జాబితా విడుదల చేయగా, అందులో 18 మంది దరఖాస్తులను రిజెక్ట్ చేసింది. వీరు విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందున వీరి దరఖాస్తులను విఆర్ఎస్ జాబితా నుంచి తొలగించారు. వీరు వీఆర్ఎస్ తీసుకునేందుకు మళ్లీ ఆ పీల్కు వెళ్లొచ్చు. వాటిని యాజమాన్యం పరిగణలోకి తీసుకుంటే విఆర్ఎస్ కు అర్హత లభిస్తుంది. లేకుంటే వారి యధావిధిగా విధులలో కొనసాగవలసి ఉంటుంది. బుధవారం వి.ఆర్.ఎస్ తీసుకున్న వారిలో నాన్ వర్క్స్ విభాగంలో నాన్‌ఎగ్జిక్యూటివ్ క్యాడర్ నుంచి సీనియర్ మేనేజర్ స్థాయి ఉద్యోగులు ఉన్నారు. వర్క్స్ విభాగంలో వివిధ స్థాయి ఉద్యోగులకు సంబంధించిన విఆర్ఎస్ జాబితాను గురువారం విడుదల చేయనున్నారు. ఈ జాబితాలో విఆర్ఎస్ తీసుకున్న వారికి నెల రోజులు నోటీస్ పీరియడ్ ఉంటుంది. ఈ నెల రోజుల్లో విఆర్ఎస్ తీసుకున్న ఉద్యోగులకు కంపెనీ నుంచి రావాల్సిన వివిధ అలవెన్సులు, జీతభత్యాలు చెల్లించనున్నారు.

# రూ.4 కోట్ల భూ కుంభకోణంలో వెలుగు చూస్తున్న వాస్తవాలు

(7వ పేజీ నుంచి తరువాయి)

ఈ కుంభకోణం బయటికి వస్తే మాడుగుల నియోజకవర్గం రాజకీయ ముఖచిత్రం మారిపోయే పరిస్థితి ఉందని మండలం మొత్తం చర్చ సాగుతోంది. ఎందుకంటే ఈ భూమి స్వాధీనం వెనుక ఇద్దరి వ్యక్తుల కుట్ర, వీరికి మద్దతుగా పెద్ద తలకాయలు హస్తం ఉన్నట్లు, ఆ భూమి స్వాధీన పరుచు కుంటున్నవారు ఎవరు అనేది గత కొంత కాలంగా మండలంలో సైతం చర్చ జరుగుతుంది. ఈ అంశంపై రాజకీయ నాయకులు గ్రామానికి ఎవరు వచ్చినా, గ్రామ ప్రజలందరు ప్రశ్నించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ కుట్రను గురించి గ్రామ ప్రజలందరు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి కి సుమారు 200 మంది విడివిడిగా గ్రామ ప్రజలందరూ లేఖల ద్వారా ఫిర్యాదు చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారు. విచారణలో సంచలన విషయాలు బయట పడుతున్నట్లు , దర్యాప్తు చేయాలా వద్దా అనే ఆలోచనలో పడినట్లు వినికిడి. విచారణ పూర్తయితే దీని వెనుక ఉన్నా వ్యక్తులు, జరుగుతున్న కుట్ర కుంభకోణం అంతా బయటపడుతుందని గ్రామ ప్రజలు భావిస్తున్నారు.

# 'భారత్ గౌరవ్ ట్రైన్'లో చార్ధామ్ యాత్ర

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

చార్ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే వారి కోసం మొదటి 'భారత్ గౌరవ్ ట్రైన్' అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఉత్తరాఖండ్ ప్రభుత్వ యూనిట్ గఢ్వాల్ మండల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (జీఎంవీఎన్) ప్రజా సంబంధాల అధికారి వీరేందర్ సింగ్ రాణా తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు హరిద్వార్, యమునోత్రి, గంగోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్ ప్రాంతాలను కవర్ చేస్తుందన్నారు. 16 రోజుల పూర్తి స్థాయి ప్యాకేజీ టూర్ మే 8, 2025న ప్రారంభం కానుందన్నారు. ప్రస్తుతం బుకింగ్‌లు తెరుచున్నాయని తెలిపారు. 1ఏసీ, 2ఏసీ, 3ఏసీ, స్లీపర్ కోచ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. గమ్యస్థానాలు, మార్గాల గురించి సమాచారం ఉంటుందన్నారు. ఎంటర్టైన్మెంట్ సిస్టమ్, సీసీటీవీ కెమెరాలు, టూర్ మేనేజర్, హౌస్ కీపింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది ప్రతి కోచ్‌లో ఉంటారన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పర్యాటక రైలు సేవా సంస్థ టూర్ టైమ్స్ రీజనల్ మేనేజర్ రమేశ్ అయ్యంగార్ మాట్లాడుతూ ఈ పవిత్ర యాత్రను భారతీయ రైల్వేలు, టూర్ టైమ్స్ భాగస్వామ్యంతో అందుబాటులోకి తీసుకు వస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక ప్యాకేజీలో సైట్ సీయింగ్, హోటల్ వసతి (రాత్రి బస ఉన్న ప్రాంతాల్లో) అందించబడుతుందన్నారు. యాత్ర మొత్తం రైలు లోపల, బయట హోటళ్లలో దక్షిణ భారతీయ భోజనం అందించబడుతుందన్నారు. ప్రయాణికులు తమ లగేజీని కోచ్‌లోనే ఉంచుకొని యాత్రా ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. ఇది యాత్రను మరింత సౌకర్యవంతంగా మారుస్తుందన్నారు. వృద్ధులకు ఇది ప్రత్యేక టూర్ గా ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎల్టీసీ, ఎల్ఎఫ్సీ సౌకర్యం ఉపయోగించుకోవచ్చన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ 33 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. థర్డ్ ఏసీకి రూ. 70,500, సెకెండ్ ఏసీకి రూ. 75,500, ఫస్ట్ ఏసీకి రూ. 82,500, స్లీపర్ రూ.58,500 చార్జ్ కలదన్నారు. బుకింగ్, మరింత సమాచారం కోసం వెబ్‌సైట్: %www.tourtimes.in%, 9160021414 / 9160091414 మొబైల్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

# వెహికల్స్ రిటర్న్ మేళా



**విశాఖ క్రైం : ఫిబ్రవరి19 ప్రభాత వార్త**

విశాఖ నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆధ్వర్యంలో బుధవారం వెహికల్స్ రిటర్న్ మేళాను నిర్వహించారు. విశాఖ పోలీసు కమిషనరేట్ పరిధిలో గల అన్ని పోలీసు స్టేషన్ల ఆవరణలలో అలాగే పిఎం పాలెం వద్ద గల డంపింగ్ యార్డులో యజమానులు లేని వాహనాలు చాలా కాలంగా పడిఉన్న వాహనాల తొలగింపు ప్రక్రియ మొదటి దశ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా స్టేషన్లలో వదిలి వేయబడిన వాహనాలను గుర్తించి వెహికల్స్ రిటర్న్ మేళా నిర్వహించారు. తొలి దశగా 152 వాహనాలను వాటి యజమానులకు అప్పగించారు. నగరంలో అన్ని పోలీసు స్టేషన్లను పలు మార్లు సందర్శించిన సిపి చాలా చోట్ల నిరుపయోగంగా వాహనాలు పడి ఉండడం గుర్తించి, వాటినీ సంబంధిత యజమానులకు అందజేయడం, మిగిలిన వాహనాల తొలగింపు ప్రక్రియ, వేలం ప్రక్రియకు తీసుకోవలసిన చర్యలను ముమ్మరం చేసారు. దీనిలో భాగంగానే మొదటి దశ వెహికల్స్ రిటర్న్ మేళా నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 1149 యజమానులు లేని వాహనాలను గుర్తించడం జరిగింది. వాటిలో 869 వాహనాలు లా అండ్ ఆర్డర్, 280 క్రైం నకు చెందినవి. 115 వాహనాలు పలు నేరాలకు సంబంధించినవిగా, నేరాలు చేయుటకు వాడినవిగా గుర్తించడం జరిగింది. సదరు వాహనాలలో 559 వాహనాలకు పోలీసు వారి థర్డ్ ఐ ద్వారా , ఆర్.టి.ఓ వారి ద్వారా యజమానుల చిరునామా సేకరించి, అందులో 272 మంది యజమానులను గుర్తించడం జరిగింది.

**మరో విడత వెహికల్స్ రిటర్న్ మేళా..**

త్వరలోనే మరో విడత వెహికల్స్ రిటర్న్ మేళాను నిర్వహిస్తామని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ వదిలి వేయబడిన వాహనాలు గుర్తించి, వాటి యజమానుల వద్దకు పోలీసులే వెళ్లి వారి వాహనాలు అప్పగించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ మేళాను నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ వెహికల్స్ రిటర్న్ మేళా నిర్వహణకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని త్వరలోనే అందరికీ తెలియజేస్తామని వెల్లడించారు.

# గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ప్రధాన వైద్య అధికారి



**గాజువాక,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :**

గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను విశాఖజిల్లా వైద్యఅధికారి జగదీశ్వ రరావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బందితో జాతీయ ఆరోగ్య కార్య క్రమాల గురించి సమీక్ష చేశారు. ఓపీ, ఐపీ సేవలు, డయాగ్నొస్టిక్ సేవలు, ఆరోగ్య కేంద్రంలో మందులు లభ్యత, ఎన్సీడీ సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను సందర్శించి ప్రతి నెల 3వ శనివారం శుభ్రత పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ బద్రి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.

# చిన్న, మధ్యతరహా పత్రికలకు అండగా ఉంటాం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

రాష్ట్రము లో చిన్న, మధ్య తరహా పత్రికలకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఏజే) గంట్ల శ్రీనుబాబు అన్నారు. బుధవారం విశాఖ పౌరగ్రంథాలయంలో ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జర్నలిస్టులంతా తమ సమస్యలను, ఇబ్బందులను తెలియజేశారు. అనంతరం జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఫెడరేషన్ అర్బన్ అధ్యక్షుడు పి. నారాయణ్ లు మాట్లాడుతూ, చిన్న, మధ్య తరహా మాసపత్రికలకు ప్రభుత్వపరంగా న్యాయం చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తామన్నారు. ప్రధానంగా ఎంప్యానెల్మెంట్ తో సంబంధం లేకుండా అక్రిడేషన్ల ప్రక్రియను సులభతరము చేయాలని అలాగే, ప్రతి నియోజకవర్గానికి ఒక అక్రిడేషన్ మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, అర్హత ఉన్న పత్రికలకు తప్పనిసరిగా ఎంప్యానెల్మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరుతామన్నారు. అలాగే ప్రభుత్వపరంగా ఏటా చిన్న, మధ్య తరహా పత్రికలకు కూడా అవసరమైన మేరకు ప్రకటనలిచ్చి ప్రోత్సహించాలన్నారు. సమాజంలో పెద్ద పత్రికలతో పాటు చిన్న పత్రికలు కూడా నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నాయన్నారు. ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో స్మాల్ అండ్ మీడియం న్యూస్పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ అధ్యక్షుడు జగన్మోహన్, కార్యదర్శి కె.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కె.మదన్తోపాటు చిన్న, మధ్య తరహా పత్రికల నుంచి సుమారు వంద మంది జర్నలిస్టులు, వివిధ పత్రికలకు చెందిన సంపాదకులు, ఆయా అసోసియేషన్ల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రయూనీ ఎక్సుర్ట్స్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

విదేశీ విద్యను అభ్యసించాలి అనుకునే వారికి యూని ఎక్సుర్ట్స్ సంస్థ అవకాశం కల్పిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ శుక్రవారం ద్వారాకనగర్ లో గల సంస్థ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ అనిత కొమ్మరాజు తెలిపారు. బుధవారం వైజాగ్ లోని యూనిక్సుర్ట్స్ సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ప్రారంభం అవుతుంది అన్నారు. ఇందులో 20 కి పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు యు ఎస్ ఎ,యుకే,కెనడా, అస్ట్రేలియా,దుబాయ్, మరియు జెర్మనీ దేశాలు పాల్గొంటున్నాయి అని విద్యార్థులకి ఇది ఒక సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు. ఈ ఫెయిర్ కి హాజరు కావడం ద్వారా అప్లికేషన్ ప్రాసెస్, వీసా సర్వీస్, మాక్ ఇంటర్వ్యూ మరియు 60 శాతం స్కాలర్షిప్ పొందవచ్చని తెలిపారు.విద్యార్థులు పూర్తి చేసిన చదువు పని అనుభవాలు ప్రకారం ఆన్ స్పాట్ ప్రొఫైల్ అసెస్మెంట్ పొందుతారు అన్నారు. ఈ ఫెయిర్ కి హాజరు అయ్యే విద్యార్థులు నేరుగా విశ్వవిద్యాలయ ప్రతినిధులతో మాట్లాడవచ్చు అన్నారు. అలాగే హాజరు అయిన విద్యార్థులు కి లక్కీ డ్రా తీసి లక్ష రూపాయల విలువ చేసే ఫ్రీ ఎయిర్ టికెట్ గెలుపొందే అవకాశం కల్పిస్తున్నామన్నారు.పూర్తి వివరాలుకు 7785 968 968 ను సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు. ఈ సమావేశం లో శారన్ ,సైదా,మరియు రేఖ తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థికి మద్దతు పలికిన టిడిపి

(7వ పేజీ నుంచి తరువాయి)

ఇస్తున్నామని అన్నారు. విద్యా మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో , రఘు వర్మ లాంటి వ్యక్తులు శాసన మండలి లో నిలిస్తే విద్యా రంగ అభివృద్ధి కి మంచి నిర్ణయాలు తీసుకుంటారు అని అన్నారు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో పాకలపాటి రఘు వర్మ కు మద్దతిచ్చినట్టు ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ప్రకటించారు. అభ్యర్థి పాకలపాటి రఘు వర్మ మాట్లాడుతూ రాష్ట్ర కోసం అను నిత్యం కష్ట పడే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, వారి నాయకత్వాన్ని మద్దతివ్వాలి. ఉత్తరాంధ్ర వెనుకబాటు రూపు మాపాలని లక్ష్యం తో ముందుకు వచ్చాను. రెండు పర్యాయాలు శాసన మండలి సభ్యుడిగా ఉన్నాను. మరో సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. శాసనమండలి మాజీ సభ్యుడు ఏ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ జగన్ రెడ్డి మూడు రాజదానులు కల తిప్పి కొట్టినవి గత శాసన మండలి ఎన్నికలు అని అన్నారు.ముందు నుంచి రాష్ట్ర భవిష్యత్ కోసం కూటమి గానే నిలిచాం. ఉత్తరాంధ్ర లో టీచర్ ఓటర్లు రఘు వర్మ అండగా నిలుస్తున్నారు.టిడిపి హయాంలోనే ఎక్కువ టీచర్ పోస్టులు నియామకాలు చేశారు. 30 శాతం మించిన ఫిట్ మెంట్ ఇచ్చింది ఒక్క చంద్రబాబే అని పేర్కొన్నారు. శాసనమండలి విప్ డాక్టర్ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పారదర్శకమైన బదిలీ నియామావళి సిద్ధం చేస్తున్నారు. జూనియర్ కళాశాలలు మెరుగు పరుస్తున్నాం. మోడల్ స్కూల్ కోసం కూడా సర్వీస్ రూల్ తీసుకొస్తున్నారు అని తెలిపారు . సమావేశంలో శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు , వంశీ క్రిష్ణ శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# పెతకంశెట్టికి ఘన నివాళులు

**అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త**



: పార్లమెంటు మాజీ సభ్యులు పెతకంశెట్టి అప్పల నరసింహం 89వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నాగులాపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు తనయుడు మౌర్య సింహ పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అప్పల నరసింహం 89వ జయంతి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా మౌర్య సింహ మాట్లాడుతూ తన తాత పుట్టిన ఊరులో ప్రతి ఏడాది పుట్టినరోజు కార్యక్రమాలు చేపడుతున్న నాగులపల్లి గ్రామస్తులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. తాతయ్య విగ్రహం ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల్లో సిసి రోడ్లు వేసి ఈ ప్రాంతాన్ని అద్భుతంగా తయారు చేసినటువంటి ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, వైస్ ఎంపీపీ. చందాడ దేవి, నాగులపల్లి గ్రామ సర్పంచ్ జామి చిన్నమ్మలు, ఉప సర్పంచ్ గోసాల గోవింద్, దాడి ముసలి నాయుడు, సుందరపు కనక అప్పారావు కాళ్ల చంద్రమోహన్, పొలమరశెట్టి మురళి, బొడ్డేడ అప్పలనాయుడు, మల్ల నర్సింగరావు, బొడ్డేటి వెంకట్ రమణ, సుందరపు ధనలక్ష్మి, పెదకం శెట్టి రాజు నాయుడు, సరోజిని, పొలమరశెట్టి నాగు, మల్ల అప్పలనాయుడు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితుల సమక్షంలో క్షీరాధివాసం..



ఎలమంచిలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

కొత్తపేట శ్రీ పర్వత వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం కొత్త వేద పండితుల సమక్షంలో క్షీరాధివాసం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.. వేద పండితులు బ్రహ్మ శ్రీ కృష్ణ శర్మ, భాగవతుల శ్రీనివాస శర్మల ఆధ్వర్యంలో కొత్త ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 35 ద్రవ్యాలతో కొత్త విగ్రహాలకు అభిషేకం చేశారు. వేద పండితుల పూజల అనంతరం భక్తులు మహాబలిపురం నుంచి తీసుకువచ్చిన కొత్త విగ్రహాలపై పాలు పోసి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులు బండారు సత్య బంగారు శెట్టి, పెద్దింటి సూర్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాలు...



ఎలమంచిలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మండలంలోని జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు హిందీ భాష విశిష్టత గురించి వ్యాసరచన పోటీలు హిందీ పద్య పోటీలు హిందీ గాయ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ఏవీహెచ్ శాస్త్రి మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యత గురించి హిందీ భాష మన జాతీయ భాష కాబట్టి ప్రతి ఒక్కరూ బాష పట్ల మంచి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ భాష ఉపాధ్యాయులు వెంకట శివ, కృష్ణారావు, రమణ, అప్పలనాయుడు, సత్యనారాయణ, సుబ్బారావు, సుధాకర్, చిట్టి రాజు, షబ్బీర్ విద్యార్థులు పాల్గొన్నారు

## 22న విద్యుత్ వినియోగదారుల సదస్సు

అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

అనకాపల్లి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. సీజీఆర్ఎఫ్ / ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో 22వ తేదీ ఉదయం పదిన్నర గంటల నుంచి ఒంటిగంటన్నర వరకూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు సీజీఆర్ఎఫ్ ఛైర్ పర్సన్ డా.బి.సత్యనారాయణ (రిటైర్డ్ జడ్జి), సాంకేతిక సభ్యులు బి.సులేఖ రాణి, ఆర్థిక సభ్యులు షేక్ బాబర్ హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు వినియోగదారులు విచ్చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## ప్రేమ సమాజంలో వృద్ధులకు పిల్లలకు పండ్లు పంపిణీ

ఎలమంచిలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



స్థానిక గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యలమంచిలి విద్యార్థులు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కొక్కిరాపల్లిలో ఉన్న ప్రేమ సమాజం సందర్శించారు. అక్కడ ఉన్న వృద్ధులకు పళ్ళు, అనారోగ్యంతో బాధపడే వారికి టాబ్లెట్స్ పంపిణీ చేశారు. అనాదశ్రమంలోని అనాథ పిల్లలకు పళ్ళు, ఇచ్చి వారితో ఒక పూట గడిపారు. అనాధ పిల్లలు, వృద్ధులకు కావలసిన సహాయం విద్యార్థులు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అవసరంలో ఉన్న మానవులకు సేవ చేయటం మాధవునికి సేవ చేయటమేనని విద్యార్థులు అందరూ తోటి మనిషికి సహాయం చేయటం నేర్చుకోవాలని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా.అర్జున అప్పారావు విద్యార్థులకు తెలిపారు. కళాశాల అధ్యాపకులు డా.సుజాత, కుమారి నాగలక్ష్మి, కుమారి రాజేశ్వరి, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అనాధాశ్రమంలో ఉన్న వారికి అవసరమైన వివిధ వస్తువులను అందజేశారు.

## రఘువర్మ విజయానికి ఏపీటీఎఫ్ విస్తృత ప్రచారం



నక్కపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఓటర్‌కి వందనం కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘు వర్మకి మద్దతు కోరుతూ ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కేకేఎల్ఎన్ ధర్మారావు నక్కపల్లి మండలంలో గల వివిధ ఉన్నత పాఠశాలతోపాటు కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలను బుధవారం సందర్శించి రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పాకలపాటి రఘువర్మని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ డి.కొండలరావు, నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులు వై.కృష్ణ, ప్రధాన కార్యదర్శి సిహెచ్.అప్పలరాజు, విశ్రాంతి ఉపాధ్యాయులు బి.సింహాచలం, బి.లక్ష్మణరావు, డి.నాగేశ్వరరావు, కె.సూర్యారావు, కె.రాజేష్, జి.సురేష్, యం.కిరణ్ కుమార్, కే జగదీష్, ఎస్.శ్రీను, ఎం. సత్తిబాబు తదితరులు ఉన్నారు.


వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖ జిల్లా గాజువాక స్టాఫ్ రిపోర్టర్, పెదగంట్యాడ, అక్కిరెడ్డిపాలెం, స్టీల్‌ప్లాంట్, అగనంపూడి, లంకెలపాలెం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 20-02-2025 గురువారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట విశాఖపట్నం, ఫోన్ నెం. 98483 06312




## 12వ పిఆర్‌సి కోసం మాట్లాడని ప్రభుత్వం :యూటీఎఫ్

నక్కపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఉద్యోగులకు సంబంధించిన 2023 జూలై 1 నుంచి రావాల్సిన 12వ పి.ఆర్.సి కోసం ఎక్కడ మాట్లాడకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణమైన చర్యని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బుధవారం యూటీఎఫ్ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం 11వ పిఆర్‌సిలో 23శాతం ఫిట్మెంట్ మాత్రమే ఇచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేసిందని, ఇప్పుడు ఈ ప్రభుత్వం 12విఆర్‌సి కి సంబంధించి ఒక మాట అయినా మాట్లాడకుండా ఉండటం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర వ్యతిరేకత కనబరుస్తున్నారని తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పిఆర్సి కమిషన్ వేసి ద్రవ్యోల్బణం ఆధారంగా ఉద్యోగుల వేతనాలను స్థిరీకరించటం ఉద్యోగుల హక్కు అని తెలిపారు. ఈ హక్కుని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12వ పిఆర్సి చైర్మన్ నియమించాలి అని, రిపోర్టు వచ్చేలోపు ఐఆర్ 30% ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన సుమారు 25 వేల కోట్ల రూపాయల బకాయిలు తక్షణం చెల్లించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. ప్రభుత్వ బడిపట్ల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయుల పని ఉండాలని సూచించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చిన్నబ్బాయి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, ఉద్యోగ ఉపాధ్యాయ హక్కులను నిలబెట్టే దానికోసం ఫిబ్రవరి 27న జరుగుతున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కోరెడ్ల విజయగౌరీని గెలిపించాలని కోరారు.జిల్లా గౌరవ అధ్యక్షులు పంపనబోయిన వెంకట్రావు, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డి.ఆర్‌కె.శాస్త్రి, జి.మహేష్, మండల గౌరఅధ్యక్షులు చుక్కల సత్యనారాయణ, మూర్తి, కోశాధికారి కె.వి సత్యనారాయణ,పి. శ్రీకాంత్,మాడెం సత్యనారాయణ, జయ్‌నాయక్, టి.నానాజీ, పి.దుర్గాప్రసాద్, జి.ప్రవీణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాస్టర్ ఏడిదను అభినందిస్తున్న తల్లిదండ్రులు.!

నక్కపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షల్లో తను చదువు చెబుతున్న పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏకైక లక్ష్యంతో విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందిస్తున్నారు. మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు విషయంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ క్లబ్ వ్యవస్థాపకులు ఏడిద వెంకటరావు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు సి ,డి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను పాఠశాల విడిచిపెట్టిన దగ్గర నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేకంగా వారికోసం తరగతులు నిర్వహిస్తున్నారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉద్దేశంతో వెంకటరావు మాస్టర్ చేస్తున్న ప్రయోగాన్ని తల్లిదండ్రులు స్వాగతిస్తూ ఆయనను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు ఆధ్వర్యంలో అభినందిస్తున్నారు. మా గ్రామానికి మంచి ఫలితాలు రావాలని ఉద్దేశంతో సమయం కేటాయించాల్సి వచ్చిందని మాస్టర్ చెప్పారు.



## విద్యార్థులకు నైపుణ్యత పరీక్షలు

నక్కపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ క్లబ్ వ్యవస్థాపకుడు వై వెంకట్రావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దొడ్డుగల్లులో విద్యా శాఖ ఆదేశాలు అనుసరించి పాఠశాలలో భాష ఉత్సవాల్లో భాగంగా ఆంగ్లభాషలో విద్యార్థులకు ఏకాగ్రత, సమయ పాలన, చేతి వ్రాత అభివృద్ధి పరిచేందుకు విద్యార్థులకు వ్యాసరచన, ఆంగ్ల పద అన్వేషణ, వాయిస్ మోడలేషన్ కోసం రైమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయు రాలు బి.కవిత, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 2న ఉపమాక వెంకటేశ్వర స్వామి పెళ్లిరాట మహోత్సవం

నక్కపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర కలియుగ దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా ఈనెల 24వ తేదీన పెళ్లిరాట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు బుధవారం తెలిపారు. వార్షిక కళ్యాణోత్సవాలు మార్చి 10వ తేదీ నుంచి ఐదు రోజులు పాటు జరగనున్న నేపథ్యంలో సాంప్రదాయ బద్ధంగా పెండ్లిరాట మహోత్సవం నిర్వహించాల్సి ఉంది కనుక ఆ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు జయప్రదం చేయాలని కోరారు.


## స్వచ్ఛమైన గ్రామాలకు తోడ్పాటున అందించే సంపద కేంద్రాలు అభివృద్ధి చేసుకోవాలి...

### జిల్లా రిసోర్స్ కో ఆర్డినేటర్ (డిపిఆర్‌సి) నాగలక్ష్మి

గొలుగొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



స్వచ్ఛమైన గ్రామాలుగా తీర్చిదిద్దే సంపద కేంద్రాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా రిసోర్స్ కో ఆర్డినేటర్ (డిపిఆర్‌సి) నాగలక్ష్మి అన్నారు. నర్సీపట్నం డివిజన్ పరిధిలో 13 మండలాల చెందిన పంచాయతీ కార్యదర్శులు, క్లాత్ మిత్రాలకు బుధవారం జోగంపేప పంచాయతీ చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద చెత్త నుంచి సంపద తయారీ నిర్వహణపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపిఓ శిరీష రాణి పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పొడి చెత్త తడి చెత్త వేరు చేసి తద్వారా సంపదను సృష్టించడం పై అవగాహన కల్పించారు. అనంతరం డి పి ఆర్ సి నాగలక్ష్మి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో రెండు డివిజన్‌లో కోటపాడు మండలం చౌడువాడ పంచాయతీ గొలుగొండ మండలం జోగంపేట చెత్త నుంచి సంపద తయారీ నిర్వహణ పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అందరు ఈ నెల 22 తేదీ లోగా చెత్త నుంచి సంపద తయారీ నిర్వహణ అనుసరించ పద్ధతులు కార్యక్రమాలు పూర్తి చేయాలి అన్నారు. వాడి వదిలేసిన ఏ ఒక్క వస్తువు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి చేరాలి సూచించారు. రోడ్డు పై ఎలాంటి చెత్త కనిపించకూడదు అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసి క్లాప్ మిత్రులకు అందజేయాలని దీనిపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించవలసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పై ఉందన్నారు. కంపోస్టు ఎరువు వాడటం వల్ల ఆరోగ్యం కరమైన పంటలు తక్కువ పెట్టుబడితో పండుతాయి అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో మేరీ రోజ్ పంచాయతీ కార్యదర్శులు క్లాత్ మిత్రాలు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

నర్సీపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విఎస్ఎన్ బ్లడ్ బ్యాంక్ సర్వీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు హాజరైన ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ సుధాశారదా మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు, రాజకీయ నాయకుల పుట్టిన రోజు సందర్భంగా నిర్వహిస్తారని, అయితే దేశం కోసం, ధర్మం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి పేరుతో నిర్వహించడం హర్షణీయమన్నారు. రిషి కళాశాల కరస్పాం డెంట్ సతీష్ బీజేపీ జిల్లా సహ సభ్యత్వ ప్రముఖ పాకలపాటి అరవింద్ రాజు, రిషి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మురళీ కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం పదో వార్షికోత్సవ వేడుకలు



నర్సీపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

నర్సీపట్నం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం పదో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు 108 కళాసాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద పంచామృత అభిషేకాలు, గణపతి హెూమం, సౌర హెూమం, రుద్ర హెూమం, నారాయణ హెూమం నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి.. జిల్లా కలెక్టరు విజయకృష్ణన్

అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



జిల్లాలో ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా సమన్వయ కమిటీ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర లైటింగు ఏర్పాటు చెయ్యాలని, స్పీడ్ బ్రేకర్లు దగ్గర కలర్ పెయింటింగ్ వెయ్యాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ రహదారులలో జరిగిన రోడ్డు ప్రమాధాలు, ప్రమాదం వలన చనిపోయిన వారి సమగ్ర వివరాలను మరియు మండలాల వారిగా తదుపరి జరిగే సమావేశానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాల వలన చనిపోయిన వారికి పరిహారం త్వరతగతిన అందేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఏ కారణం వలన జరుగుతున్నాయో ప్రమాద స్థలానికి వెళ్లి పరిలించాలన్నారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేయాలని, ధరించని వారికి అపరాధ రుసుము వసూలుచేయాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం, అతివేగం వలన జరిగే ప్రమాదాల గురించి అందరికీ అవగాహన కల్పించాలని, పోస్టర్లను అతికించాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కూడళ్లలోను, తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాల వద్ద సి.సి. టి వి కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రజలు స్పందించి క్షతగాత్రులను తక్షణమే దగ్గరలోని ఆసుపత్రిలో చేర్పించాలని తెలిపారు. ప్రమాదాలలో గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందేలా చూసే వారికీ అవార్డులను ప్రకటించాలని, ఇందుకు స్థానిక ఎంపీడీఓ, ఎస్హెచ్ఓల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదకర రహదారులు, మలుపుల వద్ద ముందుగా గుర్తించే ప్రమాద హెచ్చరికల బోర్డులను ఏర్పాటుచేయాలన్నారు. ట్రాఫిక్ ను నియంత్రించేందుకు జంక్షన్ల వద్ద సిగ్నల్ లైట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని, ఇందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం రావాలని, ఇందుకు అవసరమైన ర్యాలీలను, ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి వి. మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని కృషి చేస్తామన్నారు. ఇప్పటికే హెల్మెట్ ధారణ చేయనివారిని, స్పీడ్‌గా వాహనాలు నడిపే వారిని, రాంగ్ రూట్ లలో నడిపే వారిని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిని గుర్తించి అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని, లారీ, ఆటో డ్రైవర్లు, ఆర్టిసి డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి రవి కుమార్, జిల్లా ట్రాఫిక్ రికార్డు బ్యూరో డి ఎస్పీ వి.మోహన్ రావు, రోడ్లు భవనాల శాఖ డి ఇ విద్యా సాగర్, జి వి ఎమ్ సి అధికారులు, జాతీయ, రాష్ట్ర రహదారుల అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, పోల్సి ఇన్స్పెక్టర్లు, ఇతర శాఖాధికారులు, కమిటి సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ చైర్మన్‌ను కలిసిన బుద్ధ



అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజుని బుధవారం మాజీ ఎమ్మెల్సీ భీమవరం నియోజవర్గం పరిశీలకులు బుద్ద నాగ జగదీశ్వరరావు తమ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి తీసుకుంటున్న అంశాలను రామరాజుకి వివరించారు. అనంతరం రామ రాజును బుద్ద శాలువతో సత్కరించారు.

## ఘనంగా శ్రీ సీతారాముల ఆలయ వార్షికోత్సవం



కసింకోట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

కసింకోట మండలం పరవాడపాలెం గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా ఈసందర్భంగా గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలం కూటమి నాయకులు స్థానిక సర్పంచ్, బలిజ మంగా మునిలి నాయుడు నాయుడు, ఉగ్గిన రమణమూర్తి పాల్గొన్నారు.

## టీడీపీ కేడర్‌ను గాలికొదిలేసారు.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లాను కలిసిన అనకాపల్లి నాయకులు



అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులను గాలికొదిలేశారని ఈ మేరకు పార్టీ నాయకులు బుధవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట వంటిదని అన్నారు. పొత్తులో భాగంగా ఎమ్మెల్యే సీటు జనసేనకు, ఎంపీ సీటు బీజేపీకు కేటాయించారని, అధిష్టానం నిర్ణయాన్ని గౌరవించి ఎన్నికల్లో వారి గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వచ్చిందని అన్నారు. పార్టీ జెండా అంటే తెలియని వారికి పదవులు ఇస్తున్నారని, 40 ఏళ్ళుగా అంకితభావంతో పని చేస్తున్న సీనియర్లు కు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిర్లక్ష్యానికి గురి అవుతున్నామనే ఆవేదన నాయకులు, కార్యకర్తలలో కనిపిస్తుందని అన్నారు. పార్టీ నాయకులు కూడా కేడర్ పరిస్థితి ని పట్టించుకోవడంలేదని అన్నారు. కీలక పదవులు టీడీపీకి లేనందున కనీసం నామినేటెడ్ పదవులైన తమకు కేటాయించాలని, అర్హత లేనివారికి పదవులు కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తల అసంతృప్తి ని నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, గుడాల సత్యనారాయణ ముదిరాజ్, కోట్ని రామకృష్ణ దొర, మళ్ల శివన్నారాయణ, బర్నికాన శ్రీనివాసరావు, పి.సత్తి అప్పారావు, సారిపల్లి శ్రీనివాసరావు, కె.నారాయణ, మళ్ల గణేష్, డీవీవీ అప్పారావు, కర్రి మల్లేశ్వర రావు, సాలాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**

సిరిపురం బ్రాంచ్, మొదటి అంతస్తు, శ్రావ్య మానోర్, సిరిపురం, విశాఖపట్నం-530003. ఫోన్ : 79955 65153

**ముందస్తు అమ్మకం ప్రకటన**

ఋణగ్రహీత : శ్రీ చక్రాంతపు సతీష్, టీ మ్యాజిక్ అవుట్‌లెట్, C/o రమణ, 261/1, పరదేశిపాలెం, మధురవాడ, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్-530048. మరొక చిరునామా : శ్రీ చక్రాంతపు సతీష్, ఫ్లాట్ నెం.304, 2వ అంతస్తు, ఆశ్రయం హైట్స్ అపార్ట్‌మెంట్, డి.నెం.3-42/1, ప్లాట్ నెం.8, పరదేశిపాలెం, విశాఖపట్నం-530048 (ఆం.ప్ర).

అయ్యా !

**విషయం : సర్ఫేసి యాక్టు 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) క్రింద జారీచేసిన 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన**

నేను బ్యాంక్ ఆఫ్ బరోడా, సిరిపురం బ్రాంచ్ వారి తరుపున మీకు తెలియజేయునది ఏమనగా సిరిపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా ఈ దిగువ చెప్పిన తేదీల నందు ఈ దిగువ చెప్పిన సంబంధిత ఋణము యొక్క ఖాతాల ఋణగ్రహీత / తనఖాదారు మరియు హామీదారులను దిగువ చెప్పబడిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా మిమ్ములను కోరుతూ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు జారీచేసినారని మీకు తెలియును.

తదుపరి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి తరుపున ప్రాతినిధ్యం వహిస్తూ సిరిపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా తమకు చెల్లించవలసిన బకాయిలు కొరకు సదరు యాక్టులోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసికొన్నారు మరియు సంబంధిత తేదీలలో సర్ఫేసి యాక్టు ప్రకారం తెలిపిన తేదీలలో స్వాధీనత ప్రకటనను వార్త (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో ప్రచురించినారు.

అందుచే సదరు యాక్టు నిబంధనల ప్రకారం 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన నోటీసును, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 8(6) ప్రకారం అమ్మకంనకు ముందస్తు నోటీసును దిగువ తెలిపిన తేదీలలో చెల్లించవలసిన బకాయి మొత్తమును చెల్లించ వలసినదిగా కోరుతూ జారీచేయుచున్నాము.

ఇందుమూలముగా మీ అందరికీ ఆఖరి సారిగా దిగువ తెలిపిన బకాయి సొమ్ము మొత్తం మరియు బకాయి మొత్తములు పూర్తిగా వసూలు అగునంతవరకు ఛార్జీలు, ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించుటకు మరియు ఆస్తులను బ్యాంకు నుండి విడిపించుకొనుటకు అవకాశము ఇచ్చినాము. అట్లు చేయుటలో విఫలమైనచో దిగువ ఏదైనా పద్ధతిలో ఆస్తులు అమ్మకం చేయబడును.

ఎ) ఇదేవిధమైన ఆస్తులతో వ్యవహరించు వారు లేదా ఆస్తులను కొనుగోలు చేయుటయందు ఆసక్తిగల వారి నుండి కొటేషన్‌లు ఆహ్వానించుట; లేదా
బి) ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట; లేదా
సి) ఇ-పద్ధతితో సహా బహిరంగ వేలం నిర్వహించుట; లేదా
డి) ప్రైవేట్ ట్రీటీ

సదరు యాక్టు / లేదా ఏదైనా అమలులో ఉన్న చట్టం ప్రకారం బ్యాంకు వారికి గల హక్కులకు భంగం లేకుండా ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది.

| లోన్ వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత నోటీసు తేది | స్వాధీనత ప్రకటన ప్రచురించబడిన తేది |
| --- | --- | --- | --- |
| బరోడా హోమ్ లోన్ (టెర్మ్ లోన్) 52270600007096 బరోడా హోమ్ లోన్ సువిధ 52270600007157 | 20.09.2024 | 03.01.2025 | 08.01.2025 |

ముందస్తు అమ్మకం ప్రకటన తేది : 03.02.2025

తేది.14.09.2024 నాటికి చెల్లించవలసిన మొత్తం

తేది.14.09.2024 నాటికి రూ.30,47,008.70 పై (అక్షరాల ముప్పై లక్షల నలభై ఏడు వేల ఎనిమిది రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) ప్లస్ వసూలు చేయని వడ్డీ రూ.48,076.35 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.4,136.62 పై ప్లస్ తేది.15.09.2024 నుండి వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.

**స్థిరాస్తి వివరములు**

మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, పరదేశిపాలెం గ్రామం యొక్క సర్వే నెం.68/2ఎ, పట్టా నెం.272 ప్రకారం మొత్తం విస్తీర్ణం 885.33 చ॥గ॥లు లేదా 740.225 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు అనిర్దిష్టమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 354.13 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు అనిర్దిష్టమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 35.413 చ॥గ॥లు లేదా 29.609 చ॥మీ॥లు స్థలం నందు ప్లాట్ నెం.8 తో ఉన్న "ఆశ్రయం హైట్స్" రెండవ అంతస్తు నందు బిల్టప్ ఏరియా 1000 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.116583P020000698, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.1086564803, డోర్ నెం.3-42/1 తో ఉన్న ఫ్లాట్ నెం.304 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలదు. హద్దులు : తూర్పు : ఆర్. సాంబశివ రావు గారి ప్రహరీ గోడ, దక్షిణం : శ్రీమతి సాగరం సరోజ గారికి చెందిన మిగిలిన స్థలం, పడమర : శ్రీ ఆర్. రవితేజ గారికి చెందిన స్థలం, ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు. కొలతలు : తూర్పు : 96 అ॥లు లేదా 29.26 మీ॥లు, దక్షిణం : 83 అ॥లు లేదా 25.29 మీ॥లు, పడమర : 96 అ॥లు లేదా 29.26 మీ॥లు, ఉత్తరం : 83 అ॥లు లేదా 25.29 మీ॥లు. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.304 యొక్క హద్దులు : తూర్పు : కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, దక్షిణం : ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.303 కు మధ్యన ఉన్న ఉమ్మడి గోడ, పడమర : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం : ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.305 కు మధ్యన ఉన్న ఉమ్మడి గోడ.

తేది : 19.02.2025
స్థలం : విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## 122 కేజీల గంజాయి పట్టివేత డీఎస్పీ శ్రీనివాసరావు



నర్సీపట్నం,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త

నాతవరం మండలం ములగపూడి జంక్షన్ వద్ద 122 కేజీల గంజాయిని పట్టుకున్నామని నర్సీపట్నం డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు బుధవారం వెల్లడించారు. ముందుగా అందిన సమాచారం మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, నాతవరం ఎస్సై భీమరాజు ములగపూడి జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో ఏపీ 16 బిఏ 5238 నెంబరు గల కారును ఆపగా అందులో ఉన్న వారు పారిపోయేందుకు ప్రయత్నించారన్నారు. దీంతో పోలీస్ సిబ్బంది వారిని పట్టుకొని విచారించి కారును తనిఖీ చేయగా గంజాయి ఉందని చెప్పరు. గంజాయిని స్వాదీనం చేసుకొని ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని చెప్పారు.

## బి. సి కార్పొరేషన్ రుణాలకు ధరకాస్తులు చేసుకోండి: ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

బి.సి.కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిటీతో అందించే రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలియ జేస్తున్నారు. రాజవొమ్మంగి బ్యాంకు పరిధిలో 20 రుణాలు, జడ్డంగి బ్యాంకు పరిధిలో 14 రుణాలు ఇచ్చే అవకాశం ఉందని అన్నారు. బ్యాంకులో అప్పులు ఉన్నవారు అర్హులు కారని అన్నారు. బ్యాంకు వారి పరిశీలన ఆధారంగా రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుదారులు వయస్సు 35సం.లోపు ఉండాలన్నారు. ఆధాయ ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు దరఖాస్తుతో ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు మండల పరిషత్ కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చునని ఎంపిడిఓ వెల్లడించారు.

## ఆ పీహెచ్‌సికి ఇంకా జగనే సీఎం..?

### కంఠారం పిహెచ్‌సిలో దర్శనమిస్తున్న జగన్ ఫ్లెక్సీ



కొయ్యూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కావస్తున్నప్పటికి కంఠారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ సిఎం జగన్మోహన్రెడ్డితో ఉన్న ఫ్లెక్సిలే దర్శనం ఇస్తున్నాయి. మండలంలోని కంఠరం పిహెచ్‌సిలో మాజీ ముఖ్యమంత్రి చిత్రపటంతో ఉన్న ఫ్లెక్స్ తిలగించాలంటూ జిల్లా కలెక్టర్ సైతం అదేశాలు జారీ చేసినా ఇక్కడ నేటికీ తొలగించక పోవటం పట్ల మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితిలో అంతాడ సచివాలయం కార్యాలయ భవనంలో నేటికీ గత ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి స్టికర్‌ను నేటికీ తొలగించకపోవటం పట్ల టీడీపీ నాయకులు ఇక్కడ సిబ్బందిపై మండి పడుతున్నారు. తక్షణమే గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలన తోట దొరబాబు డిమాండ్ చేశారు.

## భాషలు పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

విద్యార్థులు భాషలు పట్ల మక్కువను పెంచుకోవాలని జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు రాజు అన్నారు. ఈనెల 21 తేదీ వరకూ జరిగే భాషోత్సవాలు సందర్భంగా బుధవారం హిందీ భాషలో కథలు, చదవడం, టి.ఎల్.యం తయారీ చేసిన వాటిని విద్యార్థులు ప్రదర్శించారు. బాషను వాడటంతో బాటు ప్రావీణ్యతను సంపాదించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నారావు, సింహాద్రిరావు, భగవాన్ మూర్తి, బాలబ్బాయి, వెంకన్నదొర, దేవుడమ్మ, పద్మావతి, వసంత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి పనులను సకాలంలో వసూలు చేయండి.. జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బి.లవరాజు



చింతపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ చింతపల్లిలో మార్చి నెలాఖరు నాటికి సంపూర్తిగా ఇంటి పన్నులను వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు అన్నారు. బుధవారం ఆయన స్థానిక (ఎస్ డబ్ల్యూ పిసి.) చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్మి కంపోస్టు తయారీ, ఇంటింటా తడి చెత్త పొడి చెత్త సేకరణ ప్రతిరోజు వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ చేయాలన్నారు. అలాగే మార్చి నెలాఖరు నాటికి ఇంటి పన్నులను సంపూర్తిగా వసూలు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అలాగే మండలంలోని అన్ని పంచాయతీల నిర్వహణకు శిక్షణ ఇచ్చేటట్లుగా తగు ఏర్పాట్లు చేయవలసిందిగా కార్యదర్శి శ్రీధర్‌కు ఆదేశాలు జారీ చేశారు. వర్మికం కంపోస్ట్ తయారు చేయు విధానం మరియు షెడ్యూల్ నిర్వహణ తదితర అంశాల గురించి సచివాలయ సభ్యులందరికీ శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దురియ పుష్పలత, ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిడ్డి కుటుంబానికి పాడేరు సెయింట్ ఆన్స్ స్కూల్ యాజమాన్యం న్యాయం చేయాలి..



పాడేరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త

పాడేరు సెయింట్ ఆన్స్ స్కూల్ భూముల్లు లిజ్ కీ ఇచ్చిన కుటుంబంకు నాయ్యం జరగాలనీ పాడేరు పంచాయితీ పెస చట్టం ఉపాధ్యక్షులు సల్ల రామకృష్ణ పేర్కొన్నారు. గిరిజన ప్రాంతం లో నిరుపేద కుటుంబలు చదువు కోవడం కోసం పాడేరు పంచాయతీ పాడేరు పెస గ్రామ పరిధిలో గిడ్డి సూర్యనారాయణ నాయుడు, వలసం నాయుడు, చిన్న పిన్నం నాయుడు,మరియు బొజ్జం నాయుడు నల్గురు అన్నదమ్ములు మానవతా కోణం వారు యొక్క సొంత భూముల్లు పాఠశాల, వసతి గ్రహం మరియు హాస్పిటల్ నిర్మాణాలకు సహకరించారు. నిరుపేద గిరిజన కుటుంబలకు సహాయం చేయడం మరియు భూములు ఇచ్చిన కుటుంబలకు ఉచిత చదువు మరియు వైద్యం చేయాలి అలాగే దాతలు పేరు మీద పాఠశాల లో శిలాఫలకం ఉండాలనీ దాతలు స్పష్టం చేసారు.దాతలు ఆధారంగా కోసం లిజ్ అగ్రిమెంట్ 1973-1975 కాలం లో గిడ్డి వారు సెయింట్ ఆన్స్ సిబ్బంది తో అగ్రిమెంట్ జరిగిందన్నారు. అప్పట్లో ఉన్న సిస్టర్ మెరిపోలే పైన తెల్పిన కొని వాటికీ అమలు చేస్తూ గిడ్డి వారు కుటుంబలకు న్యాయం చేసేవారన్నారు. ఆ తరువాత కాలం నుంచి గిడ్డి వారు కుటుంబ సభ్యులు పాఠశాల సిబ్బంది ఇంతవరకు ఎటువంటి సహాయం చేయలేదనీ పాఠశాల లో గిడ్డి వారు పేరు మీద ఉన్న శిలాఫలకం కుడా తీసివేశారనీ,గిడ్డి వారు కుటుంబం కు న్యాయం జరగాలి అంటే కొంత మొత్తం పాఠశాల సిబ్బంది ప్రతి సంత్సరం రుసుము చెలించాలని పీసా ఉపాధ్యక్షులు రామ కృష్ణ డిమాండ్ చేసారు.అలాగే గిడ్డి కుటుంబ లకు ఉచిత వైద్యం, విద్య తో పాటు, వారు కుటుంబ లు పేర్లు పాఠశాల లో శిలాఫకం ఏర్పాటు చేయాలని,గిరిజనలకు సేవ నిమిత్తం ఇచ్చిన భూముల్లు కు విద్య వ్యాపారం సుమారు 1445 మంది ఇంటినుండి వెచ్చే పాఠశాల విద్యార్థి, విద్యార్థుల నుండి విపరీ తమైన ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నారనీ వీటి పై ప్రతి అంశంపై కుడా పూర్తి స్థాయిలో ధర్యాప్తు కమిటీ విచారణ చేయాలనీ..గిడ్డి వారు కుటుంబలకు న్యాయం చేయాలని పెస చట్టం ఉపాధ్యక్షులు సల్ల రామకృష్ణ కోరారు.

## విద్యార్థుల సమ్మెకు ఏఎస్ఆర్ జిల్లా పశువైద్యాధికారుల సంఘం మద్దతు



పాడేరు,ఫిబ్రవరి19, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో స్టైఫండ్ పెంచాలని పశు వైద్య విద్యార్థులు గత 15 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె కు అల్లూరి సీతారామరాజు జిల్లా పశువైద్యాధికారుల సంఘం మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా పశు వైద్యాధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ సాగరి గణేశ్వరరావు తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమ్మెకు తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేసిందని అన్నారు. పశు వైద్య విద్యార్థులకు ప్రతి సంవత్సరం 10 శాతం స్టైపండ్ పెంచాలని, నిబంధనలు ఉన్నా, ప్రభుత్వాలు స్టైపండ్ పెంచటం లేదన్నారు. దీనివల్ల నిరుపేద పశు వైద్య విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. పశు వైద్య విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని పశు వైద్య విద్యార్థులకు ప్రభుత్వం తక్షణమే స్టైఫండ్ ను పెంచాలన్నారు. అలాగే రాష్ట్రంలో పశు వైద్యాధికారుల కొరత అధికంగా ఉందని, ఒక్కో పశువైద్యాధికారి రెండు మూడు పశువైద్యశాలకు ఇన్చార్జి విధులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం పాడి రైతుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని పశువైద్యాధికారుల నియామకం చేపట్టాలన్నారు.

## గిరిజన ఉత్పత్తుల సేకరణపై ప్రత్యేక దృష్టి .. ఐటిడిఏ పిఓ,జెసి డా.ఎం.జె. అభిషేక్ గౌడ



పాడేరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త

గిరిజన ఉత్పత్తుల సేకరణపై జిసిసి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఐటిడిఏ పి ఓ, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం ఐటిడిఏ కార్యాలయంలో జిసిసి అధికారులతో గిరిజన సహకార సంస్థ కార్య కలాపాలపై సమీక్షించారు. జిసిసి సేకరించిన గిరిజన ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తుల నిల్వలు, కొనుగోలు, విక్రయాలపై అడిగి తెలుసు కున్నారు. ప్రతీ నెలా 5వ తేదీలోగా అంగన్వాడీ కేంద్రాలకు పాఠశాలలకు మధ్యాహ్నం భోజన పథకాని కి నిత్యావసర సరుకులు పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. కాఫీ సేకరణ లక్ష్యాలను సాధించాలని చెప్పారు. గిరిజన రైతులకు జిసిసి ద్వారా అందిస్తున్న రుణాలు, రుణాల రికవరీపై ఆరా తీసారు. రుణాల రికవరీ పై శ్రద్ద పెట్టాలన్నారు. జిసిసి డివిజనల్ మేనేజర్లు డి.ఆర్.డిపోలను ప్రతీ నెలా తనిఖీ చేయాలని సూచించారు. డి.యం.లు ప్రతీ నెలా టూరు డైరీలను ఐటిడిఏకు సమర్పించాలని ఆదేశించారు. జిసిసి స్థలాలు ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎండియు వాహనాల ద్వారా నిర్దేశించిన సమయానికి లబ్ధిదారులకు రేషన్ పంపిణీ పూర్తి చేయాలని చెప్పారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం వెంకటేశ్వరరావు, జిసిసి డివిజనల్ మేనేజర్లు డీ.సింహాచలం, దేవరాజ్, బ్రాంచ్ మేనేజర్ వేంకటేష్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం విఫలం

### సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వం : వైసిపి మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలల కాలంలో సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ప్రజలకు, రైతన్నలకు సూపర్ సిక్స్ అందిస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ప్రజలను మోసగించడమే కూటమి లక్ష్యమని, వైఎస్ఆర్ సీపీ మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు కూడా ఒక్క సమస్య పరిష్కరించలేదని తొమ్మిది నెలల పాలనలో ప్రజలకు ఏం చేశావని ప్రశ్నించారు. రైతన్నలకు ఒక్క మేలు అయిన చేశారా పని ప్రశ్నించారు. వైయస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు రైతులకు ఎంతో మేలు చేశారని, ఇచ్చిన హామీలంతా 100% అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనేనని గుర్తు చేశారు.

**రైతు సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం..**

రైతు సమస్యలను గాలికి వదిలేసిందని, రైతు భరోసా, అమ్మ ఒడి, విద్యాదివేనా నో మంచి పథకాలు పెట్టిన ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం వచ్చాక పథకాల అమలు చేయకుండా రెడ్బుక్కు పేరుతో రాక్షస పాలన కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు. రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేసి జగన్ ను రెండోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పార్టీ నాయకులు పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం జై జగన్ అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్,ముఖ్య నాయకులు సర్పంచులు నాగేశ్వరరావు, భాస్కరరావు, వెంకటరావు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్ రంజిత్, పి.అశోక్ కుమార్, బాక సింహాచలం, వైస్ ఎంపీపీలు ఆనందరావు, రామన్న, ఎంపీటీసీలు చిరంజీవి రామారావు, కిరణ్, జోజి, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి..!



కొయ్యూరు ఫిబ్రవరి19, ప్రభాతవార్త

మండలంలోని బాలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఎస్ ఉపాధ్యాయుడు తుచ్చా దేముడు బుధవారం బుధవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఉపాధ్యాయుడు తుచ్చా దేముడు గత కొద్ది సంవత్సరాలుగా హృదయ సంబంధ సమస్యతో బాధపడుతున్నారు. ఇప్పటికే మూడు సార్లు ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగాయి. మరోసారి ఆపరేషన్ అవసరం అవగా కుటుంబ సభ్యులు ఆ ప్రయత్నాలు చేస్తుండగా బుధవారం ఆకస్మికంగా చాతి నొప్పి వచ్చి బాధపడుతున్న ఉపాధ్యాయుడ్ని కుటుంబీకులు వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన భార్య మాధురి నర్సీపట్నం గర్ల్స్ హైస్కూల్లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. కాగా ఉపాధ్యాయుడు స్వగ్రామం మండలంలోని పెదమాకవరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## కుక్క కాటుకు వైద్యం అందుబాటులో..



ఎటపాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

నెల్లి పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు వైద్యం అందుబాటులో ఉందని వైద్యాధికారి ప్రత్యూష్ బుదవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉంది అని ఇటీవలే నెల్లి పాకలో ఒకే రోజు 9 మందిని పిచ్చి కుక్క కాటు వేయాడంతో ప్రజలు భయాందోలనలకు గురవుతున్నారని అన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చింతూరు డివిజన్‌లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటు కు సంబంధించిన ఎఆర్‌వి- ఇంజక్షన్ అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. మండల ప్రజలు ఆందోళన చెందకుండా వైద్యాన్ని బాధితులు వినియోగించుకోగలరు అని సూచించారు.

## కేజీబీవీలో అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్త తనిఖీ



కొయ్యూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, అలాగే కళాశాలను అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ స్వామి నాయుడు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన విద్యార్థులు మంచి పట్టుదలతో విద్యాభ్యాసం చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని సూచించారు. మెనూ, విద్యార్థుల సంఖ్య, హాజరు తదితర వివరాలను కేజీబీవీ ప్రిన్సిపాల్ పరిమళను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షలు సమీక్షిస్తున్న వేళ విద్యార్థులు ఏకాగ్రతతో, ఆసక్తిగా వ్యవహరించి అన్ని పాఠ్యాంశాలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎంఈఓ రాంబాబు, విద్యాలయ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో యువకుడు మృతి



హుకుంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనం ప్రమాదంలో యువకుడు మృతి చెందాడని ఎస్ఐ సురేష్ అందించిన వివరాల ప్రకారం. ముల్యా పుట్టు గ్రామానికి చెందిన పాడి శ్రీకాంత్ (28) మంగళవారం రాత్రి ద్విచక్ర మీద వస్తూ పాటిమామిడి కల్వర్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో డివైడర్‌కి ఢీకొని అక్కడికక్కడే చెందాడు. ప్రమాదం జరిగిన విషయాన్ని స్థానికలు గుర్తించి సమాచారం అందించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే బైక్ ప్రమాదంలో మృతి చెందిన తన కుమారుడు మరణంపై అనుమానస్పాదంగా ఉందని శ్రీకాంత్ తండ్రి పాడి చంటిబాబు హుకుంపేట పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేశారు.

## మాజీ సర్పంచ్ కొర్ర లక్ష్మి భౌతిక కాయాన్ని నివాళులర్పించిన మండల వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయతీ తుమిడిపుట్టు గ్రామానికి చెందిన పంచాయితీ మాజీ సర్పంచ్ కొర్ర లక్ష్మి, గత వారం రోజులుగా అనా రోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి 3 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకుని బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబందు పార్టీ శ్రేణులతో కలిసి తుమిడిపుట్టు గ్రామానికి చేరుకొని మాజీ సర్పంచ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాజీ సర్పంచ్ పెద్ద కుమారుడు సింహాద్రితో మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబానికి ధైర్యం చెబుతూ భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్ మృతితో పంచాయితీకి వైఎస్ఆర్సిపి పార్టీకి తీరని లోటని పంచాయతీ ప్రజలు విచారం వ్యక్తం చేశారు. బిఅనంతరం మండలంలో దారెల పంచాయితీ తలింబ గ్రామానికి చెందిన చెందిన గుంట. ఆనందరావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో మృతి చెందారు. దీంతో బుధవారం ఉదయం వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు పార్టీ శ్రేణులతో కలిసి తలింబ గ్రామానికి చేరుకొని ఆనందరావు భౌతిక దేహాన్ని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించారు. కుటుంబానికి వైసీపీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, కొర్ర త్రినాథ్, ఎంపీటీసీ భర్త, లివంతల సాదూరం, పార్టీ నేతలు, సన్యాసిరావు, దశరధి, బుద్ధా, బాలరాజులతోపాటు పులిరాజు, తాంగుల రమేష్, గౌరీ శంకర్, లక్ష్మణరావు, నాగేష్, శంకర్రావు అధిక సంఖ్యలో పంచాయతీ ప్రజలు, కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కారులో తరలిస్తున్న 98 కేజీల గంజాయి పట్టివేత..



ఎలమంచిలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

కారులో గంజాయి తరలిస్తున్న ఒకరిని అరెస్టు చేసినట్లు ప్రొవిషన్ ఎక్స్చేంజ్ అసిస్టెంట్ కమిషనర్ సుర్జిత్ సింగ్ తెలిపారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సుర్జీత్ సింగ్ తెలిపిన వివరాలు ప్రకారం బరంపూర్ నుండి కసంపూర్ (కేరళ) న వెళ్తున్న కారుని ఎలమంచిలి జాతీయ రహదారి రేగుపాలెం సమీపంలో ప్రమాదానికి గురైన కారు అతివేగంగా వెళ్లడం తో అనుమానంతో టాస్క్ ఫోర్స్ సీఐ,సిబ్బంది ఎలమంచిలి ప్రోహిబిషన్ ఎక్సైజ్ సీఐ వెంకట తేజ కుమార్ కారుని వెంబడించగా అతివేగంతో కారు టర్న్ చేసుకుని ఒక డాబా దగ్గర వదిలి డ్రైవర్ పరారీ అవ్వగా కారులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కారుని పరిశీలించగా సుమారు 98 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. కారుతోపాటు వ్యక్తిని , రెండు మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తామని తెలియజేశారు. గంజాయిని కారులో తరలిస్తున్న చాకచక్యంగా పట్టుకున్న టాస్క్ ఫోర్స్ సిబ్బంది సీఐ నాయుడు, ఎస్సై గిరిబాబు,ఎలమంచిలి ప్రోహిబిషన్ ఎక్సైజ్ సీఐ తేజో వెంకట కుమార్, ఎస్సైలు సోమయ్య, కే శ్రావణి , సిబ్బందిని అభినందించారు

## జ్యోతిష్యం చెప్పడానికి వెళ్లి... దారుణ హత్యకు గురయ్యాడు..!

### పెందుర్తి వాసి కాపులుప్పాడలో హత్య -నిందితుల కోసం పోలీసుల గాలింపు



ఆనందపురం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

అందరికీ భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాల గురించి జాతకాలు చెప్పే ఆ జ్యోతిష్కుడు తనకు పొంచి ఉన్న ముప్పును మాత్రం పసిగట్ట లేకపోయాడు. దీంతో ఒక అపరచిత వ్యక్తితో వెళ్లి దారుణంగా హత్యకు గురయ్యాడు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు తమకు జాతకాలు చెప్పాలని ఆహ్వానించగా తన వృత్తి ధర్మంలో భాగంగా వెళ్లిన జ్యోతిష్కుడు నిర్దాక్షిణ్యంగా హత్యకు గురయ్యాడు. పోలీసులు, కుటుంభ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ జిల్లా పెందుర్తి మండలం బీసీ కాలనీకి చెందిన మోతి అప్పన్న (50) ఊరూరా తిరుగుతూ జ్యోతిష్యం చెబుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇదిలా ఉండగా ఆనందపురం పరిసర ప్రాంతాలలో జ్యోతిష్యం చెప్పడానికి వెళుతున్నానని ఇంట్లో చెప్పిన అప్పన్న ఈ నెల 9న ఆనందపురం బయలుదేరి వెళ్లాడు. కాగా అదే రోజు మధ్యాహ్నం కుటుంబ సభ్యులు అప్పన్నకు ఫోన్ చేయగా స్విచాఫ్ వచ్చింది. దీంతో సాయంత్రం వరకు కుటుంబ సభ్యులు వేసి చూసినా అప్పన్న ఇంటికి చేరుకోలేదు. దీంతో ఈ నెల 10న అతని కుటుంబ సభ్యులు, కుమారుడు దుర్గాప్రసాద్ ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి పోలీసులతో పాటు అప్పన్న కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం గాలిస్తున్నారు. కాగా బుధవారం ఉదయం అప్పన్న కుమారుడు దుర్గాప్రసాద్ మరికొంతమంది అప్పన్న ఆచూకీ కోసం కాపులుప్పాడ పరిసర ప్రాంతాలలో వెతుకుతుండగా అక్కడ వారికి కొన్ని ఆనవాళ్లు కనిపించాయి. ఈ మేరకు సమీపంలో గల ఒక ప్రైవేటు కళాశాలలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక గుర్తు తెలియని వ్యక్తి అప్పన్నను మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని తీసుకొని వెళ్ళినట్టు బయటపడింది. దీంతో కాపులుప్పాడకు సమీపంలో గల చిలుకూరి లేఔట్ వద్ద చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి ఉన్న స్థలము వద్ద రుద్రాక్ష దండ, ఎరుపు, పసుపు పూసల దండలు, కనకదుర్గ అమ్మవారి పటం సగం సగం కాలి ఉండడాన్ని గమనించారు. ఇంకా ముందుకు వెళ్లి పరిశీలించగా ఒక పుర్రె, కాలిపోయిన కాలు ఎముకలు కనిపించాయి. అలాగే సమీపంలోని గెడ్డ వద్ద కాలిపోయిన కాలు ఎముక కనిపించింది. దీంతో ఆనవాలను పరిశీలించిన దుర్గాప్రసాద్ హత్యకు గురైంది తన తండ్రి అప్పన్నేనని నిర్ధారించుకొని భీమిలి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు సీఐ సుధాకర్, సిబ్బంది, క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపారు. సంఘటనా స్థలంలో గల పలు వస్తువులను, మృత దేహం శకలాలను సేకరించారు. కేసుని సీఐ దుర్గాప్రసాద్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం పోలీసులు తమకు లభ్యమైన ఆధారాలతో విస్తృతంగా గాలిస్తున్నారు. కాగా సంఘటన విషయమై మృతుడు కుమారుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 8న తన తండ్రి అప్పన్న ఫోన్ కు తరచూ కాల్స్ వచ్చాయని ఆ సమయంలో తన తండ్రి సహనం కోల్పోయి అవతల వ్యక్తితో మాట్లాడడం గమనించామని చెప్పారు. కేసుని చేదించడానికి పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి ఒకరికి తీవ్ర గాయాలు..

ఎలమంచిలి ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలోని పాత జాతీయ రహదారి గాజువాక బైపాస్ రోడ్డు జంక్షన్ సమీపంలో రెండు బైకులు ఢీకొనగా ఒక వ్యక్తి మృతి చెందినట్లు మరో వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు పట్టణ ఎస్సై సావిత్రి తెలియజేశారు. పట్టణ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రేగుపాలెం నుండి ఎలమంచిలి పట్టణంలోకి వచ్చే దారిలో బుధవారం సాయంత్రం రెండు బైకులు ఢీకొనగా మోహన్ (24) వ్యక్తి మరణించాడని మృతి చెందిన వ్యక్తి పురుషోత్తపురం గ్రామానికి చెందిన వారిగా గుర్తించినట్లు తెలిపారు. తీవ్ర గాయాలైన వ్యక్తి ఎలమంచిలి పట్టణంలోని కాకి వాని వీధికి చెందిన వ్యక్తిగా గుర్తించామని మెరుగైన చికిత్స నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలియజేశారు. వీరి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

ఎలమంచిలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మండలంలోని లైన్ కొత్తూరు పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం కాలనీ జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం ఎలమంచిలికి చెందిన దొడ్డి సన్యాసిరావు (82) పని నిమిత్తము టీవీఎస్ మోపిడిపై లైన్ కొత్తూరు సమీపంలో గల రామకృష్ణాపురం కాలనీ వెళ్లి తిరిగి వస్తుండగా ఎలమంచిలి నుండి తుని వైపు వెళ్తున్న ట్యాంకరు ఢీకొనడంతో ప్రమాద స్థానంలోనే మృతి చెందినట్లు తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రానున్న వరదలకు ముందే జీడిగుప్ప నిర్వాసితులను కాలనీలకు తరలించాలి..



కూనవరం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

రానున్న వరదలకు ముందే ఆగస్టు నెల లోపున వి ఆర్ పురం మండలం జీడిగుప్ప గ్రామానికి చెందిన పోలవరం గిరిజన నిర్వాసితులకు వారికి నిర్మించిన కాలనీకి తరలించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. కూనవరం మండలం భైరవపట్నం గ్రామంలో వారికోసం నిర్మించిన పునరావాస కాలనీ ని బుధవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాసితులతో సమావేశమయ్యారు. నిర్వాసితుల కోసం ఎన్ని ఇండ్లు నిర్మాణం పూర్తయిందని సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 159 ఇండ్లకు గాను, 75 ఇండ్లు పూర్తయినట్లు అధికారులు వివరించడం జరిగిందని, మిగిలిన ఇండ్లు ప్రోగ్రెస్ లో ఉన్నట్లు వివరించారు. పూర్తి అయిన ఇండ్లలోకి నిర్వాసితులు రావడానికి గల అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సౌకర్యం గాని, త్రాగునీటి సౌకర్యం, రోడ్లు, డ్రైనేజీలు, తదితర మూలిక సదుపాయాలు లేవని అన్నారు. ఇందుకు సంబంధించిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడక ముందే పనులు పూర్తిచేయాలని అన్నారు. జీడిగొప్ప గ్రామానికి చెందిన 17 మంది రైతులకు గతంలో ట్రైకార్ సంస్థ ఇసునూరు గ్రామంలో సాగుభూమి ఇచ్చారని, ఆ భూములకు నష్టపరిహారం చెల్లించలేదని గ్రామస్తులు కలెక్టర్కు వివరించారు. ఆ భూములకు పరిహారం వస్తుందని అన్నారు. రెండున్నర ఎకరాల లోపు భూములు కోల్పోయిన రైతులకు భూములకు భూమి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం పైడిగూడెం గ్రామంలోని పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ లబ్ధిదారులతో కొంతసేపు ముచ్చటించారు. కలెక్టర్ పర్యటనలో సబ్ కలెక్టర్ కల్పశ్రీ, ఆర్ అండ్ బి అధికారులు, ఐటీడీఏ ఇంజనీరింగ్ ఈ ఈ మురళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ( భూ సేకరణ ) నసరయ్య, అంబేద్కర్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస రావు, ఎంపీడీవో రామాంజనేయ ప్రసాద్, ఎస్సై లత శ్రీ, రేంజర్ కరుణాకర్, సెరికల్చర్ ఏడి పాలరాజు, ఏ ఎస్ ఓ హరికృష్ణ తదితర శాఖల అధికారులు, జీడిగుప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారి గుండెకు ఎంత కష్టం.. ఆదుకోరూ..



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

14 నెలలు బాబు మెదడు వాపు వ్యాధి తో విజయవాడ రైన్ బో హాస్పటల్ లో ఉన్నాడు. వైద్యానికి రూ. 15 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. బాలుడు తల్లి రేవతి కోసూరివారివీధి గ్రామ పాఠశాలలో సిఆర్టీగా పని చే స్తున్నారు. అప్పులు చేసి బాలుడు వైద్యానికి రూ. 6లక్షలు ఇచ్చినా మిగతా సొమ్ములు లేక ఇబ్బందులు పడటం చూసిన సిఆర్పీ చవల సతీష్ మండలంలో ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులకు బాలుడు పరిస్థితిని చెప్పడంతో వారంతా కలిసి రూ. 1.25 లక్షలను అందించడంతో చిన్నారి కుటుంబీకులకు అందించారు. చిన్నారికి వైద్య సేవలకు సహాయం అందించాలనుకునే వారు తల్లి రేవతి ఫోన్ పే నెంబర్ 9494287713కు నగదు పంపవచ్చునని అన్నారు.

## శివ భగవానుని తాకిన ఆదిత్యుని కిరణాలు



పాడేరు,ఫిబ్రవరి19, ప్రభాతవార్త

మహిమాన్విత పుణ్యక్షేత్రం, గిరి కైలాస్ మందిరిగా ప్రసిద్ధి చెందిన పురాతన శైవ క్షేత్రం, పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద కొలువై ఉన్న శివ భగవాన్ కి ఆదిత్యని సూర్యకిరణాలు తాకి దేదీప్యమానంగా స్వామి వారు బుదవారం ఉదయం దర్శనమిచ్చారు. మహాశివరాత్రి ఉత్సవాలు 2025 పురస్కరించుకొని, సదూర ప్రాంతాల నుంచి విచ్చేసే శివ భక్తుల కొరకు విస్తృత స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్టు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పేర్కొన్నారు. శివ అనే మాటకు మంగళం క్షేమం పత్రం శాంతి సౌఖ్యం సౌభాగ్యం శుభం శుద్ధత శివనామస్మరణతో స్వామివారిని దర్శించుకుని జీవన గమనాన్ని సుఖమయం చేసుకుందాం.ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అంటూ స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరూ పొందాలనీ సింహాచలం నాయుడు కోరారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PAKALAPATI SANTOSH VARMA S/O PAKALAPATI SURYANARAYANA RAJU, previously called PAKALAPATI SANTHOSH VARMA R/O 50-1-54/12, C2, TSR ROYAL APTS., ASR NAGAR, VIZAG now changed my name from PAKALAPATI SANTHOSH VARMA to PAKALAPATI SANTOSH VARMA Hence forth I will be called as PAKALAPATI SANTOSH VARMA for all purposes.
(Ro.No.43476)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఎంపీడీఓ సిబ్బంది పనితీరుపై డెప్యూటీ సీఈఓ విచారణ

### మంత్రి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం (ఎంపీడీఓ) సిబ్బంది పనితీరు, డెప్యూటీ సీఈఓ సత్యనారాయణ బుధవారం విచారణ జరిపారు. ఈ కార్యాలయంలో పని చేస్తున్న ఎంపీడీఓతో సహ మిగతా సిబ్బంది స్థానికంగా నివాసం ఉండక, సమయపాలన పాటించడం లేదని పలు దినపత్రికలు మంగళవారం వెలుగులోకి తెచ్చిన విషయం తెల్సిందే. దీనిపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించి జిల్లా అధికారులకు విచారణ చేయండని ఆదేశించారు. ఈ మేరకు సీఈఓ సత్యనారాయణ ఉదయం ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని విచారణ జరిపారు. ముందుగా కార్యాలయం రికార్డులు పరిశీలించగా ఫిబ్రవరి నెలలో అటెండెన్స్ రిజిష్టర్‌లో ఒక్క సంతకం చేయని ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ విచారణ అధికారి చూసే సరికి ఈ రోజు వరకు సంతకాలు చేసి ఉండడం విశేషం. సిబ్బంది ఎవరెవరు ఎక్కడ నుంచి వస్తున్నారని ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఈఓపీఆర్డి పద్మజ, ఏఓ కుమార్ పట్నాయక్, సీనియర్ అసిస్టెంట్ నర్సింగరావులకు వివరాలు అడిగి స్టేట్‌మెంట్స్ రికార్డు చేశారు. స్థానికంగా ఉండకపోతే హెచ్ఆర్‌సి ఎలా క్లైయిమ్ చేస్తున్నారని వారిని ప్రశ్నించారు. ఇక నుంచి ప్రతి ఒక్కరూ హెడ్ క్వార్టర్‌లో నివాసం ఉండాలని, లేకపోతే చర్యలు తప్పవని ఎంపీడీఓతో సహా అందరిని హెచ్చరించారు. ఇక మీదట మండల కేంద్రంలో నివాసం ఉంటామని ఎంపీడీఓ అంగీకరించారు. పంచాయతీ కార్యదర్శులు ఎస్ఆర్ నమోదులో అలసత్వం వహించిన సీనియర్ అసిస్టెంట్‌ను ఆయన తీవ్రంగా మందలించారు. ఇకపై ఇలాంటివి పునవృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమయపాలన, రికార్డుల నిర్వహణ తదితర లోపాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని దీనిపై తదుపరి చర్యలు తీసుకుంటారన్నారని విచారణ అధికారి తెలిపారు.

## గణిత క్విజ్ పోటీల్లో కన్సోలేషన్ విజేతలుగా నిలిచిన విద్యార్థులు



**కొత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ఇటీవల సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి గణిత క్విజ్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాతపొన్నుటూరు ఎంపి యుపి పాఠశాల హెచ్ఎం గుర్రాల కృష్ణారావు బుధవారం తెలిపారు. మండల కేంద్రం కొత్తూరులో జరిగిన గణిత శాస్త్ర క్విజ్ పోటీల్లో తమ పాఠవాలకు చెందిన ఆరవ తరగతి, ఏడవ తరగతి విద్యార్థులు బలగ వెన్నెల, రేగేటి రోహిత్‌కుమార్, సవిరిగాన షర్మిళ, బుద్దాల దీపక్‌లు పోటీల్లో పాల్గొని కన్సోలేషన్ విజేతలుగా నిలిచారని ఆయన ప్రకటనలో తెలిపారు. ఈ గణిత శాస్త్ర క్విజ్ కోసం ప్రశ్నావళిని సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులైన దండు ప్రకాశరావు, ఎల్.గోవర్ధనరావు, గేదెల వెంకట భాస్కరరావు, బూరాడ గణేష్, మీనాకుమారి, రామచంద్రరావు, పడాల సునీల్ తది తరులు రూపొందించి నిర్వహించారని ఈ సందర్భంగా వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నామని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో ఈ నలుగురు విద్యార్థులు పాల్గొని మెరిసినందుకు వెన్నెల, రోహిత్, షర్మిళ, దీపక్‌లను అభినందిస్తూ ఈ సందర్భంగా జ్ఞాపికలను ఆయన బహూకరించారు. ఈ బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల కృష్ణారావు ఉపాధ్యాయ సిబ్బంది అందవరపు రాజేష్, బూడిద సంతోష్‌కుమార్, పైసక్కి చంద్రశేఖరం, ఇసై సౌజన్యవతి, బొమ్మాళి నాగేశ్వరరావు, కుదమ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, వివిఎల ఆధ్వర్యంలో బ్రహ్మాస్త్రసం, అగ్నిఅస్త్రం తయారీ



**కొత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

కొత్తూరు డివిజన్ పరిధిలోని కొత్తూరు మండలం గూనభద్ర యూనిట్ పారాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద స్థానిక సర్పంచ్ కుంచాల రత్నాలు, పారాపురం గ్రామ సచివాలయ గ్రామ వ్యవసాయ సహాయకులు పూర్ణిమల ఆధ్వర్యంలో ఏపీ సీఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది ఎల్2 రవికుమార్ నేతృత్వంలో బుధవారం బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం కషాయాలు తయారు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కషాయాలు వలన కాండం తొలిచే పురుగులతో సహా పెద్ద పెద్ద గొంగళి పురుగుల నివారణకు ఈ కషాయాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులకు అవగాహన పరిచారు. అదే విధంగా స్థానిక సర్పంచ్ కుంచాల రత్నాలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పూర్ణిమలు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయ సాగు రైతుకు అన్ని విధాలా లాభదాయకమన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వాడకం ద్వారా మనతో పాటు నేలతల్లి కూడా ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. కావున ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ సాగుబాట పట్టాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని వీరివురూ రైతులకు సూచించారు. రసాయన ఎరువులు వద్దు-కషాయాలే ముద్దు అని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంచాల రత్నాలు, వివిఎ పూర్ణిమ, ఎల్2 రవికుమార్, ఐసిఆర్‌పి భూదేవి, బాలకృష్ణ, ముఖలింగం, చిన్నలతో పాటు ప్రకృతి వ్యవసాయ రైతులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్‌మీ 5జీ ఆవిష్కరణ

**టెక్కలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

రియల్‌మీ భారత యువతలో పేరుగాంచిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్. అది రియల్‌మీ పి3 సిరీస్ 5జీని గౌరవంగా పరిచయం చేసింది. అది ఇండియా వాళ్లకి మాత్రమే ముఖ్యంగా డిజైన్ చేయబడింది. రియల్‌మీ పి3 ప్రో 5జీ రియల్ మీపి 3న 5జి నడిపిన సిరీస్ బ్రాండ్ పిలాసఫీతో పాటు ఎక్కడా చూడని ఆవిష్కరణని భారతీయ వినియోగదారులకు అందిస్తోంది. పనితీరు, మన్నిక మరియు స్టైల్‌ని ముఖ్యంగా అందిస్తోంది. ఈ స్మార్ట్‌ఫోన్ మిడ్ రేంజ్ విభాగంలో సెట్ చేస్తోంది. అది రియల్‌మీ యొక్క నిబద్ధతని అందిస్తుంది. అది రియల్‌మీ యొక్క నిబద్ధతని విభాగంలో మొదటి ఆవిష్కరణగా వారి వినియోగదారులకు అందిస్తుంది.

## దేవాలయాల పరిరక్షణకు అన్ని వర్గాలు ముందుకు రావాలి

**అరసవిల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

టెంపుల్ కనెక్ట్ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన అంతర్జాతీయ దేవాలయాల సమావేశం మరియు ఎక్స్‌పో (ఐటిసిఎక్స్) 2025లో రెండవ రోజు సనాతన ధర్మ రక్షణ మరియు సాధికారత కోసం పిలుపుకు సాక్షిగా నిలిచింది. భారతదేశం యొక్క సాంకేతిక, ఆధ్యాత్మిక పునరుజ్జీవనంను ఆకాంక్షించిన లక్ష్యమును విప్వహిందూ పరిషత్ జనరల్ సెక్రటరీ జనరల్ మిలింద్ పరాండే పునరుద్ఘాటించారు.

## పశువుల సంరక్షణ శిబిరాలకు రికార్డు

**ఎచ్చెర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా అతి పెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు) కోసం ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్‌డేలో భాగంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాల్లోని 500 ప్రదేశాలలో ఏక కాలంలో నిర్వహించబడ్డాయి. దీని ద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు.

## అతని నేత్రాలు సజీవం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

శ్రీకాకుళం జిల్లా శ్యాంపాలెం గ్రామానికి చెందిన లొడ్డు పాపారావు (58) బుధవారం మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకున్నారు. (భార్య రాధదేవి, కొడుకు అయ్యప్పదేవ్, ఎంఎల్‌బి శాస్త్రి), డి.రమేష్ రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకు తెలియజేశారు. దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ పూతి సుజాత, జి.పవన్‌కుమార్‌ల ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ బి.మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానంపై అవగాహన, చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత, ప్రజలు కృషి చేయాలని అన్నారు. నేత్రదానం చేయాలనుకునే వారు 7842699321 నెంబర్‌కు కాల్ చేయాలని కోరారు.

## అతి పెద్ద క్రియేటర్ ప్రారంభం

**గార, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మీషో భారతదేశంలోనే అతిపెద్ద క్రియేటర్ మార్కెట్ ప్లేస్‌లలో ఒక దాన్ని ప్రారంభించడం ద్వారా ఇన్ఫ్లుయెన్సర్ ఆధారిత షాపింగ్‌ను మారుస్తోందని, దాని కంటెంట్ కామర్స్ వ్యూహంలో భాగంగా, ప్లాట్‌ఫామ్ లీనమయ్యే ఇంటరాక్టివ్ షాపింగ్ అనుభవాలను స్కేల్‌లో అందించడానికి మూడు కీలక స్తంభాలను ప్రవేశపెట్టిందని మీడియా ప్రతినిధి తెలిపారు. రియల్-టైమ్ పనితీరు విశ్లేషణలు, వేగవంతమైన చెల్లింపులు, ప్రత్యక్ష సహకార అవకాశాలను అందించడం ద్వారా టైర్ 3, టైర్ 4 నగరాల నుంచి సహా అన్ని పరిమాణాల ఇన్ఫ్లుయెన్సర్‌లకు అధికారం ఇచ్చే అంకితమైన ఇన్-హౌస్- అనుబంధ ప్రోగ్రామ్ అని ఈ ప్లాట్‌ఫామ్ సాంప్రదాయ అడ్డంకులను తొలగిస్తుందని సృష్టికర్తలు వారి కంటెంట్‌ను సమర్థవంతంగా మోనటైజ్ చేయడానికి, వారి డిజిటల్ వ్యాపారాలను స్కేల్ చేయడానికి, అనుకూలీకరించిన మద్దతుతో అధిక డిమాండ్ ఉన్న ఉత్పత్తి వర్గాలను యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు.

## ఆధార్ స్పెషల్ క్యాంప్ పరిశీలించిన ఎంపీడీఓ



**కంచిలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మండలంలో గల ఎంఎస్‌పల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ స్పెషల్ క్యాంప్‌లను ఎంపీడీఓ వి.తిరుమల బుధవారం తనిఖీ చేసి మండలంలో గల ఎంఎస్‌పల్లి, కొల్లూరు, కంచిలి 2, డీజీపురం, పోలేరు సచివాలయాల్లో ఈ నెల 21వ తేదీ వరకు ఆధార్ స్పెషల్ క్యాంప్‌లను మండలంలో గల 0-6 సంవత్సరాల వయస్సు ఉండి ఆధార్‌కార్డు లేని పిల్లలు మరియు 15 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి మేన్‌డేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ చేయుటకు కొరకు ఏర్పాటు చేసియున్నామని దీనిని ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.గురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా భాషా ఉత్సవాలు



**కంచిలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 21 వరకు జరుగు భాషా ఉత్సవాలు రెండవ రోజు కార్యక్రమం ఘనంగా ముగిసింది. ప్రధానోపాధ్యాయులు ఎం.సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 18న ఆంగ్లం, 19న మిందీ భాషకు సంబంధించి ఆంగ్ల హిందీ భాషలో విద్యార్థులు మాట్లాడే విధంగా సంభాషణలు విద్యార్థుల వేషధారణలు, నాటికలు ఆకట్టుకున్నాయి. అలాగే హిందువుల ముఖ్య పండగ దీపావళి వ్యాసరచనను బోధన సామాగ్రి ద్వారా వివరించడం, ప్రకృతి ప్రాణులను విద్యార్థులు సహకరించాలని నాటిక ద్వారా సందేశం ఇవ్వడం, ఉపాధ్యాయులకు విద్యార్థులు ఆకట్టుకున్నారు. అలాగే నేటి తరానికి సంబంధించి సమయాన్ని సద్వినియోగపర్చడం, మొబైల్ ముందు ప్రపంచం, మొబైల్ తర్వాత ప్రపంచాన్ని విద్యార్థులు చాలా చక్కగా అభివర్ణించారు. ప్రాచీన కాలంలో సాధుసజ్జనులు సంస్కృతి సంప్రదాయాలు ప్రచారం చేసే దృశ్యం విద్యార్థులకు ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరరావు, రోజారాణి, ధర్మారావు, నిరంజన్ ఖడంగా, హరికృష్ణ, శివరాం బెహరా, కాంతారావు, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

## వినూత్న టిఎల్‌ఎంలతో భాషోత్సవాలు



**కంచిలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

భాషోత్సవాల్లో భాగంగా కంచిలి మండలం జాడుపూడి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో మొదటి రెండు రోజులు ఆంగ్లము, హిందీ భాషలపై ఉపాధ్యాయ సిబ్బంది వినూత్న టిఎల్‌ఎంలతో విద్యార్థులకు అలరించారు. ఈ మేరకు బుధవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ బెండి రజనీకుమారి ఆధ్వర్యంలో భాషా ఉపాధ్యాయినిలతో పలు రకాల టిఎల్‌ఎంల ప్రదర్శనతో విద్యార్థినిలకు అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పి.వాణికుమారి, సంధ్యారాణి, ఎం.శ్రీలక్ష్మి, ఎన్.సుజాత, బి.ప్రవీణ, బి.దీప్తి, శ్రీవిద్య, మాధురి రాజులు, గీతాంజలితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

**సీతంపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

సీతంపేట మండలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ గీతాంజలి బుధవారం తెలిపారు. 18వ తేదీ నుంచి 21 వరకు సచివాలయాల్లో ఆధార్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## 12వ పిఆర్‌సి చైర్మన్ తక్షణమే నియమించాలి



**సీతంపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించి 12వ పిఆర్‌సి చైర్మన్ తక్షణమే నియమించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీ డిమాండ్ చేశారు. బుధవారం సీతంపేట విచ్చేసిన ఆమె హెచ్.భాస్కరరావు స్వగృహంలో స్థానిక విలేకర్లతో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదట ప్రాధాన్యత ఓటు తనకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐఆర్ 30శాతం ప్రకటించాలని ఆర్థిక బకాయిలను చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 3ని పునరుద్దరించాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ అధ్యాపకులకు వేతన చట్టం హెల్త్ కార్డులు, ప్రత్యేక పెన్షన్ స్కీం, 200 గజాల ఇంటి స్థలం సెలవులు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుండంగి కృష్ణారావు, జయప్రకాష్, కృష్ణారావు, పలువురు ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## అగ్నిప్రమాదంలో భారీ నగదు దగ్ధం



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మండలం తేలుకుంచి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో భారీగా నగదు దగ్ధమైంది. గ్రామానికి చెందిన గుడియా భీమోసాహు ఇంటిలోనే దుకాణం నిర్వహిస్తున్నాడు. ముందురోజు రాత్రి తన అత్తాపరేషన్ నిమిత్తం మూడు లక్షల రూపాయల నగదును తీసుకువచ్చి దుకాణంలో ఉంచాడు. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్‌తో షాప్ దగ్ధమైంది. కిరాణా సామాగ్రి, ఎలక్ట్రికల్ సామాగ్రి, ధృవపత్రాలతో పాటు విలువైన వస్తువులు కాలి బూడిద య్యాయి. అందులో ఉన్న నగదు కూడా కాలిపోయింది. కాలిపోయిన నోట్లను చూసి కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఏఎస్‌పేట అగ్నిమాపక సిబ్బంది ప్రశాంత్‌కుమార్, రావాడ సూర్యారావు, కాశీనాథ్, ప్రసాద్, వెంకటరావులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబానికి పరిహారం అందివ్వాలని తేలుకుంచి సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి కోరారు. నోట్లను మార్చాలని విజ్ఞప్తి చేశారు.

## అంధులకు స్మార్ట్ మొబిలిటి డివైజ్‌లు పంపిణీ



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

అంధులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్మార్ట్ మొబిలిటీ డివైజ్‌లను పంపిణీ చేశారు. హరిపురం, మశాఖపురం గ్రామాల్లో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో అందజేశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ త్రినాధరెడ్డి, డాక్టర్ గోవిందరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ఈదుపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నర్తు వరప్రసాద్, ఎంపీటీసీ దువ్వు వివేకానందరెడ్డి, భాను, చంద్రయ్య, అంఘేరి బెహరా, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీజ్ఞానజ్యోతి స్కూల్‌లో పేరెంట్ మీట్



**నరసన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

స్థానిక మారుతీనగర్ శ్రీజ్ఞానజ్యోతి స్కూల్‌లో బుధవారం లీడ్ పేరెంట్ మీట్ అను కార్యక్రమంను ఎన్ఎఆర్ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు, తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీడ్ మేనేజ్‌మెంట్ అయిన మిశ్రా, వర్మ, కన్నబాబు, వాసవి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు లీడ్ వారి బెస్ట్ అచీవ్‌మెంట్ మెమెంటోస్ కూడా వారికి అందజేశారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 400 మంది తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్‌మెంట్ వెలమల భాస్కరరావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి, ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ కస్టమర్లను ఆదుకోండి



**సోంపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్ వేల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మరియు నిర్ణయాలు ప్రకారం, బుధవారం సాయంకాలం ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం నియోజక వర్గం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి పుక్కళ్ల అరేలమ్మ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన నియోజకవర్గ పరిధిలో సుమారు 20వేలు మంది వరకు అగ్రిగోల్డ్ కంపెనీకి నమ్మి డబ్బులు కట్టి మోసపోయే బాధితులు ఉన్నారని వారికి న్యాయం జరగాలంటే మీరు రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలల్లో బాధితుల తరపున వారికి న్యాయంచేకూర్చే విధంగా మీ గళం ఎత్తి మాట్లాడాలని అప్పుడే బాధితులకు సరైన న్యాయం దొరుకుతుందని అన్నారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా మీకు న్యాయం జరిగే విధంగా మాట్లాడి చర్యలు తీసుకుంటామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జె.గిరిబాబు, ఈ.భాస్కరరావు, ఎస్.లక్ష్మీనారాయణ, పి.లోకనాథం, ఎస్.సురేష్ పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



**ఆముదాలవలస, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆముదాలవలస నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులు ఎవరైన వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు కావలసినవారు మరియు ఇంటి స్థలాలు కావలసినవారు, స్థలం ఉండి హౌసింగ్ లోన్ ద్వారా ఇల్లు కట్టుకోదలచినవారు, కొత్త రేషన్ కార్డులు కావలసినవారు తమ యొక్క ధరఖాస్తులను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంనకు అందజేయవల్సిందిగా రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధరఖాస్తులు ప్రతిరోజు టీడీపీ కార్యాలయంలో తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రంగస్థల కళాకారులను ప్రోత్సహించాలి

### -కళాకారుల సంఘం అధ్యక్షుడు తమ్మినేని



**ఆముదాలవలస, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

జిల్లాలో రంగస్థల కళాకారులను ప్రోత్సహించాలని నియోజకవర్గం కళాకారుల సంఘం అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. బుధవారం తన నివాసంలో కళాకారులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలుగు రాష్ట్రాల జాతీయ నాటిక పోటీలను ఘనంగా నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ నాటిక పోటీలకు ప్రోత్సహించిన కళాకారులను, నాయకులను అభినందించారు. కళాకారు లను ప్రభుత్వం ప్రోత్సహించి తగిన ప్రోత్సహకాలు ఇవ్వాలని అన్నారు. రంగస్థల కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఇలాంటి రంగస్థలం కార్యక్రమాలను ప్రతి ఏడాది జరపడానికి అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్థలం కళాకారుడు సనపల అన్నాజీరావు, పాత్రుని పాపారావు, బగాది వెంకటరావు, పేడాడ ప్రతాప్‌కుమార్, కూన రాములనాయుడు, టి.తాతయ్యలు, రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో 43వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం



**ఆముదాలవలస, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలసలో 43వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అనకాపల్లి అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సిహెచ్ ముకుందరావు మాట్లాడుతూ 2025-26 సంవత్సరంలో చేయాల్సిన పరిశీలన కేంత్రాలు మరియు ప్రదర్శన క్షేత్రాలపై దిశానిర్దేశం చేయడం జరిగింది. గ్రామీణ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ వ్యవసాయ కళాశాల నైరా డాక్టర్ ఎం.భరతలక్ష్మి, కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి త్రినాధస్వామి, జిల్లా మత్స్య అధికారి డాక్టర్ పి.శ్రీనివాస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపీ ఎంఐపి శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ అనిమల్ హస్బండ్రీ ఆనందరావు, నాబార్డ్ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి అధికారి కె.రమేష్‌కృష్ణ, ప్రొఫెసర్ అండ్ హెడ్ విస్తరణాధికారి డాక్టర్ డి.చిన్నంనాయుడు, ప్రొఫెసర్ అండ్ హెడ్ కీటక శాస్త్రం డాక్టర్ సీతారాం, వ్యవసాయ పరిశోధన స్థానం రాగోలు అధిపతి డాక్టర్ పి.ఉదయబాబు, వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ జి.చిట్టిబాబు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ భవాని శంకర్, రెడ్డి ఫౌండేషన్ మేనేజర్ హరిబాబు పాల్గొని వ్యవసాయ పరిశోధనలపై పలు సూచనలు చేశారు.

## 35 శాతం సబ్సిడీతో అందిస్తాం



**రేగిడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ప్రభుత్వం చేపట్టిన స్వర్ణఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల కేంద్రంలో గల గ్రామ సంఘాలతో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సంఘ సభ్యులకు హోమ్ కంపోస్టింగ్ మరియు కిచెన్ గార్డెన్స్‌పై అవగాహన కల్పించి ఆసక్తి ఉన్న సభ్యుల వివరాలు ఐహెచ్‌హెచ్‌సీపీ యాప్‌లో వీఓఏలు అందరు నమోదు చేయాలని ఏరియా కోఆర్డినేటర్ ఎ.చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలకవలస, పెద్దశిర్లాం గ్రామ సంఘ సమావేశాలకు హాజరై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సభ్యులు ఇంటి ముందు లేదా వెనుకభాగంలో ఖాళీ స్థలంలో ఆకు కూరలు, కూరగాయలు వేసుకుని రసాయనిక ఎరువులు, పురుగుమందులు లేకుండా కంపోస్ట్ పిట్ ద్వారా తయారు చేసిన ఎరువు వేసి పండించుకుని తింటే ఎటువంటి రోగాలు లేకుండా ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉందని ఆయన సూచించారు. అలాగే సంఘ సభ్యులు జీవనోపాధి కార్యక్రమాలు మెరుగుపర్చుకొనుటకు బ్యాంకు అనుసంధానంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు 35 శాతం సబ్సిడీతో అందించడం జరుగుతుందని ఆసక్తి ఉన్న వారంతా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం బి.గోవిందరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ సమాన్ నిధి యోజన ఫిబ్రవరి 24న రైతుల ఖాతాలకు బదిలీ



**రేగిడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా 19వ విడత పీఎం కిసాన్ సమాన్ నిధి యోజన రైతుల వ్యక్తిగత ఖాతాల్లో ఫిబ్రవరి 24న బదిలీ చేయడం జరుగుతుందని భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మిత్తిరెడ్డి మధుసూదనరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా 24 ఫిబ్రవరి 2025 తేదీన బీహార్ రాష్ట్రం భాగల్పూర్ వేదికగా పీఎం కిసాన్ సమాన్‌నిధి యోజన 19వ విడత నిధులు రూ.2000లు దేశ వ్యాప్తంగా రైతుల వ్యక్తిగత ఖాతాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా బదిలీ చేయడం జరుగుతుందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించడం జరిగిందన్నారు. కావున రైతు సోదరులంతా ఈకేవైసీ చేసుకోవల్సిందిగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నేరుగా ఆన్‌లైన్ ద్వారా రవాణాశాఖ సేవలు

### -జిల్లా రవాణా శాఖాధికారి దుర్గాప్రసాద్‌రెడ్డి



**వీరఘట్టం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మధ్యవర్తిత్వం, అదనపు చెల్లింపులు వంటి భారం లేకుండా నేరుగా ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్ ద్వారా రవాణాశాఖ సేవలను పొందవచ్చని జిల్లా రవాణాశాఖాధికారి దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. లెర్నర్, డ్రైవింగ్ లైసెన్స్‌ల కొరకు ధరఖాస్తుదారుడు పరీక్షకలు నేరుగా హాజరై తమ లైసెన్స్ పునరుద్ధరణకు (రెన్యువల్) కూడా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ఆన్‌లైన్ విధానంలో ఎటువంటి ఏజెంట్లు, సిబ్బంది ప్రమేయం అవసరం లేదని వివరించారు. ఈ విషయం తెలియక చాలా మంది తమ పనులను మధ్యవర్తిత్వం, అదనపు చెల్లింపులు చేస్తూ సేవలు పొందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రవాణాశాఖలో పాత ఈ-ప్రగతి వెబ్‌సైట్‌ను పూర్తిగా తీసి వేశారని, ప్రస్తుతం మన రాష్ట్రంలో వాహన రిజిస్ట్రేషన్లకు సంబంధించి వాహన్ పరివాహస్ వైబ్‌సైట్, డ్రైవింగ్ లైసెన్స్‌ల కొరకు సారథి వెబ్‌సైట్ పని చేస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు వాహన రిజిస్ట్రేషన్లకు చెందిన లావాదేవీలు వాహన్ పరివాహస్ వెబ్‌సైట్‌లో అప్లై చేసి తమ యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లు లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్‌లు పొందుతున్నట్లు తెలిపారు. పాత ఈ-ప్రగతి వెబ్‌సైట్‌లోని రికార్డులు కొత్త వాహన్ పరివాహస్ వెబ్‌సైట్, సారథి వెబ్‌సైట్‌లోకి డేటా బదిలీ అయినందున జిల్లాల పునర్విభజన వలన కొన్ని వాహన/డ్రైవింగ్ లైసెన్స్‌లో వాటి రికార్డులు పాత జిల్లాల్లో ఉన్న ఈ సమస్యను రాష్ట్ర రవాణా శాఖ పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మోటార్ వాహన చట్టం నిర్దేశించిన ప్రకారం మాత్రమే వాహన టాక్స్‌లు, అపరాధ రుసుంలు మరియు గ్రీన్ టాక్సలు వాహనదారులు నుంచి ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించబడుతున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

# జగన్‌వన్నీ తప్పుడు ఆలోచనలు...తప్పుడు సంకేతాలే...!. : మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే అదితి

విజయనగరం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ తన అనుచిత వ్యాఖ్యలతో ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి రాజు ఆక్షేపించారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని జైల్లో పరామర్శించిన అనంతరం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే అదితి తీవ్రంగా స్పందించారు. ఈమేరకు బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి కొండపల్లి మాట్లాడుతూ జగన్‌కి కౌంటర్ ఇచ్చారు. జగన్‌వన్నీ తప్పుడు ఆలోచనలేనని, తప్పుడు సంకేతాలేనని విమర్శించారు. అధికారులపై జగన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. జగన్ మాటలు ఆక్షేపణీయంగా ఉన్నామని వ్యాఖ్యానిస్తూ అధికారులు కూటమి ప్రభుత్వ నిబంధనల మేరకు బాధ్యతగా పనిచేస్తున్నారన్నారు. అధికారులు రూల్ పొజిషన్ ప్రకారమే పనిచేస్తున్నారని, అలాగే పనిచేస్తారని స్పష్టం చేశారు. అలాంటి అధికారులను చిన్న చూపు చూడడం, వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు బాహాటంగా బెదిరించడం ఒక మాజీ సీఎంగా, ప్రస్తుత ఎమ్మెల్యేగా జగన్‌కి తగదన్నారు. ఆయన అధికారులపై చేసిన వ్యాఖ్యలు చాలా దారుణంగా ఉన్నాయని అంటూ ఇలాంటి మాటలతో ఆయన ప్రజలకు తప్పుడు సంకేతాలిస్తున్నారని, ఇది సమంజసం కాదని పేర్కొన్నారు. జగన్ తన ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలనూ సర్వ నాశనం చేశారని ఆరోపించారు. కూటమి పాలనలో వ్యవస్థలను గాడిలో పెడుతుంటే, ఇందుకు అధికారులు సహకరిస్తుంటే వారిపై దాడి చేస్తామని జగన్ వ్యాఖ్యానించడం సమంజసం కాదన్నారు. జగన్ తన పాలనలో చేసినవన్నీ అప్పులేనని, అభివృద్ధి శూన్యమని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎమ్మెల్యే అదితి మాట్లాడుతూ జగన్ తన మూర్ఖపు పాలనతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని విమర్శించారు. జగన్‌కి అసలు పాలన అంటే ఏంటో కూడా తెలియదని ఆక్షేపించారు. కాబట్టే రూల్ పొజిషన్ గురించి కూడా తెలియదని ఎద్దేవా చేశారు. జగన్‌ని బాధ్యత లేని మనిషిగా ఆమె అభివర్ణించారు. కాబట్టే ఎమ్మెల్యే విధి విధానాలు పట్టించుకోదని, కనీసం అసెంబ్లీకి కూడా రాదని ఆహాస్యం చేశారు. జగన్‌కి అసలు హుందాతనమే తెలియదని, కనీసం మాట్లాడడం కూడా రాదని ఆక్షేపించారు. మినిమమ్ నాలెడ్జ్ కూడా లేని జగన్‌ని వచ్చే ఎన్నికల్లో కనీసం ఎమ్మెల్యేగా కూడా ఎన్నుకోవద్దని ఆమె ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయనగరం టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్ కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాలో మూఢనమ్మకాలకు బలి

మెరకముడిదాం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో అమ్మవారి జాతరలు జరగడం పరిపాటి. ఇది మన సంస్కృతి సంప్రదాయాల్లో ఒక భాగం. అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకోవడం ఆ గ్రామానికి శుభ సూచికం అంతవరకు బాగున్నా ఇటీవల పలు గ్రామాల్లో అమ్మవారి ముసుగులో అధిక సంఖ్యలో తాము దైవ సంభూతులుగా చెప్పుకుంటూ అమాయక అబలలను ప్రలోభ పెడుతున్నారు. ఇటీవల పలు గ్రామాల్లో మీ దైవం టీం వేరు మా దైవం టీం వేరు అని ఆ దైవం ముసుగులో దైవం అవతారమెత్తిన ప్రబుద్ధులు ఉన్నారు. ఈ దైవాంశ సంభూతులు మాట అటు ఉంచితే ఇటీవల అమాయకులైన బలహీన అబలలను స్నానాల పేరిట తమ టీముల ద్వారా వీధుల్లోకి లాగి అమ్మవారి వల్లడనం అనే నెపంతో పురుషులు ముందు డ్యాన్స్ చేయిస్తున్నారు. దీంతో ఆ కుటుంబ యజమాని ఇంటిలో సిగ్గుతో తలదాచుకోవాల్సిన పరిస్థితి. ఆ కుటుంబం చిన్నారులైతే తమ తల్లికి ఏమైందో అనే ఆందోళనతో బిక్కు బిక్కు మని కాలం వెళ్లబుచ్చుకుని బెంబేలెత్తుతున్నారు. ఈ నకిలీ దైవాంశ సంభూతులపై ఎవరైనా విమర్శలు సంధిస్తే, వారి దగ్గర ఉన్న ఈ అమాయక అబలలను పావులుగా వాడుకుంటారు. దీంతో ఎవరూ కూడా కక్కలేక మింగలేక మిన్నకుండి పోతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి ఈ మూఢనమ్మకాల నుంచి అమాయక అబలలకు విముక్తి కల్పించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## మంత్రి చొరవతో రామాలయ నిర్మాణానికి నిధులు మంజూరు

చీపురుపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని పత్తికాయవలస గ్రామంలో నూతనంగా నిర్మించేనున్న రామాలయ నిర్మాణానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అనం రామనారాయణరెడ్డి 16 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారని చీపురుపల్లి ఆర్ఏసీఎస్ మాజీ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు తెలిపారు. గత తెలుగుదేశంపార్టీ పాలనలో రామాలయ నిర్మాణానికి నిధులు మంజూరు కాగా తరువాత అధికారం చేపట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిధులను నిపివేసిందన్నారు. చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ద్వారా ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో సిజిఎఫ్ నిధుల నుంచి 16 లక్షల రూపాయలు నిధులను కేటాయించినట్లు దేవాదాయశాఖ మంత్రి అనం రామనారాయణరెడ్డి వివరించారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోడ్ ముగిసిన తరువాత నిధులను మంజూరు చేస్తామని మంత్రి వివరించినట్లు దన్నాన తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21 నుంచి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం చేస్తున్నట్లు రామచంద్రుడు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు ఇజ్జిరోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లాభదాయక పంటలపై ఆసక్తి చూపాలి

పాచిపెంట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



రైతులు సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి తక్కువ పెట్టుబడితో పెట్టిన పంటలను వేసి అధిక లాభాలు వచ్చే పంటలవైపు మొగ్గు చూపాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో బుధవారం అమ్మవలస గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతుకు మంచి ఆదాయాన్ని ఇచ్చే నిమ్మగెడ్డ సాగు దిశగా ఆలోచనలు చేయాలని ఎలాంటి పంటలు పండని బీడు భూములలో సైతం నిమ్మగెడ్డ సాగుతో లాభాలు పొందవచ్చని తెలిపారు. ఏ పంటలు పండని బీడు భూములలో నిమ్మగడ్డి సాగు చేపట్టవచ్చని సూచించారు. ఎకరానికి ఒక కోతలో 10 కిలోల నూనె వస్తుందని సంవత్సరానికి నాలుగు లేదా ఐదు కోతలు తీయవచ్చని ఒక సంవత్సరం వేసుకుంటే పది సంవత్సరాల వరకు ఉంటుందని ఒక కేజి నూనె కనీసం వెయ్యి రూపాయలు ధర పలుకుతుందని అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను ఆర్జించవచ్చని తెలిపారు. అంతేకాకుండా వంద ఎకరాల క్లస్టర్ ఏర్పాటు చేసినట్లయితే ఉచితంగా నూనె తీసి యంత్రాన్ని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేస్తామని తెలిపారని రాయిగుడ్డి వలస రైతులు ఇప్పటికే ఒక క్లస్టర్ ఏర్పాటు చేశారని కాబట్టి అమ్మవలస గ్రామ చుట్టుపక్కల రైతులు కూడా ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్‌కృష్ణ, ఏపిసిఎంఎఫ్ఎల్ విజయ్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న పరిసర గ్రామ ప్రజలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :



మండల పరిధిలోని వల్లరిగుడబ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ మేరకు ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామ పంచాయతీ సరపంచ్ రౌతు గోవిందనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. శ్రీకాకుళం జిల్లా రాగోలు జేమ్స్ హాస్పట్‌కి చెందిన వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని తనిఖీలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గుండె వ్యాధులు, ఎముకలు, కీళ్ళ సంబందించి వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, సంబందిత వ్యాధులపై ఉచిత మెగా వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని సర్పంచ్ గోవింద నాయుడు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం పది గంటల నుంచి మద్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించారు. వైద్య శిబిరంలో ఆపరేషణ్లకు గుర్తించిన వారికి రాగోలు జెమ్స్ హాస్పటల్‌లో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో రాగోలు జెమ్స్ హాస్పటల్ ఏరియా మేనేజర్ రమేష్, పిఆర్ఓ అరసాడ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను సందర్శించిన ఎంపీడీఓ రామకృష్ణరాజు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని సతివాడ, వల్లూరు గ్రామ సచివాలయాలను ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు బుధవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అభివృద్ధి పనుల అమలు తీరుపై సమీక్ష చేశారు. విధులు సక్రమంగా నిర వ్ర్తించాలని, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సతివాడలోని ఆధార్ సెంటర్‌ను కూడా పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చపార్టీ అండచూసి రెచ్చి పోతున్న తెలుగు తమ్ముళ్ళు

సాలూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



సమాజంలో మంచి చెడును వెలికి తీసి వార్తగా మలిచిన పత్రికా విలేకర్లపై బెదింపులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని సాలూరు జర్నలిస్టు సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు నియోజకవర్గ విలేకర్లు బుధవారం ఉదయం మక్కువ మండలంలో విలేకరిపై టీడీపీ మండల అద్యక్షుడు గుల్లా వేణుగోపాలరావు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. అందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ఎదరుగా ఉన్న జాతీయ రహదారిపై దర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు పాల్గొన్నారు.

## గ్రేట్ వారియర్ ఛత్రపతి శివాజీ జయంతి : మాజీ డిప్యూటీ సీఎం

సాలూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :



హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషి చేసిన పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ అని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పట్టణంలో ఉన్న శివాజీ బొమ్మ సెంటర్‌లో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి రాజన్నదొర పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి దురాక్రమణ దారులకు చుక్కలు చూపెట్టిన మహాయోధుడు అలాగే భారతదేశ సంస్కృతిని హైందవ ధర్మాన్ని కాపాడిన మహాయోధుడు అలాగే ఓటమి ఎరగని మహావీరుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. వైసిపి నాయకులు అప్పలనాయుడు, గిరిరఘు, గుళ్లపల్లి నాగ, కొల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

## వన్ వే జంక్షన్ వైన్స్ జంక్షన్‌గా మారిపోయింది

శృంగవరపుకోట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ఎస్.కోట పట్టణంలో ఉన్న వన్ వే జంక్షన్ వైన్స్ జంక్షన్‌గా మారిపోయింది దీంతో వన్ వే జంక్షన్ గుండా రాకపోకలు సాగిస్తున్న వాహన చోదకులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. పట్టణంలో విజయనగరం వెళ్లే ప్రధాన రహదారి ఆనుకుని వన్ వే జంక్షన్ వద్ద దాదాపు మూడు వైన్స్‌షాపులను ఏర్పాటు చేశారు. ఇక మందుబాబులు మద్యం కొనేందుకు ఆయా వైన్స్‌షాపుల వద్ద బారులు తీస్తున్నారు. రోడ్డు పక్కనే మందు బాబులు మోటారు సైకిల్, కార్లు, వ్యాన్ తదితర వాహనాలు నిలిపివేసి మద్యం కొనుగోలు చేయడమే కాకుండా అక్కడే సేవించడం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఉదయం పది గంటలకు వైన్స్‌షాపులు తెరవడం మొదలుకుని రాత్రి పది గంటలకు షాపు మూసే సమయం వరు వైన్స్ ఆపుల వద్ద మందుబాబులు బారులు తీయడం అక్కడే వాహనాలు నిలిపివేయడంతో గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతున్నట్లు తెలుస్తుంది. ఇక రాత్రి వేళ అయితే కొందరు మందుబాబులు రోడ్డుపైకి వచ్చి చిందులు వేస్తూ జంక్షన్ వద్ద రాకపోకలు సాగిస్తున్న పాదచారులు వాహన చోదకులకు ఆటంకం కలిగిస్తూ ఘర్షణలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. ఎస్.కోట పోలీసులు అధికారులు స్పందించి వన్‌వే జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని ఎటువంటి ఘర్షణలు లేకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఇల్లు నిర్మాణం పూర్తి చేయండి : ఐటిడిఎ పిఒ

కురుపాం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :



త్వరితగతిన ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని ఐటిడిఎ పిఒ ఆశుతోష్ శ్రీవాత్సవ సూచించారు. బుధవారం కురుపాం ఎంపిడిఒ కార్యాలయం వద్ద హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదాన మంత్రి జన్ దన్ యోజన పథకంతో ఇళ్ల నిర్మాణం త్వరితగతిగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఉమామహేశ్వరి, హౌసింగ్ ఏఈ అచ్చయ్యమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. అనంతరం పిసా చట్టంపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి పీసా విధులు బాద్యతలను గ్రామస్థాయిలో సక్రమంగా నిర్వహించాలని పీసా కమిటీ సభ్యులకు సూచించారు.

## శ్రీ వెంకటేశాయ ఆలయం దర్శించిన ఎమ్మెల్యే

బలిజిపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల శ్రీ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర ఆలయంను బుధవారం పార్వతీపురం కూటమి అభ్యర్థి విజయచంద్ర సందర్శించారు. మన్యం జిల్లాలో మొదటి తోటపల్లి శ్రీ వెంకటేశ్వర చిన్న తిరుపతి దైవంగా భావిస్తారని ఎమ్మెల్యే అన్నారు. . తరువాత బలిజిపేటలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో రెండో స్థానంలో ఉందని ఆయన అన్నారు. ఇది ఇలా ఉండగా వెంకటేశ్వర ఆలయానికి కమిటీని ఈ ఎన్నికల కోడ్ అనంతరం నిర్ణయించి తరువాత విడుదల చేసిన అమౌంట్‌ని ఆలయ నిర్మాణానికి తోడ్పడతామని విలేకర్ల సమావేశంలో తెలియజేశారు.

## మధ్యవర్తిత్వం లేకుండా ఆన్‌లైన్ ద్వారా రవాణాశాఖ సేవలు

పార్వతీపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మధ్యవర్తిత్వం, అదనపు చెల్లింపులు వంటి భారం లేకుండా నేరుగా ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన ద్వారా రవాణాశాఖ సేవలను పొందవచ్చని జిల్లా రవాణాశాఖాధికారి దుర్గాప్రసాద్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. లెర్నర్, డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తుదారుడు పరీక్షలకు నేరుగా హాజరై తమ లైసెన్స్‌లను పొందవచ్చని స్పష్టం చేశారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ పునరుద్దరణకు (రెన్యువల్) కూడా ఆన్‌లైన్‌లో సారది వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ఆఫ్‌లైన్ విధానంలో ఎటువంటి ఏజెంట్లు, సిబ్బంది ప్రమేయం అవసరం లేదని వివరించారు. త్వరలో అన్ని జిల్లాలో ఉన్న ఈ సమస్యను రాష్ట్ర రవాణాశాఖ పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేష్ మోటార్ వాహన చట్టం నిర్దేశించిన ప్రకారం మాత్రమే వాహన టాక్స్‌లు, అపరాధ రుసుములు రగీన్ బాక్స్‌లు వానదారులు నుంచి ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించబడుతున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పలు గ్రామాల్లో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం

గరుగుబిల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :




మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మండల పరిధిలో ఆయా గ్రామాల్లో నిర్మాణం చేపడుతున్న కాంపౌండ్ వాల్స్ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి.పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని తులసిరామినాయుడు వలస, గరుగుబిల్లి గ్రామాల్లో నిర్మాణం చేపడుతున్న కాంపౌండ్ వాల్స్ పనులను మండల ఉపాధి హామీ పథకం ఏపివో మండల గౌరీనాథ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో పైడితల్లి మాట్లాడుతూ ఉన్నతాధికారులు నిర్దేశించిన సమయంలోగా కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు పూర్తి చేయాల్సి ఉందని సూచించారు. నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆరు లక్షల 60 వేల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే మండలంలోని పలుపాఠశాలలు, బిసి బాలురు వసతి గృహాలు నిధులను మంజూరైనట్లు ఎంపిడివో పైడితల్లి వెల్లడించారు. కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులను ఈ నెల 26వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉందని ఈ పరిశీలనలో మండల ఉపాధి హామీ పథకం ఏపివో మండల గౌరీనాద్ పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## జరజాపుపేటలో నేటి నుంచి ఆరిపాక బ్రహ్మానందం స్మారక నాటక పోటీలు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



కళలకు కాణాచి, కళాకారుల గ్రామం నగర పంచాయితీలోని జరజాపుపేటలో ఈ నెల 20వ తేదీ నుంచి మూడు రోజుల పాటు శ్రీ ఆరిపాక బ్రహ్మానందం స్మారక రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి నాటక పోటీలు జరుగునున్నాయి. ప్రముఖ నటుడు, కందుకూరి వీరేశలింగం అవార్డు గ్రహీత, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారి పేరిట ఈ నాటక పోటీలను ఆయన కుటుంబీకులు, గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను గురువారం సాయంత్రం 6 గంటలకు ఎంఎల్ఎ లోకం నాగమాధవి, ఎపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు పోటీలను ప్రారంబించనున్నారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి మాజీ వైస్ ఛైర్మన్ చనమల్లు వెంకటరమణ, టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల కమిటి అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ తదితరులు హాజరు కానున్నారు. సభ అనంతరం నాటిక ప్రదర్శన ప్రారంభం అవుతుంది. తొలి రోజు గురువారం హైదరాబాద్ కళాంజలి కళాకారులు'రైతే రాజు'నాటికను, తర్వాత కాకినాడ శ్రీ సాయి కార్తీక్ క్రియేషన్స్ కళాకారులు 'ఎడారిలో వాన చినుకు' నాటికను ప్రదర్శిస్తారు. రెండో రోజు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సభా కార్యక్రమానికి లోక్ సత్తా రాష్ట్ర అద్యక్షుడు, జిల్లా పౌర వేదిక అద్యక్షుడు భీశెట్టి బాబ్జీ, ఆంధ్ర యూనివర్శిటీ థియేటర్ ఆర్ట్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వేమలి త్రినాధరావు అతిధులుగా హాజరు కానున్నారు. రెండో రోజు 7 గంటలకు శ్రీకాకుళం జిల్లా బొరివంక కు చెందిన శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం కళాకారులు 'కొత్త పరిమళం' నాటికను, తర్వాత విజయనగరానికి చెందిన సౌజన్య కళా స్రవంతి (ఉత్తరాంధ్ర) కళాకారులు దేవరాగం నాటికను ప్రదర్శించనున్నారు. మూడో రోజు శనివారం సాయంత్రం 6 గంటలకు సభా కార్యక్రమానికి ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), మాజీ ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అతిధులుగా హాజరు కానున్నారు. 7 గంటలకు కరీంనగర్‌కు చెందిన చైతన్య కళాభారతి కళాకారులు 'చీకటి పువ్వు' నాటికను , తర్వాత విశాఖపట్నానికి చెందిన తెలుగు కళా సమితి కళాకారులు నిశ్శబ్దమా నీ ఖరీదెంత? నాటికను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు అతిధులు చేతుల మీదుగా జరజాపుపేటకు చెందిన సీనియర్ కళాకారులను సత్కరించనున్నట్లు పోటీల నిర్వాహక కమిటి ప్రతినిధులు తెలిపారు. నాటక పోటీల విజేతలకు వరుసగా 8వేలు, 6 వేలు, 4 వేలు రూపాయిల నగదు బహుమతులతో పాటు శాశ్వత షీల్డులను అందజేయనున్నట్లు చెప్పారు. అలాగా ఉత్తమ నటులకు వ్యక్తిగత బహుమతులతో పాటు నగదు పురస్కారం ఉంటుందని తెలిపారు. ఈ పరిషత్‌కు అధిక సంఖ్యలో కళాకారులు, కళాభిమానులు హాజరై విజయవంతం చేయాలని కమిటి ప్రతినిధులు కోరారు.

## రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

గజపతినగరం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని కొత్త శ్రీరంగరాజపురం గ్రామంలో చేపడుతున్న రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను గజపతినగరం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కె.మహరాజన్, మండల వ్యవసాయాధికారి దనలక్ష్మి, ఉద్యానశాఖాధికారి రాజశేఖర్ బుధవారం పరిశీలించారు. నమోదు ప్రక్రియలో చేపడుతున్న విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతీ ఒక్క రైతు తప్పనిసరిగా భూ ఆధార్ చేయించుకోవాలని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. రైతులు తమ భూమికి సంబందించి వన్‌బి, ఆధార్‌కార్డు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ తీసుకుని రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్ళి గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

## ఫేకర్ కర్మాగారం తెరపించేందుకు చర్యలు చేపట్టాలి

గరివిడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :



గరివిడి ఫేకర్ కర్మాగారం మూత పడి ఏడాదిన్నర అవుతున్న నేపథ్యంలో కర్మాగారం తక్షణమే తెరిపించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజుకు టీడీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. అలాగే ఫేకర్ సంస్థ అమ్మకానికి పెట్టిన ఆస్తుల్లో ప్రభుత్వ భూములు, మాన్సాస్ భూములు ఉన్నాయని వారు పేర్కొంటూ భూములపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఫేకర్ యాజమాన్యం ఆస్తులు అమ్మకానికి పెట్టిన నేపథ్యంలో కార్మికులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఫక్టర్ కార్మికులు ఉపాధి లేక ఉసూరుమంటున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఫేకర్ కర్మాగారాన్ని వెంటనే తెరిపించి శ్రమజీవులు బతుకుల్లో ఉపాధి వెలుగు విరజిమ్మింపజేయాలని టీడీపీ నాయకులు కోరారు. తహశీల్దార్‌కి వినతి పత్రం అందించిన వారిలో జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షుడు పాకలపాటి వర్మరాజు, గరివిడి పట్టణ టీడీపీ నాయకులు టేకు నరసింగరావు, గొట్టిముక్కల సత్తిరాజు, సూరప్పుడు తదితరులు పాల్గొన్నారు.

## వార్త ప్రభావం — స్పందించిన అధికారులు



దత్తిరాజేరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

బారిక బంద ఆక్రమణ అన్న శీర్షిక వార్తకు అధికారులు స్పందించారు. సర్వే నెంబర్ 179లో ఎకరా 68 సెంట్లు ప్రభుత్వ చెరువు చుట్టూ కంచితో వేసిన పెన్సింగ్‌ను తొలగించాలని తహశీల్దార్ చెప్పారు. రెండు రోజుల్లో తొలగిస్తామని చెప్పడంతో రైతులు సంతృప్తి చెందారు. రైతులు పొలాలకు వెళ్ళేందుకు రహదారికి అడ్డు లేకుండా గేటుకు తాళాలు వేయరాదన్నారు. రైతులకు ఇబ్బంది పెట్టే పని చేయవద్దని భూ యజమానికి తెలియజేశారు. భూములను సర్వే చేసి ప్రభుత్వ భూమిలో ఎటువంటి పెన్సింగ్ గాని గేట్లు పెట్టరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సర్వేయర్లు, విఆర్ఒలు రాజేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్యకార్మికులకు న్యాయం చేస్తాం ఎమ్మెల్యే

బొబ్బిలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

స్థానిక పారిశుద్య కార్మికులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే ఆర్‌వీఎస్‌కెకె రంగారావు అన్నారు. పాకీవీధి వెనుక ఉన్నప్రభుత్వస్థలంలో ఎస్‌టిపి ప్లాంట్ కొరకు గత ప్రభుత్వంలో మంజూరి అయిన కారణంగా మున్సిపల్‌అధికార్లు అక్కడ ప్లాంట్‌పనులు ప్రారంభించగా అక్కడ నివశిస్తున్న పారిశుద్య కార్మికులు అబ్యంతరంతెలిపారు. ఆస్థలం తమకు ఇల్లస్థలాకు ఇప్పించాలని 1991 మున్సిపాలిటీవారికి కొంత రుసుం చెల్లించామని ఇప్పుడుతమకు ఇళ్లు స్థలాలు కేటాయంచకపోగా అక్కడ ఎస్‌టిపి ప్లాంట్ స్థాపించదానికి మేముఅంగీకరించమని కొన్నినెలక్రితమే ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసామని అన్నారు. ఎమ్మెల్యే సంబిందిత అధికార్లుతోమాట్లాడి పనులు వేరోచోట ప్రారంబించే యందుకు అధికార్లు చూచిస్థామని అహామీ ఇచ్చారు.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

రామభద్రపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :



వేసవి కాలం వచ్చినందుకు మండలంలో ప్రతి గ్రామంలోనూ తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఓ.రత్నం ఏఈని ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో సమ్మర్ క్రాస్ పొగ్రాం ఆటోను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా క్రాష్ పొగ్రాం చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 15 వరకు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏస్ఈ పవన్‌కుమార్, సీనియర్ నాయకుడు చొక్కాపు శ్రీరాములునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై అందుబాటులో పశుగ్రాస విత్తనాలు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త




ప్రభుత్వం 75శాతం సబ్సిడీ మీద ఎల్.కోట మండలానికి 400 కేట్లు సిజిఎచ్ 24ఎంఎఫ్ జొన్న రకం గడ్డి విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేసిందని ఆయా గ్రామ ఆర్.బి.కె.కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని ఎల్.కోట పశువైద్యరాలు డాక్టర్ గాయత్రి బుధవారం విలేకర్లకు తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో ఐదు కేజీలు ఉండగా దాని పూర్తి ఖరీదు 460 అని సబ్సిడీ 345 పోనూ రైతు కట్టాల్సిన సొమ్ము 115 మాత్రమే అని పశుగ్రాస విత్తనాలు మండలంలోని ప్రతీ రైతు సేవా కేంద్రం లోనూ అందుబాటులో ఉన్నాయన్నారు. కావాల్సిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలోని పశుసంవర్ధకశాఖ సహాయకులను సంప్రదించాల్సిందిగా తెలియజేశారు.

తెర

# 'సంతాన ప్రాప్తిరస్తు' నుంచి క్యారెక్టర్ పోస్టర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై



మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్‌తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కు తోంది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి అభినవ్ గోమటం నటించిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సుబ్బు క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. పాన్ ఇండియా మాట్రిమోని ప్రొఫైల్స్ ఉన్న ఫ్రస్టేటెడ్ అన్ మారీడ్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సుబ్బు పాత్రలో అభినవ్ గోమటం ప్రేక్షకుల్ని నవ్వించబోతు న్నారు. సుబ్బు ఫ్రస్టేషన్ ఏ స్థాయిలో కామెడీ పండించిందో థియేటర్స్‌లో చూడాల్సిందే. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, శ్రీ లక్ష్మి, హర్షవర్ధన్, బిందు చంద్రమౌళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు. టెక్నికల్ టీమ్: డైరెక్టర్: సంజీవ్ రెడ్డి, ప్రొడ్యూసర్స్: మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి స్టోరీ, స్క్రీన్ ప్లే: సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్ జి మ్యూజిక్ డైరెక్టర్: సునీల్ కశ్యప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ.మధుసూదన్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మహి రెడ్డి పండుగుల, డైలాగ్స్: కల్యాణ్ రాఘవ్ కొరియోగ్రాఫర్: లక్ష్మణ్ కాళహస్తి, కాస్ట్యూమ్ డిజైనర్స్ అశ్వత్ భైరి, కె ప్రతిభరెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: శివకుమార్ మచ్చ, పబ్లిసిటీ డిజైన్: మాయాబజార్ డిజిటల్: హౌస్ ఫుల్ డిజిటల్ పీఆర్ ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).

# 'మజాకా' ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీ

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రీతూ వర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **ఈ సినిమా చేయడానికి మిమ్మని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**

ప్రసన్న ఈ కథ చెప్పినపుడు చాలా ఎంటర్ టైనింగ్‌గా అనిపించింది. అదే సమయంలో కథ హై ఎమోషనల్ కోషెంట్‌గా వుంది. రెండు ఫీమేల్ క్యారెక్టర్స్‌కి కథలో చాలా ఇంపార్టెన్స్ వుంది. నరేషన్ చాలా నచ్చింది. త్రూ అవుట్ నవ్వుతూనే వున్నాను. **సినిమాలో మీకు మెమరబుల్ మూమెంట్ అంటే?**

సెకండ్ హాఫ్ లో నాకు రావు రమేష్ గారికి ఓ సింగిల్ టేక్ సీన్ వుంది. ఆ రోజు షూట్ చేసినప్పుడు అవుట్ పుట్ విషయంలో అందరూ చాలా హ్యాపీ అయ్యారు. సీన్ చాలా అద్భుతంగా వచ్చింది. రావు రమేష్ డబ్బింగ్ పూర్తి చేసి ఫోన్ చేశారు. ఆ సీన్ గురించి మాట్లాడుతూ, చాలా అద్భుతంగా చేశావ్ అమ్మా..16 నా ఏళ్ల కెరీర్‌లో అలాంటి సీన్ చూడాలేదు అని ఆయన చెప్పడం నాకు చాలా మెమరబుల్. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. సెట్స్‌లో అందరూ ఎనర్జిటిక్ గా వుండేవారు. అదే ఎనర్జీ ప్రమోషన్స్‌లో కూడా కనిపిస్తుంది. బాటిల్ రీల్ కి మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది. **త్రినాథ్ రావు సినిమాలు ఎంటర్టైనింగ్‌గా వుంటాయి. ఈ సినిమా ఎలా వుండబోతోంది?** ఫుల్ ఎంటర్ టైనింగ్‌గా వుండబోతోంది. లాట్స్ అఫ్ కామెడీ. హై ఆన్ ఎమోషన్. సాంగ్స్ చాలా గ్రాండియర్‌గా వుంటాయి. టీజర్ అందరికీ నచ్చింది. చాలా పాజిటివ్ వైబ్స్ వున్నాయి. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేశారు. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

ఇందులో యంగ్ కాలేజ్ గర్ల్‌గా కనిపిస్తా. బాల్యంలో ఎమోషనల్ కాన్ ఫ్లిక్ట్ వలన తనపై ఎలాంటి ఎఫెక్ట్ పడింది? సందీప్ క్యారెక్టర్‌తో తన రిలేషన్ షిప్?.. ఇలా చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంటుంది. నా క్యారెక్టర్ ని కొత్తగా ప్రజెంట్ చేశారు. ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్‌లో కనిపిస్తా. ఆడియన్స్ కి నచ్చుతుందనే నమ్మకం వుంది. **అన్షుతో యాక్ట్‌చేయడం ఎలా అనిపించింది?**

తను చాలా పాజిటివ్ పర్సన్. చాలా హార్డ్ వర్కింగ్. తెలుగు క్లాసులు కూడా తీసుకుంది. తన కం బ్యాక్ గురించి నేనూ ఎక్స్‌యి టెడ్‌గా ఎదురుచూస్తున్నాను. **సాంగ్స్ షూటింగ్స్ ఎలా జరిగాయి?** సాంగ్స్‌ని చాలా ఎంజాయ్ చేశాను. సాంగ్స్ అద్భుతంగా వచ్చాయి. పాటలన్నీటికీ మంచి రెస్పాన్స్ వచ్చింది. రావులమ్మ పాట రాబోతోంది. ఆ పాట కూడా చాలా బావొచ్చింది. **డైరెక్టర్ త్రినాథ్ రావుగురించి?** ఆయన చాలా జోవియల్ పర్సన్. చాలా ఎనర్జిటిక్‌గా వుంటారు. అందరినీ అదే ఎనర్జీతో ఉంచుతారు. టీం అంతా చాలా పాజిటివ్‌గా వుంటారు. ప్రతిరోజు ఒక పండగలా వుంటుంది.




# 'దీక్ష' రిలీజ్‌కు రెడీ

ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్‌గా ఆక్స ఖాన్, తులసి, అనూష, ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం"దీక్ష". లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈచిత్రంషూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్‌కు రెడీ అయింది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్ ను ఇతి



వృత్తంగా తీసుకుని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాము. చాలా అందమైన లొకేషన్స్‌లో, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగావచ్చాయి. మా బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రంఅవుతుంది. లవ్ యాక్షన్‌తో పాటు మైథలాజికల్‌ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. హీరో్శ్రీహరిని గుర్తుచేసేలా కిరణ్ నటన ఉంటుంది. మా చిత్రం ద్వారా హీరో కిరణ్‌కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో, తనదైన శైలిలో డాన్స్ ఆదర గొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు.

# నా సరదా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు: ప్రొడ్యూసర్ ఎస్ కెఎన్

ఇటీవల "డ్రాగన్" సినిమా ఈవెంట్‌లో తాను తెలుగు హీరోయిన్స్ గురించి సరదాగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని ప్రచారం చేస్తున్నారని అన్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్. తాను ఇప్పటిదాకా 8, 9 మంది తెలుగు అమ్మాయిలను హీరో యిన్స్‌గా పరిచయం చేశానని, 12, 13 మంది తెలుగు హీరో యిన్స్‌తో పనిచేశానని ఆయన అన్నారు. ఇంతమంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేసిన అతి కొద్ది మంది నిర్మాతల్లో తానూ ఒకరని, హీరోయిన్స్‌తో పాటు చిత్ర పరిశ్రమలోని అన్ని క్రాఫ్టుల్లో 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎస్ కేఎన్ తెలిపారు. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ, డ్రాగన్ సినిమా ఈవెంట్‌లో తెలుగు అమ్మాయిల గురించి నేను జోక్ చేస్తూ మాట్లాడిన మాటలను స్టేట్ మెంట్ ఇచ్చినట్లు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. తెలుగు అమ్మాయిలతో నేను పనిచేయను, తెలుగు అమ్మాయిలకు అవకాశాలు ఇవ్వొద్దు, తెలుగు అమ్మాయిలతో ఇబ్బందులు అని నేను అన్నట్లు హెడ్డింగ్స్ పెట్టి కొన్ని వెబ్ సైట్స్, యూట్యూబ్ ఛానెల్స్ తప్పుగా ప్రచారం చేస్తున్నాయి. నేను ఇప్పటిదాకా 8, 9 మంది తెలుగు అమ్మాయిలను (రశ్మి, ఆనంది ఈ రోజుల్లో, మానస రొమాన్స్, ప్రియాంక జవాల్కర్ టాక్సీవాలా, హారిక (సంతోష్ శోభన్ అప్ కమింగ్ మూవీ), ఐశ్వర్య (అప్ కమింగ్ మూవీ), కుషిత(3 రోజెస్) హీరో యిన్స్‌గా పరిచయం చేశాను, ఇషా రెబ్బా, ప్రియా వడ్లమాని, ఇనయా వంటి 12, 13 మంది తెలుగు




హీరో యిన్స్‌తో పని చేశాను. నేను వర్క్ చేసిన వారిలో 80 పర్సెంట్ తెలుగు అమ్మా యిలే. ఇటీవల కాలంలో ఇంతమంది తెలుగు అమ్మా యిలను హీరోయిన్స్‌గా పరిచ యం చేసిన అతి కొద్ది మంది నిర్మాతల్లో నేనూ ఒకరిని. హీరో యిన్స్‌గానే కాదు డైరెక్షన్, రైటర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, ఆర్ట్ డైరెక్టర్..ఇలా చిత్ర పరిశ్రమలోని అన్ని క్రాఫ్టుల్లో 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నాను. త్వరలోనే ఆ టార్గెట్ రీచ్ అవుతాను. నేను నిర్మించే చిత్రాల్లో హీరోయిన్స్‌గా ఫస్ట్ ప్రాధాన్యత తెలుగు అమ్మాయిలకే ఇస్తాను. నేను ఇప్పుడు చేస్తున్న మూడు సినిమాల్లో తెలుగు అమ్మాయిలే హీరోయిన్స్‌గా నటిస్తు న్నారు. అలాగే ఆర్ట్ డైరెక్టర్, ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్, రైటర్‌గా కూడా తెలుగు అమ్మాయిలనే తీసుకు న్నాం. నేను నిర్మించేచిత్రాల్లో హీరోయిన్స్‌గా ఫస్ట్ ప్రాధాన్యత తెలుగు అమ్మాయిలకే ఇస్తాను అన్నారు.

# ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ మూవీ సెన్సార్ పూర్తి

పీపుల్స్ స్టార్‌సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ మజాకాహ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్, సాంగ్స్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్యమూవీస్, జీ స్టూడియోస్‌ల కొలాబరేషన్‌లో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. రీతు వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న మజాకాలో రావు రమేష్,అన్షు కీలక పాత్రల్లో నటించారు. తాజాగా మజాకా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సినిమాకి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్మెంట్ వుంది, హెల్దీ కామెడీ, ఎంటర్టైన్మెంట్ చాలా బావుందని సెన్సార్ సభ్యులు మూవీటీమ్‌కి వారి రెస్పాన్స్ ని తెలియజేశారు. మేకర్స్ ఈ సినిమా నుంచి పగిలి సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియోన్ జేమ్స్ ఈపాటని మాస్‌డ్యాన్స్ నంబర్‌గా కంపోజ్ చేశారు. మహాలింగం, సాహితీ చాగంటి, ప్రభ పవర్ ఫుల్ వోకల్స్ పాడిన ఈ సాంగ్‌కు కాసర్ల శ్యామ్, ప్రసన్న కుమార్ బెజవాడ అందించిన లిరిక్స్ మాస్‌ని మరింత ఎలివేట్ చేశాయి. ఈ సాంగ్‌లో సందీప్ కిషన్ ఎనర్జిటిక్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ అదిరి పొయాయి. సందీప్ కిషన్, రీతు వర్మ కెమిస్ట్రీ అద్భుతంగా వుంది.



మ్యాసీవ్ అండ్ వైబ్రెంట్ సెట్స్‌లో చిత్రీకరించిన ఈ సాంగ్ లో విజువల్స్ కలర్ ఫుల్‌గా వున్నాయి. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ గ్రేస్ ఫుల్‌గా వుంది. ఈ పాట థియేటర్స్‌లో మాస్‌ని మెస్మరైజ్ చేయడం ఖాయం. ఇప్పటికే రిలీజైన మజాకా టీజర్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్మెంట్‌ని అందించి సినిమాపై అంచనాలని పెంచింది. ఫస్ట్ సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్, సెకండ్ సింగిల్ బేబీ మా చార్ట్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. త్రినాధ రావు నక్కినతో సక్సెస్ ఫుల్ ప్రాజెక్టులలో కొలబారేట్ అయిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాస్తున్నారు. ఈ చిత్రా నికి నిజార్ షఫీ అద్భుతమైన సినిమా టోగ్రఫీ అందించగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్షన్ వహిస్తుండగా, పృధ్వీ స్టంట్స్‌ను పర్యవేక్షి స్తున్నారు.




# 'బాపు' ప్రిరిలీజ్ ఈవెంట్

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్ లో ఒకరిగా ఆమని, బలగంసుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీడ్రామా బాపు. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. క్రామేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్స్ నాగ్ అశ్విన్, చందూ మొండేటి, బుచ్చిబాబు సాన, హీరో సత్యదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బాపు మూవీ టీంకి థాంక్‌యూ. బాపు ట్రైలర్ చూశాను. ట్రైలర్ చివర్లో ఓడోర్ దగ్గర ఫ్యామిలీ అంతా చూస్తూ వుంటుంది. అసలు ఏం చూస్తున్నారనే క్యూరియాసిటీ కలిగింది. ట్రైలర్ చాలా బాగా కట్ చేశారు. ఇది చాలా మంచి సినిమా అవుతుందనే నమ్మకం వుంది. సినిమా టాక్ బావుంటే మన తెలుగు ఆడియన్స్ సెకండ్ డే నుంచి హౌస్ ఫుల్ చేస్తారు. ఈ సినిమాకి అన్నీ గుడ్ వైబ్స్ వున్నాయి. మ్యూజిక్, స్టార్‌కాస్ట్ అంతా ఇంప్రెసివ్‌గా వుంది. మణి స్క్రీన్ మీద ఇంటెన్స్‌గా ఉంటాడు. బ్రహ్మాజీ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆయనకి ఎంత నాలెడ్జ్ వుంది అసలు (నవ్వుతూ). టీం అందరికీ ఆల్ ది బెస్ట్. ఫిబ్రవరి 21న థియేటర్స్‌లో కలుద్దాం అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా హిట్ అవుతుందని చెప్పడానికి రెండు, మూడు రీజన్స్ వున్నాయి. ముప్ఫై యేళ్ళుగా ఎవరికీ కనిపించకుండా దాచుకున్న బ్రహ్మాజీ అన్న తెల్ల జుట్టు ఈ సినిమాలో కనిపించింది (నవ్వుతూ). కచ్చితంగా ఈ సినిమా ఆడుతుంది. అంత నేచురల్‌గా చేశారు. బ్రహ్మాజీ అన్న తన భుజంపై వేసుకొని ప్రమోట్ చేశారు. ట్రైలర్‌లో రా ఎమోషన్ కనిపిస్తోంది. టీం అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, చిన్న సినిమా పెద్ద సినిమా అని వుండదు. మంచి సినిమా ఏదైనా పెద్ద సినిమానే. బాపు ట్రైలర్ చూస్తే చాలా ఎమోషనల్‌గా అనిపించింది. ఫిబ్రవరి 21 కోసం ఎదురుచూస్తున్నాను అన్నారు. డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, బాపు సినిమా ట్రైలర్ చూశాను. చాలా బావుంది. ట్రైలర్ డైరెక్టర్ హీరోలా కనిపించారు. దయ చాలా బాగా తీశారు. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను. థాంక్ యూ అన్నారు. యాక్టర్ బ్రహ్మాజీ మాట్లాడుతూ, మా ముఖ్య అతిధులందరికీ థాంక్ యూ. ఈ సినిమాకి ప్రొడ్యూసర్ గారు నాకు డబ్బులు ఇవ్వలేదు. ఆడియన్స్ టికెట్స్ కొని కలెక్షన్స్ వస్తే అందులో నుంచి ఇస్తానని చెప్పారు. ప్లీజ్ అందరూ థియేటర్స్‌కి వెళ్లి మా రెమ్యునరేషన్ వచ్చేలా చేయండి(నవ్వుతూ). ఇందులో ఓ మంచి పాత్ర చేశాను. ఈ సినిమా క్రెడిట్ మా డైరెక్టర్‌కి దక్కుతుంది. మా టీం అందరికీ థాంక్ యూ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధ్రువన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బాపు అద్భుతమైన కథ. ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వడానికి నన్ను ఎంచుకున్న డైరెక్టర్ దయకి థాంక్ యూ. లిరిక్ రైటర్స్‌కి థాంక్ యూ. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. సినిమాని చూసి ఆడియన్స్ గొప్ప అనుభూతిని పొందుతారు అన్నారు.



మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ, బాపు సినిమాకి పనిచేసిన అందరికీ థాంక్ యూ. ధ్రువన్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. బాపు సినిమా పెద్ద హిట్ కావాలని, అందరికీ మంచి పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాత భాను ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, కిస్మత్ తర్వాత ఇది నా రెండో సినిమా. దయ ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది. ఇంత అద్భుతమైన సినీ ప్రముఖులతో ఈ వేదిక పంచుకుంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఇదొక గౌరవంగా భావిస్తున్నాను. నాగ్ అశ్విన్ మహానటి చూసి మెస్మరైజ్ అయ్యాను. బ్రహ్మాజీ థాంక్ యూ. అందరికీ పేరు పేరునా ధన్య వాదాలు అన్నారు. డైరెక్టర్ దయ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నాగ్ అశ్విన్‌కి, చందుకి, బుచ్చి బాబుకి సత్య దేవ్‌కి థాంక్ యూ. మా నిర్మాతలకు థాంక్ యూ. నా కథని నమ్మి నిర్మించారు. మా టీం అందరికీ పేరు పేరున థాంక్ యూ అన్నారు.

# 'దిల్ రూబా' 'హే జింగిలి..' సాంగ్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమా లో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా"చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖమ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణసంస్థ అయినటు వంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా"సినిమా మార్చి14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హైదరాబాద్ రామా నాయుడు స్టూడియోలో జరిగిన ఈవెంట్ లో "దిల్ రూబా" సెకండ్ సింగిల్ హే జింగిలి.. రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ రవి మాట్లాడుతూ, మా "దిల్ రూబా" సినిమా సెకండ్ సింగిల్ హే జింగిలి.. రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. సినిమాను అందరికీ నచ్చేలా చేసిన మా టీమ్‌కు థ్యాంక్స్. నేను ప్రొడ్యూసర్ డిస్ట్రిబ్యూటర్ కాబట్టి సారెగమా వాళ్లు మాతో టైఅప్ అయ్యారు. మాది పాన్ ఇండియా రిలీజ్ మూవీ కాకపోయినా పాన్ ఇండియా ప్రొడక్షన్‌తో కలిసి సినిమా చేశాం. మార్చి 14న మీ ముందుకు రిలీజ్‌కు వస్తున్నాం అన్నారు. డైరెక్టర్ విశ్వ కరుణ్ మాట్లాడుతూ, హే జింగిలి పాటను మీరంతా ఎంజాయ్ చేశారని నమ్ముతున్నాం. ఈ పాటలో కిరణ్, రుక్సర్ పెయిర్ చాలా బాగుంది. ఫస్ట్ టైమ్ లవ్‌లో పడిన అబ్బాయి కింగ్ లా ఫీలవుతాడు. ఆ లవ్ ఫెయిలై సెకండ్ టైమ్ లవ్‌లో పడినప్పుడు అతనిలో ఒక భయం మొదలవుతుంది. ఇలాంటి ఒక ఎక్స్ ప్రెషన్ చెప్పగానే భాస్కరభట్ల సూపర్బ్ లిరిక్స్ ఇచ్చారు. సామ్ సీఎస్ సూపర్ హిట్ ట్యూన్ ఇచ్చారు. గంటలో ఈ పాట రెడీ అయ్యింది. దిల్ రూబాలో హే జింగిలి సాంగ్‌కు మంచి పేరొస్తుంది. మీరంతా మా మూవీకి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం అన్నారు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ మాట్లాడుతూ, "దిల్ రూబా" మూవీ ప్యూర్ లవ్ ఎమోషన్, ఫీలింగ్‌తో ఉంటుంది. నా క్యారెక్టర్ ద్వారా ఫుల్ లవ్ అండ్ ఎమోషన్ చూపించాను. మా మూవీ రిలీజ్ కొంచెం ఆలస్యమైంది. రంగుల పండుగ హోలీ సందర్భంగా ఈ కలర్ ఫుల్ లవ్ స్టోరీతో మార్చి 14న రిలీజ్‌కు వస్తున్నాం. ఈ మూవీలో నా క్యారెక్టర్‌కు ప్రాధాన్యత ఉంటుంది. నా క్యారెక్టర్ ద్వారా మంచి ఎమోషన్ చూపించే అవకాశం దక్కింది. నాకు, కిరణ్‌కు మధ్య వచ్చే సీన్స్ ఆకట్టుకుంటాయి. మీరంతా థియేటర్ లో మూవీ చూసి ఇచ్చే రెస్పాన్స్ కోసం వేచి చూస్తున్నా. మీతో కలిసి మా టీమ్ అంతా మూవీ చూడాలనుకుంటున్నాను. నాతో వస్తావా అని హే జింగిలి పాటలో ఒక లైన్ ఉంది. అలా మీరంతా మార్చి 14న థియేటర్స్‌లోకి "దిల్ రూబా" చూసేందుకు మాతో వస్తారా. మా టీమ్ అంతా వెయిట్ చేస్తున్నాం అన్నారు.





## హాకీ ప్రొ లీగ్‌లో.. భారత్‌కు నిరాశ

### పురుషుల, మహిళల జట్లు ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్ రెండో రౌండ్ మ్యాచ్‌లో భారత పురుషుల, మహిళల జట్లకు నిరాశ ఎదురైంది. భువనేశ్వర్‌లో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో భారత పురుషుల జట్టు 1-4 గోల్స్ తేడాతో ప్రపంచ మాజీ చాంపియన్ జర్మనీ జట్టు చేతిలో భారత మహిళల జట్టు 3-4 గోల్స్ తేడాతో స్పెయిన్ జట్టు చేతిలో ఓడిపోయాయి. జర్మనీతో జరిగిన మ్యాచ్‌లో భారత్ తరఫున గుర్జంత్ సింగ్ (13వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. జర్మనీ తరఫున ఫ్లోరియన్ స్పెర్లింగ్ (7వ నిమిషంలో), థీస్ ప్రింజ్ (14వ నిమిషంలో), మైకేల్ స్ట్రుతోఫ్ (48వ నిమిషంలో), రాఫెల్ హార్ట్‌కోప్ (55వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు. స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు తరఫున బల్జీత్ కౌర్ (19వ నిమిషంలో), సాక్షి రాణా (38వ నిమిషంలో), రుతుజా (45వ నిమిషంలో) ఒక్కో గోల్ నమోదు చేశారు. స్పెయిన్ జట్టుకు సోఫియా (21వ నిమిషంలో), లూసియా (52వ నిమిషంలో) ఒక్కో గోల్ చేయగా, ఎస్టెల్ (25వ, 49వ నిమిషాల్లో) రెండు గోల్స్ అందించింది.

## వన్డే ర్యాంకింగ్స్‌లో గిల్ నం.1

### టాప్ 10లో నలుగురు టీమిండియా ప్లేయర్లు



**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నంబర్ వన్ స్థానానికి ఎగబాకాడు. గత ర్యాంకింగ్స్‌లో 2వ స్థానంలో ఉండిన గిల్ ఓ స్థానం మెరుగుపర్చుకుని టాప్ ర్యాంక్‌కు చేరాడు. దీంతో ఇప్పటి వరకూ ఆస్థానంలో ఉన్న పాక్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజమ్‌ను వెనక్కు నెట్టాడు. ప్రస్తు ప్రస్తుత ర్యాంకింగ్స్‌లో బాబర్ 773 రేటింగ్ పాయింట్లతో 2వ స్థానంలో ఉన్నాడు. సచిన్, విరాట్, ధోని తర్వాత ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి చేరిన 4వ భారత బ్యాటర్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ప్రస్తుతం గిల్ ఖాతాలో 796 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఐసీసీ బుధవారం విడుదల చేసి ఈ వారం ర్యాంకింగ్స్‌లో గిల్‌తో కలుపుకుని భారత్ నుంచి నలుగురు ఆటగాళ్లు టాప్10లో ఉన్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 3వ స్థానంలో, విరాట్ కోహ్లి 6లో, శ్రేయస్ అయ్యర్ 9వ స్థానంలో నిలిచారు. గతంతో పోలిస్తే శ్రేయస్ ఓ ర్యాంక్ మెరుగుపర్చుకుని 9వ స్థానానికి చేరాడు. ఇక సౌతాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ 4లో, న్యూజిలాండ్ ప్లేయర్ డారిల్ మిచెల్ 5, ఐర్లాండ్ ఆటగాడు హ్యారీటెక్టార్ 7, లంక కెప్టెన్ అసలంక 8, షాయ్ హోప్ 10వ స్థానంలో ఉన్నారు. బౌలర్ల విషయానికొస్తే ఆఫ్ఘనిస్తాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్‌ను కిందకు దించి లంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్ ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ ఓ స్థానం మెరుగుపర్చుకుని నాలుగో స్థానానికి చేరాడు. భారత్ నుంచి టాప్10లో కుల్దీప్‌తో పాటు, సిరాజ్ (10వ ర్యాంక్) మాత్రమే ఉన్నాడు. ఆల్‌రౌండర్లలో ఆఫ్ఘనిస్తాన్ వెటరన్ మొహమ్మద్ నబీ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా 2వ స్థానంలో నిలిచాడు. భారత్ నుంచి రవీంద్ర జడేజా ఒక్కడే టాప్10లో ఉన్నాడు. జడ్డూ 217 రేటింగ్ పాయింట్లతో పదోస్థానంలో నిలిచాడు. జట్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే టీమిండియా టాప్ ర్యాంక్లో కొనసాగుతుంది. 2వ స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాకు భారత్ అందనంత ఎత్తులో ఉంది. ఇరు జట్లకు మధ్య దాదాపు 800 రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది.



## అత్యుత్తమ ఎకానమీ బౌలర్లు

### ఛాంపియన్స్ ట్రోఫీలో.. భారత్ నుండి ఒకే ఒక్కడు

**న్యూఢిల్లీ:** మినీ వరల్డ్ కప్‌గా భావించిప ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమైంది. అయితే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌ల్లో అదరగొట్టిన బౌలర్లు ఉన్నారు. ప్రధానంగా అత్యుత్తమ ఎకానమీ ఉన్న బౌలర్ల జాబితాలో టీమిండియా నుండి ఒకే ఒక్కడు ఉన్నాడు. ఇప్పటిదాకా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో అత్యల్ప ఎకానమీ ఉన్న 5గురు బౌలర్లు గూర్చి తెలుసుకుంటే ఈ లిస్టులో టీమిండియా తోపు ప్లేయర్ కూడా ఉన్నాడు. మరి అలాంటి పొదుపు బౌలింగ్ వేసిన టాప్ 5 బౌలర్లలో అరవింద డి సిల్వా ఒకడు. ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌ల చరిత్రలో అత్యుత్తమ ఎకానమీ రేటుతో బౌలింగ్ చేసిన బౌలర్ శ్రీలంక గ్రేట్ అరవింద్ గుర్తింపు తెచ్చుకున్నాడు. డిసిల్వా 7 మ్యాచ్‌లో 10 ఓవర్లు బౌలింగ్ చేసి, రెండు మెయిడెన్ ఓవర్లు వేశాడు. అతను 60 బంతుల్లో 16 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు. ఎకానమీ రేటు 1.60గా ఉంది, ఇదే టోర్నీలో అత్యల్పం. పొదుపుగా బౌలింగ్ వేసిన బౌలర్ల లిస్టులో వెస్టిండీస్ ఆటగాడు వేవెల్ హిండ్స్ రెండవ స్థానంలో ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ దశలో, అతడు 11 మ్యాచ్‌ల్లో 20 ఓవర్లు బౌలింగ్ చేశాడు. వేవెల్ మూడు మెయిడెన్ ఓవర్లు వేసి 51 పరుగులకు ఐదు వికెట్లు పడగొట్టాడు. హిండ్స్ ఎకానమీ రేటు 2.55. అలాగే ఆస్ట్రేలియా లెజెండ్, దివంగత బౌలర్ షేన్ వార్న్ తన స్పిన్‌తో ప్రపంచంలోని గొప్ప బ్యాట్స్‌మెన్‌లను కూడా పడగొట్టాడు. ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్‌గా పరిగణించబడే వార్న్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో 3 మ్యాచ్‌లకు గానూ 20.2 ఓవర్లు బౌలింగ్ చేశాడు. అతని ఎకానమీ రేటు 2.95. ఇందులో వార్న్ నాలుగు మెయిడెన్ ఓవర్లు బౌలింగ్ చేసి 122 బంతుల్లో 60 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఇక దక్షిణాఫ్రికా తరఫున 44 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జస్టిన్ ఒంటాంగ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. జస్టిన్ ఒకే ఒక్క నాకౌట్ మ్యాచ్ ఆడాడు. 10 ఓవర్లలో, జస్టిన్ ఒక మెయిడెన్ ఓవర్ వేసి మొత్తం 30 పరుగులు ఇచ్చాడు. ఎకానమీ రేటు 3గా ఉంది. కాగా ఈ జాబితాలో ఉన్న ఏకైక భారతీయ ఆటగాడు రమేష్ పొవార్. జస్టిన్ లాగే, అతడు కూడా ఒకే ఒక్క నాకౌట్ మ్యాచ్ ఆడాడు. 8 ఓవర్లు బౌలింగ్ చేసిన రమేష్ 24 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. పొవార్ ఎకానమీ రేటు కూడా 3గా ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ చరిత్రలో ఐదవ అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు.

## ముంబయి ఇండియన్స్ బోణీ

### గుజరాత్ జెయింట్స్‌పై గెలుపు



**ఢిల్లీ:** మహిళ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో మాజీ చాంపి యన్ ముంబై ఇండియన్స్ బోణీకొట్టింది. వడోదరలో జరిగిన లీగ్ మ్యా చ్‌లో గుజరాత్ జెయింట్స్‌పై 5 వికెట్ల తో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హర్లీన్ డియోల్ (31 బంతుల్లో 32, 4 ఫోర్లు) బంతికో పరుగు చొప్పున సాధించి, టాప్ స్కోరర్ గా నిలిచింది. హీలీ మథ్యూస్ మూడు వికెట్లతో రాణించింది. ఈ లక్ష్య ఛేదనలో 16.1 ఓవర్లలోనే ఐదు వికెట్లకు 122 పరుగులు చేసి ముంబై పూర్తి చేసింది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ ఫిఫ్టీ (39 బంతుల్లో 57, 11 ఫోర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో ప్రియా మిశ్రా, కశ్వీ గౌతమ్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. హీలీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టోర్నీలో గుజరాత్ కిది రెండో పరాజయం కావడం గమనార్హం. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు శుభారంభం దక్కలేదు. 14 పరుగులకే ఓపెనర్లు బేత్ మూనీ, లారా వోల్వర్ట్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో హర్లీన్ ఓపికగా ఆడింది. ఆమెతోపాటు కశ్వీ గౌతమ్ (20) కాస్త వేగంగా ఆడటంతో గుజరాత్ ఆ మాత్రం స్కోరైనా సాధించగలిగింది. చివర్లో తనూజ కన్వర్, సయాలి సాత్ఘరే తలో 13 పరుగులు జోడించి జట్టుక గౌరవ ప్రదమైన స్కోరును అందించారు. బౌలర్లలో బ్రంట్ , అమెలియా కెర్ కు రెండేసి వికెట్లు, షబ్నిం ఇస్మాయిల్, అమన్జోత్ కౌర్ కు ఒక వికెట్ లభించింది. గుజరాత్ బౌలర్లను ఆటాడుకున్న బ్రంట్ తన ఇన్నింగ్స్ లో ఏకంగా 11 ఫోర్లు బాదడం విశేషం. దీంతో 33 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. ఒక్క ఓవర్ తేడాతో ఆఖర్లో వీరిద్దరూ వెనుదిరిగినా, సజనా, కమలిని జట్టును విజయతీరాలకు చేర్చారు.

## వన్డేలో సరికొత్త చరిత్ర: స్పిన్నర్లతోనే ఓవర్లు

### భారత్ రికార్డు బద్దలు కొట్టిన అమెరికా

**న్యూఢిల్లీ:** వన్డే క్రికెట్లో సరికొత్త రికార్డు నమోదైంది. ఓ మ్యాచ్ మొత్తంలో (రెండు ఇన్నింగ్స్‌ల్లో) ఒక్క ఫాస్ట్ బౌలర్ కూడా బౌలింగ్ చేయలేదు. అన్ని ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేశారు. యూఎస్ఏ, ఒమన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అరుదైన సందర్భం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బౌలింగ్ చేసిన ఒమన్ అమెరికా బ్యాటింగ్ చేసిన 35.3 ఓవర్లు స్పిన్నర్లతోనే బౌలింగ్ చేయించింది. అనంతరం అమెరికా సైతం ఒమన్ బ్యాటింగ్ చేసిన 25.3 ఓవర్లను స్పిన్నర్లతోనే వేయించింది. ఈ మ్యాచ్‌లో మొత్తం 61 ఓవర్లు జరగ్గా, అన్నింటినీ స్పిన్నర్లే వేశారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్లో మరో రికార్డు వరల్డ్ రికార్డు కూడా నమోదైంది. వన్డేల్లో అతి తక్కువ స్కోర్ను (122) డిఫెండ్ చేసుకున్న జట్టుగా అమెరికా సరికొత్త చరిత్ర సృష్టిం చింది. గతంలో ఈ రికార్డు భారత జట్టు పేరిట ఉండేది. 1985లో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 125 పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా కాపాడుకుంది. 40 ఏళ్ల తర్వాత యూఎస్ఏ ఇప్పుడు భారత్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టింది. ఇకఈ మ్యాచ్‌లో ఒమన్‌పైఅమెరికా 57పరుగుల తేడాతో గెలుపొందింది.



తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా 35.3 ఓవర్లలో 122 పరుగులకు ఆలౌటైంది. యూఎస్ఏ ఇన్నింగ్స్‌లో మిలింద్ కుమార్ (47 నాటౌట్) టాప్ స్కోరర్గా నిలువగా, ఆండ్రియస్ గౌస్ (14), హర్మీత్ సింగ్ (10), ఆరోన్ జోన్స్ (16), సంజయ్ కృష్ణమూర్తి(16) రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం 123 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఒమన్ అమెరికా స్పిన్నర్ల దెబ్బకు 25.3 ఓవర్లలో 65 పరుగులకే చాప చుట్టేసింది. అమెరికా లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్ నోష్తుశ్ కెంజిగేఐదు వికెట్లు తీసి ఒమన్ పతనాన్ని శాశించాడు.


## ‘ఎక్స్’ ప్రీమియం ప్లస్ ధర డబుల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ తన ప్రీమియం ప్లస్ ధరల్ని భారత్‌లో పెంచింది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరల్ని ఏకంగా రెట్టింపు చేసింది. గత మూడు నెలల్లో ఈ ప్లాన్ ధరల్ని పెంచడం ఇది రెండో సారి. గ్రోక్ 3 ఎఐ మోడల్‌ను విడుదల చేసిన తర్వాత ప్లాన్ ధరల్ని పెంచడం విశేషం. మస్క్‌కు చెందిన కృత్రిమ మేధ అంకుర సంస్థ ఎక్స్ఎఐ, గ్రోక్ 3 సేవల్ని తాజాగా అందు బాటులోకి తీసుకొచ్చింది. ఈ ఎఐ మోడల్ సామర్థ్యాలు వినియోగించాలంటే ఎక్స్‌లో ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుందని కంపెనీ లాంచింగ్ సమయంలో తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా ప్లాన్ ధరల్ని పెంచింది. ఇప్పటి వరకు ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ ధర భారత్‌లో నెలకు రూ.1,750 ఉండేది. తాజాగా దీన్నిరూ.3,470కి పెంచింది. ఇక యేడాది ప్లాన్ ధర రూ.18,300 నుంచి రూ.34,340కి పెంచింది. అంటే ధరల్ని దాదాపు రెట్టింపు చేసింది. తన ప్లాట్‌ఫామ్ ఆదాయాన్ని పెంచుకొనేందుకు ఎక్స్ 2023 అక్టోబర్‌లోనే తొలిసారి ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకొచ్చింది. తొలుత ప్లాన్ ధర రూ.1300గా ఉండేది. ఆ తర్వాత గతేడాది డిసెంబరులో దాని ధరను రూ.1750కి పెంచింది. తాజాగా ఈ ధరను రూ.3,470కు చేర్చింది. ఇతర ప్లాన్ల ధరలను మాత్రం అలాగే ఉంచింది. ఎక్స్‌లో బేసిక్, ప్రీమియం, ప్రీమియం ప్లస్ పేరిట మూడు రకాల ప్లాన్లు అందిస్తోంది. బేసిక్ ప్లాన్ ధర ప్రస్తుతం నెలకు రూ.244గా ఉంది. ఇక ప్రీమియం ప్లాన్ ధర నెలకు రూ.650గా ఉంది. యాడ్-ఫ్రీ ఎక్స్‌పీరియన్స్, సుదీర్ఘ ఆర్టికల్స్ రాసే సౌలభ్యం ప్రీమియం ప్లాన్లలో లభిస్తుంది.



## ఎల్ఐసి పెట్టుబడుల్లో రూ.84వేల కోట్లు హాంఫట్

**ముంబై, ఫిబ్రవరి 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా తమ విలువను కోల్పోయాయి. గరిష్టాల నుంచి 10 శాతానికిపైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ముఖ్యంగా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) తరలిపోవడం, వాణిజ్య యుద్ధభయాలు వంటివి ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో దలాల్ స్ట్రీట్‌లో పెట్టుబడులు పెట్టిన వారి పోర్ట్‌ఫోలియోల్లో నిధులు కరిగిపోతున్నాయి. ప్రముఖ ఇన్వెస్టర్లుగా పేరొందిన టాప్-10 వ్యక్తుల పోర్ట్‌ఫోలియోలు రూ.81వేల కోట్ల విలువను కోల్పోయి, ఎల్ఐసి కూడా పెద్ద మొత్తంలో నష్టపోయింది. ఒకటిన్నర నెలలో ఏకంగా రూ.84వేలకోట్లు కోల్పోయింది. జీవిత బీమా సంస్థ అయిన ఎల్ఐసి లిస్టెడ్ కంపెనీల్లోనూ పెట్టుబడులు పెడుతుంటుంది. స్టాక్ మార్కెట్లో ఇటీవల కరెక్షన్ కారణంగా ఎల్ఐసి పెట్టుబడుల విలువ జనవరి 1 నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ.84వేల కోట్లు పడిపోయింది. గతేడాది డిసెంబర్ త్రైమాసికంలో ఎల్ఐసి హోల్డింగ్స్ విలువ రూ.14.72 లక్షల కోట్లుగా ఉంది. 2025 ఫిబ్రవరి 18 నాటికి ఆ విలువ రూ.13.87 లక్షల కోట్లకు చేరింది. అంటే మొత్తం స్టాక్ విలువ రూ.84,247 కోట్లు మేర హరించుకుపోయింది. 2024 డిసెంబరు నాటికి ఎల్ఐసి 330 కంపెనీల్లో ఒక శాతానికి పైగా వాటా కలిగి ఉంది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల్లో మొత్తం మార్కెట్ విలువలో ఈ కంపెనీలే దాదాపు 66శాతం వాటా కలిగిఉన్నాయి. స్టాక్ మార్కెట్ నష్టాల నేపథ్యంలో ఆయా కంపెనీల షేర్ల విలువ క్రమంగా తగ్గుతోంది. ఎల్ఐసి పెట్టుబడులు పెట్టిన వాటిలో ఐటిసి రూ.11,863 కోట్లు, ఎల్అండ్‌టి రూ.6,713 కోట్లు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.5,647 కోట్లు వంటి ప్రధాన కంపెనీల్లో అధిక పెట్టుబడులున్నాయి. వీటితో పాటు టిసిఎస్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐడిబిఐ బ్యాంకుల్లోనూ ఎల్ఐసి పెట్టుబడులు పెట్టింది.



## ఏప్రిల్ నుంచే భారత్‌లో టెస్లా కార్ల సేల్స్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** అమెరికా దిగ్గజ ‘ఇవి’ కంపెనీ టెస్లా, భారత్‌లో అడుగుపెట్టేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఈ సంస్థ ఇక్కడ నియామకాలు ప్రారంభించిన విషయం విదితమే. షోరూంల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇక ఈ యేడాది ఏప్రిల్ నుంచి భారత మార్కెట్లో టెస్లా ‘ఇవి’ విక్రయాలు ప్రారంభం కానున్నట్లు తాజాగా కొన్ని కథనాలు వెలువడ్డాయి. వీటి ప్రారంభ ధర రూ.21 లక్షలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి కంపెనీ రిటైల్ కార్యకలాపాలను మాత్రమే ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కొన్ని కథనాలు వెల్లడించాయి. జర్మనీలోని బెర్లిన్ ప్లాంట్ నుంచి ‘ఇవి) కార్లను దిగుమతి చేసుకుని భారత్ మార్కెట్లో విక్రయించేందుకు టెస్లా సన్నాహాలు ప్రారంభించినట్లు తెలిసింది. షోరూంల ఏర్పాటు కోసం ముంబైలోని బికెసి బిజినెస్ డిస్ట్రిక్ట్, న్యూఢిల్లీలోని ఏరోసిటీ ప్రాంతాలకు ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. తొలుత 25వేల డాలర్ల వరకు విలువ చేసే ఎలక్ట్రిక్ వాహనాలను టెస్లా విక్రయించనున్నట్లు కూడా తెలిసింది. ప్రస్తుతానికి భారత్‌లో ‘ఇవి’ల తయారీపై టెస్లా ఇంకా ఎలాంటి స్పష్టతనివ్వలేదు. అయితే భారత ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుల నుంచి విడిభాగాలను కొనుగోళ్లను మరింత పెంచుకోవాలని కంపెనీ ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపింది.



## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ట్రేడింగ్ మొదలుపెట్టిన సూచీలు, ఒడుదుడులకు లోనయ్యాయి. రోజంతా లాభనష్టాల మధ్య చలించిన సూచీలు, చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం 75,787.27 పాయింట్ల వద్ద నష్టంతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, ఇంట్రాడేలో 75,581 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 28 పాయింట్లు తగ్గి 75,939పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 12 పాయింట్లు నష్టపోయి 22,932 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇన్ఫోసిస్, టిసిఎస్, హిందుస్థాన్ యూని లీవర్, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76.30 డాలర్ల వద్ద ట్రేడయింది.



## వాణిజ్యం

## వడ్డీరేట్లను సవరించిన డిసిబి బ్యాంకు

**ముంబై, ఫిబ్రవరి 19:** ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన డీసీబీ బ్యాంక్ కొన్ని కాలపరి మితి గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 65 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది. సవరిం చిన రేట్లు అమల్లోకివచ్చాయి. ఫిబ్రవరి ఎంపీసీ సమావేశం 2025లో ఆర్‌బీఐ తన రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50శాతం నుండి 6.25 శాతానికి తగ్గించాలని నిర్ణయించాక ఎఫ్‌డీ రేట్లలో సవరణ వచ్చింది. ఐదేళ్ల తర్వాత బెంచ్‌మార్క్ లెండింగ్ రేటులో మొదటి సారి కోత విధించారు. రెపో రేటు తగ్గుదల బ్యాంకుల నిధుల ఖర్చును తగ్గిస్తుంది. కాబట్టి రుణాలు, డిపాజిట్ రేట్లు ప్రభావితమవుతాయి. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు తగ్గిస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో డీసీబీ బ్యాంకు తాజా వడ్డీరేట్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. డీసీబీ బ్యాంక్ ప్రస్తుతం 7రోజుల నుండి 10 సంవత్సరాల వరకు టెన్యూర్‌కు అనుగుణంగా రూ. 3కోట్ల కంటే తక్కువ ఎఫ్‌డీలపై సాధారణ పౌరులకు 3.75 శాతం నుంచి 8.05 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. 19 నుండి 20 నెలల వ్యవధి కలిగిన ఎఫ్‌డీలకు అత్యధిక వడ్డీ రేటు 8.05 శాతం అందిస్తుంది. రూ.3కోట్ల లోపు డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 4.25 శాతం నుంచి 8.55 శాతం వరకు వడ్డీరేట్లను అందిస్తుంది. 19నుంచి 20 నెలల టెన్యూర్ డిపాజిట్లకు అయితే 8.55 శాతం వడ్డీను అందిస్తుంది. అలాగే సాధారణ పౌరులకు 26 నెలల కంటే ఎక్కువ కానీ 37 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీ వడ్డీ రేటును 55 బేసిస్ పాయింట్లు తగ్గించారు. అంటే 8.05 శాతం నుంచి 7.50 శాతానికి తగ్గించారు. 37 నుంచి 38 నెలల మధ్య కాలపరిమితితో వచ్చే ఎఫ్‌డీల వడ్డీరేటును 8.05శాతం నుంచి 7.85శాతానికి తగ్గించారు. అదనంగా డీసీబీబ్యాంక్ 38నెలల కంటే ఎక్కువ కానీ 61 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీ వడ్డీరేటును 65 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అంటే 8.05 శాతం నుంచి 7.40 శాతానికి తగ్గాయి.



## 5% ప్రీమియంతో హెక్సావేర్ టెక్నాలజీస్ లిస్టింగ్

**ముంబై, ఫిబ్రవరి 19:** ఐటి సేవల సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. ఐటి సెక్టార్‌లో అతిపెద్ద ఐపిఒగా వచ్చిన ఈ కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.708తో పోలిస్తే ఎన్ఎస్ఇలో 5శాతం ప్రీమియంతో రూ.745.50 వద్ద లిస్టయ్యాయి. ఇన్వెస్టర్లకు స్వల్ప లాభాల్ని తెచ్చిపెట్టాయి. ఇక బిఎస్ఇలో రూ.731 వద్ద ప్రారంభమయ్యాయి. ముంబై కేంద్రంగా సేవలందిస్తున్న హెక్సావేర్ టెక్నాలజీస్ రూ.8,750 కోట్లు సమీకరించేందుకు పబ్లిక్ ఇష్యూకి వచ్చింది. ఈ ఐపిఒను పూర్తి ఆఫర్ ఫర్ సేల్‌లో నిర్వహించింది. ధరల శ్రేణిని రూ.674-708గా నిర్ణయించింది. ఈ పబ్లిక్ ఇష్యూ మొత్తంగా 2.66 రెట్ల సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 9.09 రెట్లు సబ్‌స్క్రైబ్ అవ్వగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 0.20శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 0.11 రెట్లు మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఐటి సెక్టార్‌లో అతిపెద్ద ఐపిఒ ఇదే కావడం విశేషం. రెండు దశాబ్దాల క్రితం టిసిఎస్ రూ.4,700 కోట్లు పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.